www.aakshitha.com

People's voice

# అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

AKSHITHA TV

ప్రతిక్షణం... ప్రజాపక్షం

epaper.aakshitha.com

akshithanews | akshithatelugudaily

సంపుటి : 14 సంచిక : 138 | ఆదివారం 7, జనవరి 2024 | చీఫ్ ఎడిటర్ : యం.దాస్ | నల్లగొండ | హైదరాబాద్ | ఖమ్మం | వరంగల్ | మహబూబ్‌నగర్ | అమరావతి | పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00









## పారిశ్రామిక ప్రగతికి

# ప్రత్యేక కార్యాచరణ

తెలంగాణను మూడు క్లస్టర్లుగా విభజించనున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఔటర్ రింగ్ రోడ్డు లోపల ప్రాంతం అర్బన్ క్లస్టర్‌గా, ఓఆర్ఆర్ - ఆర్ఆర్ఆర్ మధ్య ప్రాంతాన్ని సెమీ అర్బన్ క్లస్టర్, ఆర్ఆర్ఆర్ తర్వాత ప్రాంతమంతా రూరల్ క్లస్టర్‌గా విభజించనున్నట్లు సీఎం చెప్పారు.

- తెలంగాణ అంతటా అభివృద్ధి లక్ష్యంగా ప్రణాళికలు
- గ్రామీణ ప్రాంతాలకు పరిశ్రమలు విస్తరణ
- మూడు క్లస్టర్లుగా తెలంగాణ విభజన
- సరికొత్త ఫ్రెండ్లీ పాలసీతో ముందడుగు
- డ్రగ్ ప్రతినిధులతో భేటీలో సీఎం రేవంత్ స్పష్టీకరణ

2లో



వార్త 2లో

## క్రికెటర్ అంబటి రాయుడు వైసిపికి రాజీనామా



వార్త 2లో

## తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షురాలు మమత బదిలీ



వార్త 2లో

## అయోధ్య ఆహ్వానం అందింది..

త్వరలో నిర్ణయం తీసుకుంటాం : మల్లికార్జున్ ఖర్గే



వార్త 2లో

## ఇందిరమ్మ రాజ్యంకు కృషి: భట్టి

# ఇస్రో మరో చరిత్ర..

## విజయవంతంగా హాలో ఆర్బిట్‌లోకి ఆదిత్య ఎల్-1

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :



భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ మరో చరిత్ర సృష్టించింది. భారతదేశ తొలి సోలార్ మిషన్ విజయవంతమైంది. తొలి ప్రయతంలోనే సోలార్ మిషన్ విజయవంతంగా నిర్వహించిన రెండో దేశంగా నిలిచింది. ఆదిత్య ఎల్-1 శాటిలైట్‌ను ఇస్రో శనివారం విజయవంతంగా హాలో ఆర్బిట్‌లోకి ప్రవేశపెట్టింది. సెప్టెంబర్ 2న నింగిలోకి దూసుకెళ్లిన ఆదిత్య ఎల్-1 127 రోజులపాటు సుదీర్ఘంగా ప్రయాణించి 1.5 మిలియన్ కిలోమీటర్ల దూరంలో ఉన్న గమ్యస్థానానికి శుక్రవారం చేరింది. ఈ క్రమంలో శనివారం సాయంత్రం 4 గంటల సమయంలో ఇస్రో మరోసారి థ్రస్టర్లను మండించి హాలో ఆర్బిట్‌లోకి ప్రవేశపెట్టింది. ఇక్కడి నుంచే సూర్యుడిపై అధ్యయనం చేయనున్నది. భూమి నుంచి దాదాపు 1.5 మిలియన్ కిమీ దూరంలో ఉన్న మొదటి సూర్య-భూమి లాగ్రాంజియన్ పాయింట్ చుట్టూ ఉన్న హాలో కక్ష్య నుంచి సూర్యుడి కరోనాపై పరిశోధనలు జరుపుతుంది. లాగ్రాంజ్ పాయింట్ భూమి-సూర్యుని మధ్య గురుత్వాకర్షణ సమానంగా ఉంటుంది. దాంతో ఇక్కడి నుంచే పరిశోధనలు చేపట్టేందుకు ఇస్రో మిషన్‌ను చేపట్టింది. విజయవంతంగా ఆదిత్య ఎల్-1 ప్రయోగం చేపట్టిన అంతరిక్ష పరిశోధనా సంస్థ ఇస్రోను ప్రధాని నరేంద్ర మోదీ అభినందించారు.



వివరాలు 2లో..

## హైదరాబాద్‌లో ఈ-ఫార్ములా రేస్ రద్దు

- రద్దు చేస్తున్నట్లు ప్రకటించిన నిర్వాహకులు
- కాంగ్రెస్ నిర్లక్ష్యానికి నిదర్శనమన్న కెటిఆర్

ఫార్ములా రేసింగ్ రద్దుపై కేటీఆర్ ట్విట్టర్ వేదికగా స్పందించారు. ఇది నిజంగా కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న దుర్మార్గమైన, తిరోగమన నిర్ణయం. హైదరాబాద్ ఈ-ప్రిక్స్ వంటి ఈవెంట్‌లు ప్రపంచవ్యాప్తంగా హైదరాబాద్ నగరం, భారత్ బ్రాండ్ ఇమేజ్ పెంచుతాయని సూచించారు.

# త్వరలోనే ప్రజల్లోకి కేసీఆర్



- ప్రజల గుండెల్లోంచి కెసిఆర్‌ను తొలగించలేరు
- కోలుకున్నాక ఇక జిల్లాల పర్యటనలు
- పెద్దపల్లి పార్లమెంట్ సమీక్షలో హరీష్ రావు వెల్లడి

2లో

బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు త్వరలోనే జిల్లాలలో పర్యటిస్తారని ఎమ్మెల్యే, మాజీ మంత్రి టి. హరీష్‌రావు వెల్లడించారు. శనివారం తెలంగాణ భవన్‌లో పెద్దపల్లి పార్లమెంటు నియోజక వర్గ సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. కేసీఆర్ త్వరగా కోలుకుంటున్నారని, సంపూర్ణ ఆరోగ్యవంతుడై ప్రజల మధ్యలోకి వస్తారని పేర్కొన్నారు. ఫిబ్రవరిలో తెలంగాణ భవన్‌కు వచ్చి ప్రతి రోజూ కార్యకర్తలను కలుస్తారని వెల్లడించారు.

# ఉద్యోగుల పనితీరు భేష్

## టీఎస్ఆర్టీసీ ఎండీ సజ్జనార్

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :



మియాపూర్ డిపో 2లో ఘనంగా వనభోజనాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టీఎస్ఆర్టీసీ ఎండీ సజ్జనార్ హాజరయ్యారు. అనంతరం విధి నిర్వహణలో అద్భు తంగా పని చేస్తున్న పలువురు ఉద్యోగులను ఆయన సన్మానించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ ట్రాఫిక్ వేణు గోపాల్, ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీఎస్ఆర్టీసీ ఎండీ సజ్జనార్ మాట్లాడుతూ....టీఎస్ ఆర్టీసీలో వన భోజనాలు కార్యక్రమం ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందన్నారు. ఉద్యోగులంతా స్నేహపూర్వక వాతావరణంలో కలిసి వనభోజనాలు కార్యక్రమం చేసుకోవడం మంచి పరిణామమని చెప్పారు. టీఎస్ఆర్టీసీ ఉద్యోగులు కష్టపడి పని చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న మహాలక్ష్మి పథకం అద్భుతంగా అమలవుతుందని తెలిపారు. మహిళలు ఆర్టీసీలో ప్రయాణం చేసేటప్పుడు ఒరిజినల్ గుర్తుంపు కార్డు తీసుకొని సిబ్బందికు సహకరించాలని ఎండీ సజ్జనార్ కోరారు.

## 13 నుంచి ఇంటర్ విద్యార్థులకు సెలవులు

వార్త 2లో

## పక్కా ఆరు గ్యారంటీలు

- దరఖాస్తులను పరిశీలిస్తున్నాం
- మంత్రి దామోదర రాజనర్సింహ వెల్లడి



వివరాలు 2లో..

# అంబటి రాయుడు వైసిపికి రాజీనామా

### వైసిపికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటన

### స్వాగతించిన టిడిపి..అయోమయంలో వైసిపి

**అమరావతి, అక్షిత ప్రతినిధి :**

వైఎస్ఆర్‌సీపీకి షాక్‌ల మీద షాక్‌లు తగులుతున్నాయి. టిక్కెట్లు దక్కక కొందరు రాజీనామాలకు సిద్దపడుతున్నారు. మరికొందరు పార్టీకి గుడ్‌బై చెబుతున్నారు. తాజాగా క్రికెటర్ అంబటి రాయుడు షాక్ ఇచ్చారు. పార్టీలో జాయిన్ అయిన వారం రోజులకే పార్టీకి రాజీనామా చేసినట్టు ప్రకటించారు. వైఎస్ఆర్‌సీపీ నుంచి వైదొలగుతున్నట్టు సోషల్ మీడియా వేదికగా అంబటి రాయుడు ప్రకటించారు. కొంతకాలం రాజకీయాలకు దూరంగా ఉండబోతు న్నట్టు తెలిపారు. ఆ తర్వాత భవిష్యత్ కార్యచరణ ప్రకటిస్తానంటూ వెల్లడించారు. డిసెంబర్ 28వ తేదీన పార్టీలో వైసీపీలో చేరారు. సరిగ్గా పది రోజుల్లో పార్టీని వీడుతున్నట్టు తెలపడం సంచలనంగా మారింది. ఈ మధ్య కాలంలో వైసీపీ నేతల రాజీనామాలు తరచూ వినిపిస్తున్నాయి. టికెట్ రాదనుకున్న నేతలు, ఎమ్మెల్యేలు రాజీనామా చేస్తున్నారు. అవన్నీ ఒక ఎత్తైతే ఇప్పుడు అంబటి రాయుడు రాజీనామా మాత్రం చాలా ప్రత్యేకమనే చెప్పాలి. ఎప్పటి నుంచో ఉన్న నేతలను పార్టీయే వదులుకుందని... జగన్ వద్దనుకోవడంతోనే వాళ్లంతా రాజీనామాలు చేస్తున్నారి సమర్థించుకో వచ్చు. కానీ అంబటి రాయుడు రాజీనామాను మాత్రం ఎలా సమర్థించుకుం టారో చూడాలి. కనీసం పార్టీ వ్యవహారాల్లో జోక్యం చేసుకోకుండా ఒక్కసారైనా పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనకుండా జాయిన్ అయిన పది రోజులకే ఇలా రాజీనామా చేయడం తెలుగు రాష్ట్ర రాజకీయా ల్లోనే సంచలనంగా మారుతోంది. ఈ నేపథ్యంలో గుంటూరు టికెట్ ఆశించిన రాయుడు, పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించడం చర్చనీయాంశమైంది.

# హైదరాబాద్‌లో ఈ-ఫార్ములా రేస్ రద్దు

### రద్దు చేస్తున్నట్లు ప్రకటించిన నిర్వాహకులు

### కాంగ్రెస్ నిర్లక్ష్యానికి నిదర్శనమన్న కెటిఆర్

**హైదరాబాద్,జనవరి6 అక్షిత ప్రతినిధి :**

హైదరాబాద్ వేదికగా జరగాల్సిన ఫార్ములా ఈ-రేస్ రద్దయ్యింది. ఈ-రేస్ సీజన్-10 నాలుగో రౌండ్ ఫిబ్రవరి 10న హైదరాబాద్‌లో జరగనుండగా నిర్వహకులు రద్దు చేస్తున్నట్టు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్‌లో ఫిబ్రవరి 10న జరగాల్సిన ఫార్ములా - ఈ రేస్‌ను రద్దు చేయడం జరిగింది. ఎఫ్ఐఏ ఈ నిర్ణయం వెల్లడించింది. ఏర్పాట్లకు సంబంధించి ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేకపోవడంతో రద్దు చేస్తున్నట్లు ప్రకటించడం జరిగింది. గతంలో చేసుకున్న ఒప్పందం ఉల్లంఘనపై మున్సిపల్ శాఖకు నోటీస్ ఇస్తామని ఫార్ములా ఈ రేస్ నిర్వాహకులు పేర్కొన్నారు.ఫార్ములా రేసింగ్‌పై నిర్వాహకులు స్పందిస్తూ.. తెలంగాణ ప్రభుత్వ మున్సిపల్ శాఖ హోస్ట్ సిటీ ఒప్పందాన్ని ఉల్లంఘించి దన్నారు. గతేడాది అక్టోబర్ 30న చేసుకున్న ఒప్పందాన్ని మున్సిపల్ శాఖ ఉల్లంఘించిందని ఓ ప్రకటనలో పేర్కొన్నారు. హోస్ట్ సిటీ అగ్రిమెంట్ చట్టాల ప్రకారం చర్యలు తీసుకుంటామని ఎఫ్ఈవో తెలిపారు. అలాగే, ఫార్ములా రేసింగ్‌ను హైదరాబాద్‌కి బదులుగా హాంకుక్ మెక్సికో సిటీలో నిర్వహించనున్నట్టు స్పష్టం చేశారు. ఫార్ములా రేస్ రద్దు చేయడంపై మాజీ మంత్రి కేటీఆర్ స్పందించారు. ఈ క్రమంలో తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వంపై సీరియస్ కామెంట్స్ చేశారు. ఫార్ములా రేసింగ్ రద్దుపై కేటీఆర్ ట్విట్టర్ వేదికగా స్పందించారు. ఇది నిజంగా కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న దుర్మార్గమైన, తిరోగమన నిర్ణయం. హైదరాబాద్ ఈ-ప్రిక్స్ వంటి ఈవెంట్‌లు ప్రపంచవ్యాప్తంగా హైదరాబాద్ నగరం, భారత్ బ్రాండ్ ఇమేజ్ పెంచుతాయని సూచించారు. చాలా మంది ఈ రేసింగ్ చూడటానికి ఆసక్తి చూపారు. ఇప్పుడు మళ్లీ ఫిబ్రవరిలో జరగాల్సిన ఈ-రేసింగ్‌పై తెలంగాణ ప్రజలు చాలా ఆసక్తిగా ఎదురు చూస్తున్న సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేయడం సరైంది కాదు. భారతదేశానికి మొదటిసారిగా ఫార్ములా ఈ-ప్రిక్స్‌ని తీసుకురావడానికి మేము చాలా కృషి, సమయాన్ని వెచ్చించాము. ఇలాంటి చర్యలు నష్టం కలిగిస్తాయి అంటూ కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బజ్‌వర్డ్‌గా మారిన ప్రపంచంలో హైదరాబాద్‌ను ఆకర్షణీయమైన పెట్టుబడి కేంద్రంగా మార్చడానికి ఎంతో కష్టపడ్డామన్నారు.

# తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షురాలు మమత బదిలీ

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షురాలు, జీహెచ్ఎంసీ కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ మమతను ప్రభుత్వం బదిలీ చేసింది. ఈ మేరకు మున్సిపల్ అర్బన్ డెవలప్‌మెంట్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ దాన కిశోర్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. మమతను నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అర్బన్ మేనేజ్‌మెంట్ డైరెక్టర్‌గా నియమించారు. ఇక కూకట్‌పల్లి జోనల్ కమిషనర్‌గా ఐఏఎస్ అధికారి అభిలాష అభినవ్ నియామకమయ్యారు. జీహెచ్ ఎంసీ శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి సైతం బదిలీ అయ్యారు. జీహెచ్ఎంసీలో శ్రీనివాస్‌రెడ్డి డెప్యుటేషన్‌ను రద్దు చేసిం ది. చేనేత, జౌళిశాఖ అదనపు డైరెక్టర్‌గా పాతచోటుకే చోటుకే ప్రభు త్వం బదిలీ చేసింది. ఇక శేరిలింగంపల్లి కొత్త జోనల్ కమిషనర్‌గా ఐఏఎస్ స్నేహ శబరీష్ నియామకమయ్యారు. జీహెచ్ఎంసీ సూపరింటెండెంట్ ఇంజినీర్ వెంకట రమణను మూసీ నది అభివృద్ధి సంస్థ ఎస్ఈగా బదిలీపై పంపింది. ప్రస్తుతం మూసీ అభివృద్ధి సంస్థ ఎస్ఈ మల్లికార్జునుడును ఈఎన్‌సీ ఆఫీసులో రిపోర్టు చేయాలని ఆదేశించింది.

# అయోధ్య ఆహ్వానం అందింది..

### త్వరలో నిర్ణయం తీసుకుంటాం : మల్లిఖార్జున్ ఖర్గే

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

అయోధ్యలో రామాలయాన్ని ఈనెల 22వ తేదీన ఓపెన్ చేయనున్న విషయం తెలిసిందే. ఆ ప్రారంభోత్సవానికి సంబంధించిన ఆహ్వానం అందిందని, త్వరలోనే దీనిపై నిర్ణయం తీసుకుంటామని కాంగ్రెస్ పార్టీ చీఫ్ మల్లిఖార్జున్ ఖర్గే తెలిపారు. ఈడీ, ఐటీ లాంటి శాఖలను బీజేపీ దుర్వినియోగం చేస్తోందన్నారు. భారత్ జోడో న్యాయ యాత్రలో పాల్గొనేందుకు పౌరహక్కుల నేతల్ని ఆహ్వానించినట్లు ఖర్గే వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన కొత్త కార్మిక చట్టాలను ఆయన వ్యతిరేకించారు. నియంతృత్వ సంకేతాలన్నారు. మణిపూర్‌లో చాలా దురదృష్టకర సంఘటనలు జరిగాయని, కానీ ఫోటో షూట్ల కోసం మోదీ బీచ్‌లకు వెళ్లారు కానీ మణిపూర్‌కు ఎందుకు వెళ్లలేదన్నారు. భారత్ జోడో న్యాయ యాత్రకు చెందిన లోగోను, నినాదాన్ని ఆయన ఆవిష్కరించారు.

# ఇందిరమ్మ రాజ్యంకు కృషి

హైదరాబాద్: తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం తీసుకువస్తామని హామీ ఇచ్చామని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఖమ్మం జిల్లాలోని ఎర్రపాలెం మండలం బనిగండ్లపాడులో ప్రజాపాలన అభయహస్తం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ప్రజలు ఇచ్చిన దరఖాస్తులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మల్లు భట్టి మాట్లాడుతూ%శా% ఇందిరమ్మ రాజ్యాన్ని తీసుకువస్తామని హామీ ఇచ్చామని.. ఆ దిశగా అడుగులు వేస్తున్నామన్నారు. సంపదను సృష్టించి దానిని పేదలకు పంచుతామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే మహాలక్ష్మిని అమలు చేశామని వెల్లడించారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ సాయాన్ని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచినట్లు గుర్తు చేశారు. ఆరు గ్యారెంటీల అమలుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలిపారు.

# త్వరలోనే ప్రజల్లోకి కేసీఆర్

### ప్రజల గుండెల్లోంచి కెసిఆర్‌ను తొలగించలేరు

### కోలుకున్నాక ఇక జిల్లాల పర్యటనలు

### పెద్దపల్లి పార్లమెంట్ సమీక్షలో హరీష్ రావు వెల్లడి




**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు త్వరలోనే జిల్లాలలో పర్యటిస్తారని ఎమ్మెల్యే, మాజీ మంత్రి టి. హరీష్‌రావు వెల్లడించారు. శనివారం తెలంగాణ భవన్‌లో పెద్దపల్లి పార్లమెంటు నియోజక వర్గ సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. కేసీఆర్ త్వరగా కోలుకుంటున్నారని, సంపూర్ణ ఆరోగ్యవంతుడై ప్రజల మధ్యలోకి వస్తారని పేర్కొన్నారు. ఫిబ్రవరిలో తెలంగాణ భవన్‌కు వచ్చి ప్రతి రోజూ కార్యకర్తలను కలుస్తారని వెల్లడించారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కేసీఆర్ కిట్లపై కేసీఆర్ గుర్తును తొలగించినా తెలంగాణ ప్రజల గుండెల నుంచి తొలగించలేరని అన్నారు. బీఆర్ఎస్ హయాంలో ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను రద్దులు చేస్తూ వాయిదాలు వేస్తుందని ఆరోపించారు. కాంగ్రెస్ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక చర్యలపై ఉద్యమిస్తామని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ కార్యకర్తలపై కక్ష సాధింపు చర్యలకు దిగితే ఎమ్మెల్యేలంతా బస్సు కట్టుకుని బాధితుల వద్దకు వెళ్లి ప్రభుత్వాన్ని నిలదీస్తామని హెచ్చరించారు. కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని అన్నారు. తెలంగాణ కోసం ఉద్యమంలో రాజీనామాలు చేశాం తప్ప రాజీ పడలేదని అన్నారు. ప్రభుత్వ తీరును చూస్తుంటే ఏడాదిలోనే ప్రజల నుంచి తిరుగుబాటు తప్పదనిపిస్తోందని తెలిపారు. ప్రభుత్వానికి అందజేసిన ధాన్యం డబ్బులను, రైతుబంధు పథకం డబ్బులను ప్రభుత్వం వేయలేదని పేర్కొన్నారు. పదేండ్లలో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసినా ప్రతిపక్షాల దుష్ప్రచారం వల్ల ఓడిపోయామని అన్నారు. మొన్నటి ఎన్నికలు కేవలం స్పీడ్ బ్రేకర్ లాంటిదని అన్నారు. 'తొలిసారి ప్రధాన ప్రతిపక్ష పాత్ర పోషిస్తున్నాం, సత్తా ఏమిటో చూపిద్దామని ' కార్యకర్తలకు పిలుపునిచ్చారు. పెద్దపల్లి పార్లమెంటు స్థానాన్ని కైవసం చేసుకునేందుకు కార్యకర్తలు సమష్టిగా పని చేయాలని, ముందు ముందు మంచి రోజులు వస్తాయని అన్నారు

# పారిశ్రామిక ప్రగతికి ప్రత్యేక కార్యాచరణ

### తెలంగాణ అంతటా అభివృద్ధి లక్ష్యంగా ప్రణాళికలు

### గ్రామీణ ప్రాంతాలకు పరిశ్రమలు విస్తరణ

### మూడు క్లస్టర్లుగా తెలంగాణ విభజన

### సరికొత్త ఫ్రెండ్లీ పాలసీతో ముందుడుగు

### డ్రగ్ ప్రతినిధులతో భేటీలో సిఎం రేవంత్ స్పష్టీకరణ

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

తెలంగాణను మూడు క్లస్టర్లుగా విభజించనున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఔటర్ రింగ్ రోడ్డు లోపల ప్రాంతం అర్బన్ క్లస్టర్‌గా, ఓఆర్ఆర్ - ఆర్ఆర్ఆర్ మధ్య ప్రాంతాన్ని సెమీ అర్బన్ క్లస్టర్, ఆర్ఆర్ఆర్ తర్వాత ప్రాంతమంతా రూరల్ క్లస్టర్‌గా విభజించనున్నట్లు సీఎం చెప్పారు. బల్క్ డ్రగ్ ఉత్పత్తి సంస్థల అసోసియేషన్ ప్రతినిధులతో శనివారం సీఎం సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. పెట్టుబడులు ఆహ్వానించేలా ఫ్రెండ్లీ పారిశ్రామిక విధానం అమలు చేస్తాం. హైదరాబాద్ తరహాలో రాష్ట్రమంతటా అభివృద్ధి చేస్తాం. అన్నిరంగాల పరిశ్రమలకు ప్రోత్సాహం కల్పిస్తాం. కొత్తగా ఫార్మా విలేజీలు నిర్మిస్తాం. 2050 నాటికి తెలంగాణ అంతటా పారిశ్రామిక వృద్ధి జరగాలి. సుదీర్ఘ లక్ష్యంతో మెగా మాస్టర్ పాలసీ రూపకల్పన చేస్తున్నాం. రాష్ట్రంలో పెట్టుబడి పెట్టేవారి ప్రతి పైసాకు రక్షణ కల్పిస్తాం. పారిశ్రామిక అభివృద్ధి ఒకే చోట కేంద్రీకృతం కాకుండా.. అన్ని ప్రాంతాల్లో జరగాలి. పరిశ్రమలు గ్రామీణ ప్రాంతాలకు కూడా విస్తరించాల్సి ఉందన్నారు. ఫార్మాసిటీపై ప్రభుత్వానికి స్పష్టమైన ఆలోచనలు ఉన్నాయి. ఇది ఒకే చోట కాకుండా ఫార్మా విలేజీలు అభివృద్ధి చేస్తాం. ఓఆర్ఆర్‌కు 14 రేడియల్ రోడ్లు, 12 హైవేల కనెక్టివిటీ ఉంది. ఓఆర్ఆర్, హైవేలకు దగ్గరలో ఉండేలా.. సుమారు వెయ్యి నుంచి 3వేల ఎకరాలకు ఒక ఫార్మా విలేజ్‌ను అభివృద్ధి చేస్తాం. ప్రజల జీవనానికి ఎలాంటి ఇబ్బంది లేకుండా ఈ పరిశ్రమలు ఉండాలని తెలిపారు. 2050 నాటికి తెలంగాణ అంతటా పారిశ్రామిక వృద్ధి జరగాలనే భవిష్యత్తు లక్ష్యంతో మెగా మాస్టర్ పాలసీ రూపకల్పన చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. పరిశ్రమల అభివృద్ధికి.. పెట్టుబడులను ఆహ్వానించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సరికొత్త ఫ్రెండీ పాలసీని అనుసరిస్తుందని చెప్పారు. గ్రామీణ ప్రాంతాలకు పరిశ్రమలు విస్తరించాలనేది తమ లక్ష్యమని తెలిపారు. నగరాలు, పట్టణాల్లో అభివృద్ధి ఫలాలు, పెట్టుబడులతోనే గ్రామాలు, గ్రామీణ ప్రాంతాల సౌభాగ్యం, సంక్షేమం ముడిపడి ఉంటుందని అన్నారు. పారిశ్రామికంగా అన్ని రంగాలు అభివృద్ధి చెందేలా ఫ్రెండ్లీ పాలసీని అమలు చేసేందుకు ఔత్సాహికులు, పారిశ్రామికవేత్తలు సహకరించాలని ముఖ్యమంత్రి కోరారు. ఈ పాలసీలో భాగంగా తెలంగాణను మూడు క్లస్టర్లుగా విభజించనున్నట్లు తెలిపారు. హైదరాబాద్ అవుటర్ రింగ్ రోడ్డు లోపల అర్బన్ క్లస్టర్, ఓఆర్ఆర్ తర్వాత రీజనల్ రింగ్ రోడ్డు వరకు మధ్యలో ఉన్న ప్రాంతం సెమీ అర్బన్ క్లస్టర్‌గా, రీజనల్ రింగ్ రోడ్డు తర్వాత చుట్టూరా ఉన్న ప్రాంతాన్ని రూరల్ క్లస్టర్‌గా గుర్తించి పరిశ్రమల స్థాపనకు ప్రోత్సాహం అందిస్తామన్నారు.



తెలంగాణ ప్రాంతంలో 1994 నుంచి 2004 వరకు పరిశ్రమల అభివృద్ధికి అనుసరించిన ఫార్ములా ఒక తీరుగా ఉంటే.. 2004 నుంచి 2014 వరకు అది మరో మెట్టుకు చేరుకుందని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో ఇది అత్యున్నత వృద్ధి దశకు చేరుకోవాలనే లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తుందన్నారు. పారిశ్రామిక అభివృద్ధి విషయంలో అపోహలు, అనుమానాలకు తావు లేదని అన్నారు. పారిశ్రామికవేత్తలు తెలంగాణలో పెట్టే ప్రతి పైసా పెట్టుబడికి రక్షణ కల్పిస్తామని, అంతకంతకు విలువ కూడా ఉంటుందని సీఎం భరోసా ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామీణ ప్రజల సంక్షేమం, గ్రామీణ ప్రాంతాల ప్రయోజనాలకే పెద్దపీట వేస్తుందనే ఆలోచనలకు భిన్నంగా కొత్త పాలసీని ప్రభుత్వం అనుసరిస్తుందని స్పష్టం చేశారు. హైదరాబాద్ ఒక్కచోటే పారిశ్రామిక అభివృద్ధి కేంద్రీకృతం కాకుండా.. తెలంగాణలోని అన్ని ప్రాంతాలు హైదరాబాద్ తరహాలోనే అభివృద్ధి చెందాలనే ఆకాంక్షను వ్యక్తం చేశారు. ఫార్మాసిటీ విషయంలో ప్రభుత్వానికి స్పష్టమైన ఆలోచనలు ఉన్నాయని తెలిపారు. ఫార్మాసిటీగా కాకుండా ఫార్మా విలేజీలను అభివృద్ధి చేస్తామన్నారు. ఓఆర్ఆర్‌పై 14 రేడియల్ రోడ్లు ఉన్నాయని, వీటికి 12 జాతీయ రహదారుల కనెక్టివిటీ ఉందని.. వీటికి అందుబాటులో ఉండేలా దాదాపు వెయ్యి నుంచి 3వేల ఎకరాలకో ఫార్మా విలేజీని అభివృద్ధి చేస్తామన్నారు. ప్రజల జీవనానికి ఇబ్బంది లేకుండా కాలుష్యం లేకుండా, పరిశ్రమలతో పాటు స్కూల్స్, హాస్పిటల్స్, అన్ని మౌలిక సదుపాయాలుండేలా వీటిని అభివృద్ధి చేసే ప్రణాళికలను ప్రభుత్వం రూపొందిస్తుందని అన్నారు. జహీరాబాద్‌లో ఐటీ, ఫార్మా, హెల్త్‌తో పాటు ఫుడ్ ప్రాసెసింగ్, స్పోర్ట్స్, ఆటోమొబైల్, ఆర్గానిక్ క్లస్టర్లుగా అక్కడ పరిశ్రమల ఏర్పాటు జరగాలని అన్నారు. రక్షణ రంగం, నావికా రంగానికి అవసరమైన పరికరాల తయారీ, ఉత్పత్తికి హైదరాబాద్‌లో అపారమైన అవకాశాలున్నాయని, పారిశ్రామికవేత్తలు వీటిపై దృష్టి కేంద్రీకరించాలని అన్నారు. కొత్తగా సోలార్ పవర్ పాలసీని రూపొందిస్తామని, సోలార్ ఎనర్జీ పరిశ్రమలకు తగిన ప్రోత్సాహకాలు అందిస్తామన్నారు. ఎన్నికలు, రాజకీయాలు వేరు.. అభివృద్ధి వేరని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. దార్శనికతతో పారదర్శకమైన అభివృద్ధి తమ లక్ష్యంగా ఎంచుకున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం పరిశ్రమల వృద్ధికి సహకరించదని, అపోహాలు అవసరం లేదని, ఎవరికి వారుగా తమకున్న అభిప్రాయాలు ఇతరులపై రుద్దవద్దని హితవు పలికారు. 24 గంటల పాటు తాను ఆఫీసు, క్యాంపు కార్యాలయంలో అందరికీ అందుబాటులో ఉంటానని, తనతో మాట్లాడి నిర్ణయాలు తీసుకోవాలని పారిశ్రామికవేత్తలను, పెట్టుబడిదారులను ఆహ్వానించారు. తమతోనూ, ప్రభుత్వ ప్రతినిధులు అయిన అధికారులతో మాట్లాడకుండానే తొందరపడి ఒక అభిప్రాయానికో, నిర్ణయానికో రావద్దని అన్నారు. రాష్ట్రంలో సుమారు 35 లక్షల మంది నిరుద్యోగులు ఉన్నారని, వీరిని తాము భారంగా భావించడం లేదని అన్నారు. వీరందరినీ పరిశ్రమల అభివృద్ధిలో పాలుపంచుకునే మానవ వనరులుగా భావిస్తున్నామని తెలిపారు. యువతీ యువకులకు స్కిల్స్ నేర్పించేందుకు స్కిల్ యూనివర్సిటీలను నెలకొల్పుతామని అన్నారు. స్కిల్ యూనివర్సిటీల్లో డిగ్రీలు పొందిన యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడుతాయని, పోటీ ప్రపంచంలో ఎక్కడైనా నిలదొక్కుకునే సామర్థ్యం వాళ్ల సొంతమవుతుందన్నారు. సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, సీఎం ప్రిన్సిపల్ సెక్రెటరీ శేషాద్రి, ఐటీ ప్రిన్సిపల్ సెక్రెటరీ జయేశ్ రంజన్ తదితరులు పాల్గొన్నారు.

# పక్కా ఆరు గ్యారంటీలు

### ప్రజాపాలనలో దరఖాస్తులను పరిశీలిస్తున్నాం

### మంత్రి దామోద్ర రాజనర్సింహ వెల్లడి

**మెదక్, అక్షిత ప్రతినిధి :**

తెలంగాణలో ఆరు గ్యారెంటీలను తప్పకుండా ఆచరణలోకి తీసుకొస్తామని మంత్రి దామోదర రాజనర్సింహ తెలిపారు. ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి పేదలకు న్యాయం చేస్తామని అన్నారు. ఇందుకోసం కసరత్తు జరుగుతోందన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయడం కాంగ్రెస్ విధిగా భావిస్తోందని స్పష్టం చేశారు. శనివారం మెదక్, నర్సాపూర్ నియోజకవర్గాల్లో నిర్వహించిన ప్రజాపాలనలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం రూ 10 లక్షలతో ఆరోగ్య శ్రీ పథకం అమలు చేస్తోందని , ఇప్పటికే మహిళలకు ఫ్రీ బస్సు సౌకర్యం కల్పించిందని గుర్తు చేశారు. ఇందిరమ్మ ఇండ్లు, ఇళ్ల స్థలాలు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేదలకు అందజేస్తామని వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ఒక విజన్ ఉందని పేర్కొన్నారు. గత కాంగ్రెస్ హయాంలో ఇందిరమ్మ పాలనను ప్రజలకు అందించామని వివరించారు. రాజకీయం శాశ్వతం కాదని వ్యవస్థ ముఖ్యమని అన్నారు. తాను విద్యా శాఖ మంత్రిగా ఉన్న కాలంలో మోడల్ స్కూల్స్, కేజీబీవీలను ఏర్పాటు చేశామని తెలిపారు.

# 13 నుంచి ఇంటర్ విద్యార్థులకు సెలవులు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

తెలంగాణలో ఇంటర్ విద్యార్థులకు సంక్రాంతి సెలవులు ప్రకటించింది. తెలంగాణలోని జూనియర్ కాలేజీ విద్యార్థులకు సంక్రాంతి సెలవులను ఇంటర్ బోర్డు ప్రకటించింది. ఈ నెల 13 నుంచి 16వ తేదీ వరకు ప్రభుత్వ, ప్రైవేటు జూనియర్ కాలేజీలకు సెలవులు ఇచ్చారు. సెలవుల సమయంలో తరగతులు నిర్వహిస్తే చర్యలు తీసుకుంటామని బోర్డు హెచ్చరించింది. ఈ నెల 13 నుంచి 16వ తేదీ వరకు నాలుగు రోజుల పాటు సెలవులు ఇచ్చింది. తిరిగి 17వ తేదీన కళాశాలలు ప్రారంభమవుతాయని తెలిపింది.

# హామీల అమలులో కాంగ్రెస్ విఫలం

### బిఆర్ఎస్ నేత కడియం విమర్శలు

**హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :**

:హామీల అమలులో కాంగ్రెస్ విఫలమయ్యిందని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. ప్రజలను మభ్య పెట్టి కాంగ్రెస్ గెలిచిందని విమర్శించారు. గృహలక్ష్మి పథకం రద్దుతో లక్షలాది మంది రోడ్డున పడతారని ఆవేదన వ్యక్తం చేశారు. దళితబంధు రెండో విడబ్దిదారుల ఎంపిక పూర్త య్యిందని.. కానీ కాంగ్రెస్ దళితబంధును పట్టించుకోవడం లేదన్నారు. రైతు భరోసా కింద రూ.15వేలు ఇస్తామన్నారని. ఇంకా ఇవ్వలేదని గుర్తు చేశారు. లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ వచ్చే దాకా కాలయాపన చేయాలని కాంగ్రెస్ చూస్తోందని ఆరోపించారు. ఫార్మా సిటీ రద్దు ప్రకటనతో భూముల ధరలు పడిపోయా యని అన్నారు. ఎలాంటి అవగాహన లేకుండానే మంత్రులు మాట్లాడుతున్నారని కడియం శ్రీహరి ఆరోపించారు. ఇచ్చిన హామీలపై స్పష్టత ఇవ్వడం లేదన్నారు. మోసపూరిత ప్రకటనలు చేయడం కాంగ్రెస్ మానుకోవాలని హితవుపలికారు. నమ్మి ఓటేసిన యువతకు కాంగ్రెస్ మొండిచేయి చూపించిందని విమర్శించారు.

# వరుసగా నాలుగవ సారి ఓ.డి.ఎఫ్. సాధించిన జిడబ్ల్యూఎంసీ..

## కేంద్ర ఎం.ఓ.యు.ఏ. మంత్రిత్వ శాఖ ప్రకటన

**వరంగల్, అక్షిత బ్యూరో:**

బల్దియా మకుటం లో మరో మారు కలికితురాయి చేరింది. కేంద్ర మినిస్ట్రీ ఆఫ్ అర్బన్ ఎఫైర్స్( ఎం.ఓ.యు.ఏ.) మంత్రిత్వ శాఖ ప్రకటించిన ఓపెన్ డెఫికేషన్ ఫ్రీ ౦౦ జాబితాలో నగరానికి చోటు దక్కింది.వరుసగా నాలుగు సార్లు 2020, 2021, 2022,2023 సంవత్సరాలలో ఓ డి ఎఫ్౦౦ లో చోటు దక్కడం తో వరంగల్ గ్రేటర్ కార్పొరేషన్ హ్యాట్రిక్ ను దాటి ఘనత సాధించిన అతి కొద్ది నగరాల్లో చోటు దక్కింది. మహా నగరంలో బహిరంగ రహిత మల, మూత్ర విసర్జనకు తగినన్ని పబ్లిక్ టాయిలెట్లు, ఇళ్లలో వ్యక్తిగత మరుగుదొడ్లు, ఆధునిక విధానాల ద్వారా టాయిలెట్లు నిర్వహణ, శాస్త్రీయ పద్ధతుల్లో మానవ వ్యర్థాల శుద్ధికరణ చేపట్టడం జరుగుతున్నది.దేశవ్యాప్తంగా వివిధ నగరాల్లో చేపట్టి అనుసరిస్తున్న సానిటేషన్ సంబంధ విధానాలను పరిగణనలోకి తీసుకుని ఎంపిక చేశారు.




ఓ.డి.ఎఫ్. ౦౦ సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేసిన మేయర్.... నగరానికి ఓ.డి.ఎఫ్.౦౦ లో నాలుగో సారి సర్టిఫికెట్ దక్కడం పట్ల నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ బల్దియా పరిధి లో ప్రజా మరుగుదొడ్ల నిర్వహణ, అందులో సౌకర్యాల ఏర్పాట్ల తో పాటు మురుగునీరు శుద్ధికరణ, (ఎస్.టి.పి), మానవ వ్యర్థాల శుద్ధికరణ (ఎఫ్ ఎస్ టి పి) శుద్ధికరణలో చేపట్టిన విధానాలు, గృహాల నుండి మలాన్ని సేకరించడానికి బల్దియా నుండి సెప్టిక్ ట్యాంక్ లకు అనుమతులు మంజూరు చేసి ప్రతి 3 సంవత్సరాలకు తప్పనిసరిగా సెప్టిక్ ట్యాంక్ శుభ్రపరచేలా పర్యవేక్షిస్తూ అవలంబిస్తున్న విధానాలను పరిగణలోకి తీసుకున్న కేంద్ర ప్రభుత్వం ఆత్యుత్తమ నిర్వహణకు నగరాన్ని ఎంపిక చేసి సర్టిఫికెట్ అందజేస్తున్నారని మేయర్ తెలిపారు.ఇదే స్ఫూర్తితో 2023 స్వచ్ఛ సర్వేక్షన్ పోటీల్లో మెరుగైన ర్యాంక్ సాధిస్తామని తెలిపారు. బల్దియాకు ఓ డి ఎఫ్ ప్లస్ ప్లస్ వరుసగా నాల్గవ సారి దక్కడానికి సహకరించిన మంత్రివర్యులు, పార్లమెంట్ సభ్యులు, శాసనసభ్యులు, శాసన మండలి సభ్యులు, జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ షేక్ రిజవాన్ బాషా, కార్పొరేటర్లకు, ప్రజా ప్రతినిధులు, అధికారులకు మేయర్ ధన్యవాదాలు తెలిపారు.

# జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక అయిన వల్లపు బ్రహ్మం...!



**అక్షిత, తిరుమలగిరి: (సాగర్)**

తిరమలగిరి మండలానికి చెందిన వల్లపు బ్రహ్మం జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక అయిన సందర్భంగా డాక్టర్ ఆలుకా రెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ వద్య భాను నాయక్ శనివారం తెలిపారు...ఈ సందర్భం గా కళాశాల ప్రిన్సిపల్ మరియు అధ్యాపకులు వల్లపు బ్రహ్మంను సన్మానించారు... కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతు ఈ నెల 8వ తేదీ నుంచి 11వ తేదీ వరకు నిజామాబాద్ జిల్లాలోని కామారెడ్డి లో జరగబోయే జాతీయస్థాయి కబడ్డీ పోటీల్లో వల్లపు బ్రహ్మం పాల్గొంటున్నారు అని తెలిపారు,జాతీయ స్థాయి లో సత్తా చాటలని చెప్పారు, విద్యార్థులకు క్రీడల పట్ల అవగాహన ఉత్సాహం ఉండాలి అని ఆయన చెప్పారు, ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ వద్య భాను నాయక్ అధ్యాపకులు రామస్వామి, వాసురామ్, అంజయ్య, రామ్మూర్తి (లైబ్రరీ), ప్రభాకర్ రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు...

# రోడ్లకు అడ్డంగా వున్న చెట్లను తొలిగించి ప్రయాణికుల ప్రాణాలను కాపాడండి.పోకల వెంకటేశ్వర్లు సిపిఐ మండల కార్యదర్శి.



**గరిడేపల్లి అక్షిత న్యూస్.**

ఆర్%డ%బి, పంచాయతీరాజ్ శాఖల అధికారుల నిర్లక్ష్యం కారణంగా మండలం లోని, ప్రధాన రహదారులు, మరియు గ్రామాల్లోకి రోడ్లవెంట చెట్లు పెరిగి, ఒక వాహనానికి, ఒక వాహనం వచ్చేటప్పుడు పోయేటప్పుడు కనపడక యాక్సిడెంట్స్ జరిగి అనేక మంది ప్రమాధాలకు గురి అయి అంగవైకల్యం పాలు అవుచున్నారని సిపిఐ మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన మండల కేంద్రం లో ఈ రోజు విలేకరులతో మాట్లాడుతూ, అధికారులు ఇప్పటికైనా స్పందించి వెంటనే రోడ్లకు మూల మలుపుల వద్ద అడ్డంగా పెరిగి ఉన్న చెట్లను తొలిగించి ప్రయాణికుల ప్రాణాలను కాపాడాలని ఆయన అధికారులను కోరారు.

# నిర్దిష్ట గడువులో దరఖాస్తుల నమోదు పూర్తి కావాలి





## బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్ భాషా

**వరంగల్, అక్షిత బ్యూరో:**

నిర్దిష్ట గడువులో దరఖాస్తుల నమోదు పూర్తి కావాలని బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్ భాషా అధికారులను ఆదేశించారు. శనివారం బల్దియా ప్రధాన కార్యాలయం లోని కౌన్సిల్ హల్ లో ప్రజా పాలన అభయ హస్తం దరఖాస్తుల నమోదుపై అధికారులు సిబ్బంది తో ఏర్పాటు చేసిన సమావేశం లో కమీషనర్ పాల్గొని దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఆదేశం మేరకు ఈనెల 17లోగా ప్రజాపాలన దరఖాస్తుల నమోదు ఎంట్రీ పూర్తి చేయాలని, ఇందుకోసం వార్డు ఆఫీసర్లు నిబద్దతతో వ్యవహరించాలని,కేవలం వారం రోజులు మాత్రమే గడువు ఉన్నందున ప్రణాళిక బద్దంగా ముందుకెళ్లాలని,ప్రతి వార్డు నుండి 4 వేల కంటే మించి దరఖాస్తులు వచ్చే అవకాశం లేదని, నమోదు చేసే దరఖాస్తులకు ఆన్లైన్ ద్వారా ప్రత్యేక నంబర్ జారీ చేయడం జరుగుతుందని కావున ఆపరేటర్లు ఇట్టి అంశం పై ప్రత్యేక దృష్టి సారించాలని, రోజు వారి నమోదు సమాచారం అందజేయాలని,డేటా ఎంట్రీ ఆపరేటర్లకు అందజేసే దరఖాస్తుల సమాచారం వార్డు ఆఫీసర్ లు నమోదు చేసుకొని అందజేయాలని,సూపర్ వైజర్ లు ఉన్నతాధికారులు సమాచార నమోదును ఎప్పటికపుడు పరిశీలించి డేటా నమోదులో తప్పుకు లేకుండా వివరాలు పక్కాగా నమోదు జరిగేలా చూడాలని, బల్దియా పరిధి కి సంబందించి వరంగల్ జిల్లా నుండి ఎక్కువ అప్లికేషన్ లు వచ్చే అవకాశం ఉన్నందున ప్రత్యేక శ్రద్ద వహించాలని నమోదు కు సంబంధించి వాట్స్ ఆప్ గ్రూప్ తయారు చేయాలని ఐ టి మేనేజర్ ను ఆదేశించారు. దరఖాస్తు దారులు వ్యయ ప్రయాసలకు ఓర్చి దరఖాస్తులు సమర్పించారని, డేటా నమోదు అనేది అత్యంత ప్రాధాన్యత గా చేపట్టాలని, నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని కమీషనర్ అన్నారు. కార్యక్రమం లో అదనపు కమీషనర్లు అనిసుర్ రషీద్,రవీందర్ యాదవ్,ఎస్ ఈ లు కృష్ణ రావు, ప్రవీణ్ చంద్ర,సి ఎం హెచ్ ఓ డా. రాజేష్, కుడా సి పి ఓ అజిత్ రెడ్డి, సెక్రెటరీ విజయ లక్ష్మి,బయలజిస్ట్ మాధవ రెడ్డి,డి ఎఫ్ ఓ శంకర్ లింగం,టి పి ఆర్ ఓ కోలా రాజేష్ కుమార్,హెచ్ ఓ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# జన హృదయ నేత బిక్షపతి యాదవ్ కు జన్మ దిన శుభాకాంక్షలు తెలిపిన ఆర్.కే.వై టీమ్ సభ్యులు



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి**

శేరిలింగంపల్లి నియోజక వర్గం మాజీ శాసన సభ సభ్యులు సందయ్య మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ ప్రజల మనిషి బిక్షపతి యాదవ్ పుట్టినరోజు సందర్భంగా మసీదు బండ బిజెపి పార్టీ కార్యాలయంలో వారిని కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన ఆర్ కే వై టీం ప్రధాన కార్యదర్శి మరియు బిజెపి మక్త మహబూబ్ పేట్ సీనియర్ నాయకులు గుండె గణేష్ ముదిరాజ్, బిజెపి పార్టీ సీనియర్ నాయకులు ఆకుల లక్ష్మణ్ ముదిరాజ్, శ్రీను , కోంచ శివరాజ్ ముదిరాజ్, గంగారం మల్లేష్ జాజారావు శ్రీనివాస్, చంద్ర మాసిరెడ్డి, మల్లేష్, రాహుల్ పాశ్వాన్, దుర్గేష్ మరియు తదితరులు అందరితో కలిసి బిక్షపతి యాదవ్ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలపడం జరిగింది.

# నిరుపేద కుటుంబానికి అండగా జాంబవ మహాసేన నీర్నెముల




**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

రామన్నపేట మండలం నీర్నెముల గ్రామానికి చెందిన చిప్పలపల్లి మధు (29) గత వారం అకాల మరణం చెందడం జరిగింది తనకు ఇద్దరు కుమార్తెలు మరియు ఒక కుమారుడు కలిగి ఉన్నారు వారికి జాంబవ మహాసేన తరపున 13300 రూపాయలను మృతుడి భార్య చిప్పలపల్లి రేణుక (25) కు అందజేసి మానవత్వాన్ని చాటుకున్న జాంబవ మహాసేన సభ్యులు, వీరిని పలువురు గ్రామ పెద్దలు అభినందించారు, ఈ కార్యక్రమంలో నోముల యాదగిరి, నోముల ప్రవీణ్, చిప్పలపల్లి ఎల్లయ్య , నోముల శంకరయ్య, నోముల సుదర్శన్, ముత్యాల రమేష్, నోముల విష్ణు, నోముల చిరంజీవి, నోముల మల్లేష్, ఎట్టెల్లి స్వామి, చిప్పలపల్లి నర్సింహ , రాములు, శివ, స్వామి, కిష్టయ్య, మురళి, మహేష్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# ప్రజా పాలన 6 గ్యారంటీల దరఖాస్తుల డాటా కంప్యూటరికరణ..!!

## జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య...!!!



**జనగామ, అక్షిత ప్రతినిధి:**

ప్రజా పాలన,6 గ్యారంటీల దరఖాస్తుల డాటా కంప్యూటరికరణ చేస్తున్న జనగామ మున్సిపాలిటీ, జనగామ రూరల్ కు సంబంధించిన ఏర్పాట్లను క్రీస్తు జ్యోతి కాలేజీలో పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పర్మర్ పింకేశ్ కుమార్ జిల్లాలోని మూడు నియోజకవర్గాలు, (12) మండలాలు, ఒక మున్సిపల్ పరిధిలో ప్రజా పాలన ఆరు గ్యారెంటీల దరఖాస్తుల స్వీకరణ లో భాగంగా అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్న డాటాను (ప్రజా పాలన ప్రత్యేక వెబ్సైట్లో ) నమోదు చేయుటకు పకడ్బందీ ఏర్పాట్లు చేశామన్నామని కలెక్టర్ తెలిపారు.



# నాబార్డ్ ద్వారా రుణాల పై అవగాహనా

## రైతులకు మరియు వ్యవసాయ విద్యార్థులకు అవగాహన సదస్సు.

**గరిడేపల్లి అక్షిత న్యూస్.**




ఈ రోజు కృషి విజ్ఞాన కేంద్రం, గడ్డిపల్లి లో నాబార్డ్ నల్గొండ శాఖ వారి ఆర్థిక సహకారంతో ప్రస్తుతం మన దేశంలో కేంద్రా వ్యవసాయ శాఖ మరియు నాబార్డ్ అందిస్తున్న రుణాల గురించి రైతులకు మరియు వ్యవసాయ విద్యార్థులు కు అవగాహన నిర్వహించారు అని కెవికె, గడ్డిపల్లి సీనియర్ శాస్త్రవేత్త మరియు హేడ్ శ్రీ. డి. నరేష్, గారూ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీమతి. కె. జ్యోతి, రీజనల్ మేనేజర్, ఎస్బిఐ బ్యాంక్, సూర్యాపేట వారు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రస్తుతము బ్యాంకులా ద్వారా రైతులకి అందిస్తున్న రుణాలు మరియు అదేవిధంగా వ్యవసాయ%శీ%లో అందుబాటులో ఉన్న లోన్లు గురించి వివరించడం జరిగింది. శ్రీ. వినయ్ కుమార్, డీడీఎం,నాబార్డ్, నల్గొండ మరియు సత్యనారాయణ, డీడీఎం, నాబార్డ్, సూర్యాపేట వారు మాట్లాడుతూ ప్రస్తుతం నేషనల్ బ్యాంక్ ఫర్ అగ్రికల్చర్ అండ్ రూరల్ డెవలప్మెంట్ (నాబార్డ్) ద్వారా వ్యవసాయోత్పత్తి, కిసాన్ క్రెడిట్ కార్డు, పాడిపరిశ్రమ పై, మైక్రో ఎంటర్ప్రైజెస్, కుటీర మరియు గ్రామీణ పరిశ్రమలు, కళలు మరియు చేతిపనుల అభివృద్ధి మరియు సాధికారత కోసం క్రెడిట్ లోన్లు అందిస్తుంది అనీ, అలాగే గ్రామీణ ప్రాంతాల్లో చేతిపనులు మరియు ఇతర అనుబంధ వాణిజ్య రంగాల ద్వారా రైతులకు ఇస్తున్న సబ్సిడీల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కెవికె శాస్త్రవేత్తలు సి. హెచ్.నరేష్, డి. ఆదర్శ్, టి. మాధురి, ఏ.నరేష్, ఆఫీస్ సిబ్బంది మరియు రైతులు, మల్లారెడ్డి వ్యవసాయ విద్యార్థులు మరియు గ్రామీణ యువత పాల్గొన్నారు.

# బీఎస్పీ కార్యకర్తకు ఆర్థిక సాయం..

**గరిడేపల్లి అక్షిత న్యూస్.**

గరిడేపల్లి మండలం లోని కల్మల్ చెరువు గ్రామానికి చెందిన గజగంటి హుస్సేన్,వయస్సు: 32 తన సొంత పని చేసుకుని తిరిగి తన స్వగృహానికి చేరుకుంటున్న మార్గమధ్యలో ఎదురుగా వస్తున్న వాహనం హుస్సేన్ బండికి తగలడం వలన తన చేయి ఫ్రాక్చర్ అఇ, తీవ్ర గాయాలు తగిలినాయి. ఈ విషయం తెలిసిన బహుజన సమాజ్ పార్టీ నాయకులు గరిడేపల్లి మండల అధ్యక్షులు అమరవరపు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబమైన హుస్సేన్ కు కావలసినటువంటి నిత్యవసర వస్తువులతో పాటు ,గృహ ఖర్చులు, హాస్పటల్ ఖర్చుల నిమిత్తము 15000 రూపాయలు ఆర్థిక సాయం చేయడం జరిగినది. ప్రతి విషయంలో బిఎస్పి కార్యకర్తలు నాయకులు మీకు అందుబాటులో ఉంటారని తనకు ధైర్యాన్ని ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో హుజూర్నగర్ నియోజకవర్గ అధ్యక్షులు జిలకర రామస్వామి, బివియఫ్ కన్వీనర్ ప్రేమ్ కుమార్, గరిడేపల్లి మండల ఉపాధ్యక్షులు బొజ్జ పవన్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.




# నూతన ఎస్వీ బిర్యాని సెంటర్ ప్రారంభించిన జి హెచ్ ఎంసి కార్పొరేటర్మొద్దు లచ్చిరెడ్డి

**వనస్థలిపురం, అక్షిత ప్రతినిధి**

శనివారం బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని వైదేహి నగర్ లో ఎస్వీ బిర్యాని నూతన రెస్టారెంట్ ను బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ జి హెచ్ ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ రెస్టారెంట్ ప్రారంభించిన యజమానులకు శుభాకాంక్షలు తెలపడం జరిగింది మరియు ప్రజలకు నాణ్యత మరియు రుచికరమైన ఆహారం అందించే విధంగా చూడాలని సూచనలను ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ అధ్యక్షులు కొంతం నవ కిషోర్ రెడ్డి, యజమాని ప్రసాద్, మరియు పార్టీ డివిజన్ ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

సంపాదకీయం...

# మూఢవిశ్వాసాలు అభివృద్ధికి ఆటంకం !



మతం–ఆధ్యాత్మికత–సైన్సుల పరిధులేమిటో తెలుసుకోవడానికి ఇక్కడ ఒక దృశ్యం చూపెడతాను–ఒక మత గురువు చిన్న గోచి గుడ్డ తప్ప మరేమీ లేకుండా అంటే దాదాపు నగంగా కూర్చుని భక్తులకు మతం–ఆధ్యాత్మికత–దైవభక్తి గూర్చి బోధిస్తున్నాడు. అయితే అతను కళ్ళజోడు పెట్టుకుని ఉన్నాడు. మరి అది ఎందుకూ? తన ఆత్మశక్తితో ఎదురుగా కూర్చుని ఉన్న భక్తజనాన్ని చూడొచ్చు కదా? ఇక్కడ మనం అర్థం చేసుకోవాల్సిందేమంటే–మత పిచ్చి అతని గుడ్డలిప్పదీసి నగంగా కూర్చోబెట్టింది. మతం అతణ్ణి అనాగరి కుణ్ణి చేసింది. ఇక కళ్ళజోడు అంటే సైన్సు–అతనికి చూపునిచ్చింది. మత పిచ్చితో గుడ్డివాడైన వాడు కూడా సైన్సుపై ఆధారపడక తప్పలేదు. ఎదురుగా ఉన్న మైకు, కళ్ళద్దాలు తీసేసి జనానికి ఏమైనా బోధించగలడా? ఆలోచించుకోవాలి! మతం గొప్పదా? విజ్ఞాన శాస్త్రం గొప్పదా అనేది అర్థం చేసుకునే వాడికి, విషయం చెప్పకుండానే అర్థమవుతుంది! దేవుడు ఉంటే పాలస్తీనా ఇజ్రాయిల్ మధ్య జరుగుతున్న రక్తపాతాన్ని, నరమేధాన్ని ఆపలేదు ఎందుకూ? తమ కుమారులు కొట్టుకుని చావడం దేవుడికి ఇష్టమా? యుద్ధం జరగడంలో గానీ శాంతి స్థాపనలో గానీ దేవుడి ప్రమేయం ఉండదని తెలుసుకోవాలి. దేవుడు లేడన్న సత్యాన్ని ప్రజలు తెలుసుకోలేనంత కాలం, తమ సమస్యలు తామే పరిష్కరించుకోవాలని తెలుసుకోలేనంత కాలం, 'మనుషుల్లో స్థాయీ భేదాలు లేవు, అందరిదీ ఒకే జాతి'– అని గ్రహించనంత కాలం–ప్రపంచంలో ఈ నరమేధం జరుగుతూనే ఉంటుంది. అందువల్ల మూఢనమ్మకాలను పాటించే వారిని, ప్రచారం చేసే వారిని ఆయా మతాల సంబంధీకులు నిర్దాక్షిణ్యంగా తమ తమ మతాల నుండి బహిష్కరించాలి. అప్పుడు గానీ మతాల మీద ప్రజలకు నమ్మకం కలగదు. అప్పుడే అవి నిజమైన మతాలు అవుతాయి. లేదా చిల్లర మతాలుగా మిగిలిపోతాయి. ఈ పని చేయాల్సింది మన భారతదేశ రాజ్యాంగ స్ఫూర్తిని నిలుపుకోవడానికే! మరి మతాలే అంధవిశ్వాసాల్ని వ్యాప్తి చేస్తుంటే ఏం చేయాలి? తప్పదు–మతాల్నే త్యజించాలి. ఇంతకీ మతాలెందుకు ఏర్పడ్డాయి? అవి ఎవరి కోసం పని చేస్తున్నాయో వాటి అంతరార్థం ఏమిటో చూడండి. పురుషుడు పురుషుడి కోసం ఏర్పాటు చేసుకున్నదే మతం. వేర్వేరు మతాల్లో స్త్రీ పురుషులకు ఉన్న విలువ ఏ పాటిదో చూడండి. క్రైస్తవం ప్రకారం పురుషుడికి ఉన్న విలువలో స్త్రీ విలువ అరవై శాతమే–అని లివిటికస్ 27–3–7 చెపుతోంది. ఇస్లాం ప్రకారం (4–24) అంతకు ముందే వివాహమైన స్త్రీలను పురుషులు పెళ్ళి చేసుకోరాదు. బానిసలైతేనో లేక యుద్ధంలో గెలుచుకున్న వారైతేనో చేసుకోవచ్చు. హిందూ మతం ప్రకారం (తిన్న–9/93) పురుషులు 24–30 ఏళ్ళ వయసులో 8–12 ఏళ్లున్న బాలికల్ని పెళ్లి చేసుకోవాలని మనుస్మృతి చెప్తోంది. జుడాయిజం (తల్‌మడ్) స్త్రీ–అనుభవిస్తూ ఆనందించాల్సిన ఒక తిత్తి (వస్తువు). జైనమతం లోని దిగంబర శాఖ ప్రకారం స్త్రీలు తమ తదుపరి జన్మలో పురుషుడిగా పుడితే గాని, నిర్వాణ స్థాయికి చేరుకోరు! మార్పులు చెందుతూ వచ్చిన ఒక బుద్ధ శాఖ ప్రకారం–పురుష భిక్షులకన్నా, స్త్రీ సన్యాసులకు నిబంధనలు ఎక్కువ! జీవితంలో విఫలమైన, పురుషులు–తర్వాతి జన్మలో స్త్రీలుగా పుడతారు. తమకు పనికొచ్చేది ఏది ఉన్నా వెంటనే దాన్ని తమ మతంలో విలీనం చేసుకోవడం బ్రాహ్మణిజానికి అలవాటు. ఇది శతాబ్దాలుగా జరుగుతూ ఉన్న విషయమే. బుద్ధుడి విగ్రహాలు మార్చి, హిందూ దేవతా విగ్రహాలుగా మార్చుకోవడం లోగడ చూశాం. ఇప్పుడు మరిన్ని కొత్త ప్రయత్నాలు జరుగుతున్నాయి. అంబేద్కర్ రెండో భార్య సవిత బ్రాహ్మణ మహిళ కావడం వల్ల, అంబేద్కర్ బ్రాహ్మణులకు ఇంటి అల్లుడు అని, ఆయనను మేము తగు రీతిలో గౌరవించుకుంటూనే ఉంటామని తిరుపతి బ్రాహ్మణ సంఘం నాయకులు రాఘవన్ అజరు కుమార్–ప్రమీలమ్మల ఆధ్వర్యంలో తిరుపతి పట్టణంలో తొలిసారి అంబేద్కర్ 127వ పుట్టిన రోజు వేడుకలు నిర్వహించారు. స్వార్థపరులైన కొందరు రాజకీయ నాయకులు అంబేద్కర్‌కు బ్రాహ్మణ సంఘాలకు మధ్య వివాదాలు సృష్టిస్తున్నారని–అన్నారు. అంబేద్కర్ పై చదువుల కోసం ఆనాడు ఓ బ్రాహ్మణుడు తన ఇంటిని అమ్మి ఆయన్ను విదేశాలకు పంపారనీ.. ఆ వ్యక్తిని అంబేద్కర్ గురువుగా భావించే వారనీ అన్నారు. నిజమే కావచ్చు– కానీ, వైదిక/హిందూ–మతవాదులు, మను వాదులు చేసిన దాష్టీకం గురించి అంబేద్కర్ ఎన్నో రచనలు చేశారు. ఎన్నో ప్రసంగాలు చేశారు. చివరకు ఆయన హిందూ మతాన్ని వదిలి, బౌద్ధం స్వీకరించారు. బుద్ధుణ్ణి హిందూ మతంలో కలుపుకున్నట్లు, దశావతారాల్లో ఒకడిగా చేసుకున్నట్లు–ముస్లిం అయిన సాయిబాబాను హిందూ దేవుడిగా ఆరాధిస్తున్నట్లు %--% రేపు అంబేద్కర్‌ను కూడా దేవుణ్ణి చేసే ప్రమాదం ఉంది. మనిషిని మనిషిగా ఉండనివ్వండి రా బాబూ–మీ స్వార్థ ప్రయోజనాల కోసం, మీ పొట్ట కూటి కోసం ఎందుకు మనుషుల్ని దేవుళ్లుగా చేస్తారూ? ఇక్కడ బ్రాహ్మణులను గురించి డా.బి.ఆర్.అంబేద్కర్ ఏమన్నారో చూద్దాం– "బ్రాహ్మణుడికి మతం వల్ల ఉపాధి లభిస్తుంది. కాబట్టి అతను మతం గురించే గొప్పగా మాట్లాడుతాడు. దళితులకు రాజ్యాంగం వల్ల ఉపాధి లభిస్తుంది కాబట్టి వాళ్లు రాజ్యాంగం గొప్పతనం గురించే మాట్లాడాలి. మతం గొప్పతనం గురించి కాదు–రాజ్యాంగాన్ని నమ్ముకుంటే నిన్ను చెప్రాసి నుంచి రాష్ట్రపతిని చేస్తుంది. ఒక వేళ దళితులు మతాన్ని నమ్ముకుంటే అది మళ్లీ వాళ్లను అంటరాని వాళ్లుగా– శూద్రులుగా, నిరక్షరాస్యులుగా, బానిసలుగా చేస్తుంది". మనువాదుల వల్ల, వారి కొమ్ముకాస్తున్న బహుజనుల వల్ల సమకాలీనంలో అనేక అనర్థాలు జరుగుతున్నాయి. మనిషి కేంద్రంగా, రాజ్యాంగం కేంద్రంగా నిర్ణయాలు, ఆచరణలూ ఉండి ఉంటే, దేశంలో పరిస్థితి మరో రకంగా ఉండి ఉండేది. స్వాతంత్ర్య సమరంలో ముందు నిలిచిన గాంధీజీయే, మతం విషయంలో మనువాదులను అనుసరించాడు. జస్టిస్ మార్కండేయ ఖట్జూ గాంధీజీ గురించి చెప్పిన మాటల్లో యదార్థమెంత ఉందో విశ్లేషించుకోవాలి. ఆయన "ఈశ్వర్ అల్లా తేరే నామ్'-అంటూ మత సామర స్యానికి పాటు పడ్డారే గానీ, మతాన్ని నిరసించలేదు. వైజ్ఞానిక అవగాహన గూర్చి మాట్లాడలేదు. ఆ పని, తర్వాత కాలంలో పండిట్ నెహ్రూ చేసుకుంటూ వచ్చారు. మతం–ఆధ్యాత్మికత–సైన్సుల పరిధులే మిటో తెలుసుకో వడానికి ఇక్కడ ఒక దృశ్యం చూపెడతాను-ఒక మత గురువు చిన్న గోచి గుడ్డ తప్ప మరేమీ లేకుండా అంటే దాదాపు నగంగా కూర్చుని భక్తులకు మతం–ఆధ్యాత్మికత–దైవభక్తి గూర్చి బోధిస్తున్నాడు.

# కేంద్ర ఖజానాకు 60,000 కోట్లు

## పీఎస్‌యూల నుంచి భారీ డివిడెండ్లు

**న్యూఢిల్లీ, :**

నిధులు లేక సతమతమవుతున్న కేంద్ర ప్రభుత్వానికి శుభవార్త ఇది. ఈ ఏడాది ప్రభుత్వ రంగ సంస్థలు (పీఎస్‌యూలు) కేంద్రానికి భారీ డివిడెండ్లను చెల్లిస్తాయని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. బడ్జెట్‌లో నిర్దేశించిన అంచనాల్ని మించి చెల్లింపు ఉంటుందని పేర్కొన్నాయి. ప్రస్తుత 2023–24 ఆర్థిక సంవత్సరంలో పీఎస్‌యూల నుంచి రూ.55,000 కోట్ల నుంచి రూ. 60,000 కోట్ల వరకూ డివిడెండ్లు వస్తాయని ఆ వర్గాలు వివరించాయి. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల ద్వారా రూ.43,000 కోట్ల డివిడెండ్ మొత్తాన్ని బడ్జెట్లో లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ లక్ష్యానికి మించి ఈ ఏడాది అదనంగా రూ.12,000–17,000 కోట్లు వస్తాయని అంచనా. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇప్పటికే పీఎస్‌యూల నుంచి రూ. 43,800 కోట్ల డివిడెండు మొత్తం కేంద్రానికి అందింది. పీఎస్‌యూల డిజిన్వెస్ట్‌మెంట్ ద్వారా వచ్చే నిధుల్లో భారీగా తగ్గనున్న నేపథ్యంలో ఆ లోటును డివిడెండ్లు పూడుస్తాయని భావిస్తున్నట్టు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి.

### డిజిన్వెస్ట్‌మెంట్ లక్ష్యంలో కోత

ఈ ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వ సంస్థల వాటాల విక్రయిం ద్వారా కేంద్రానికి ఒనగూడే మొత్తంలో భారీ కోత పడనుంది. డిజిన్వెస్ట్‌మెంట్‌తో రూ. 51,000 కోట్లు సమీకరించాలని బడ్జెట్లో నిర్దేశించుకోగా, 30,000 కోట్లు కూడా రావడం కష్టమని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. ఈ ఏడాది ఏప్రిల్ నుంచి ఇప్పటివరకూ వాటాల విక్రయంతో రూ.10,500 కోట్లు మాత్రమే కేంద్రం సమీకరించగలిగింది. ప్రస్తుతం 8 ప్రభుత్వరంగ సంస్థల్లో వాటాల విక్రయ ప్రతిపాదన వివిధ దశల్లో ఉన్నది. అవి..ఐడీబీఐ బ్యాంక్, బీఈఎంఎల్, షిప్పింగ్ కార్పొరేషన్, హెచ్‌ఎల్‌ఎల్ లైఫ్‌కేర్, ప్రాజెక్ట్స్ అండ్ డెవలప్‌మెంట్ ఇండియా, ఇండియన్ మెడిసిన్స్ ఫార్మాస్యూటికల్ కార్పొరేషన్, ఫెర్రో స్క్రాప్ నిగమ్‌లు. వీటి వాటా విక్రయానికి ఇంకా సమయం పడుతుందని అంచనా. మరో పీఎస్‌యూ కంటైనర్ కార్పొరేషన్‌కు ప్రభుత్వం ఇప్పటివరకూ ఆసక్తి వ్యక్తీకరణ బిడ్స్‌ను సైతం ఆహ్వానించలేదు. భారత్ పెట్రోలియం కార్పొరేషన్ డిజిన్వెస్ట్‌మెంట్ ప్రక్రియను పున: ప్రారంభించాలన్న ఉద్దేశ్యం కూడా ప్రభుత్వానికి లేదు. 2024–25లో రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్ (వైజాగ్ స్టీల్), ఎయిర్ ఇండియా అసెట్ హోల్డింగ్ లిమిటెడ్‌ల డిజిన్వెస్ట్‌మెంట్ జరగవచ్చుని అంచనా వేస్తున్నట్టు సంబంధిత వర్గాలు వివరించాయి.

# అదానీయే టాప్

## 97.6 బిలియన్ డాలర్ల సంపదతో దేశంలోనే అత్యంత ధనవంతుడిగా రికార్డు

## ఆసియాలోనూ అగ్రస్థానం

ముకేశ్ అంబానీని వెనక్కి నెట్టి మరోసారి అదానీ అగ్రస్థానాన్ని దక్కించుకున్నారు. బ్లూంబర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్ తాజా జాబితా ప్రకారం అదానీ సంపద 97.6 బిలియన్ డాలర్లుగా ఉన్నది. ముకేశ్ అంబానీ 97 బిలియన్ డాలర్లతో తర్వాతి స్థానంలో ఉన్నారు. దీంతో భారత్‌లోనేగాక, ఆసియా దేశాల్లోనూ అపర కుబేరుడు గౌతమ్ అదానీయేనని తేలింది.




## రెండో స్థానంలోకి ముకేశ్ అంబానీ

## బ్లూంబర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్ తాజా జాబితా

**న్యూఢిల్లీ,**

అదానీ గ్రూప్ సంస్థల అధినేత గౌతమ్ అదానీ మళ్లీ దేశంలోనే అత్యంత ధనవంతుడిగా అవతరించారు. ఏడాది క్రితం ఇదే నెలలో వచ్చిన హిండెన్‌బర్గ్ రిపోర్టుతో ఆవిరైపోయిన అదానీ సంపద.. తిరిగి పుంజుకున్నది. ఈ క్రమంలోనే ఇన్నాళ్లూ భారతీయ శ్రీమంతుడిగా కొనసాగిన రిలయన్స్ ఇండస్ట్రీస్ అధిపతి

### ప్రపంచ కుబేరుల్లో..

ప్రపంచ శ్రీమంతుల ర్యాంకుల్లో అదానీ 12వ స్థానంలో ఉన్నారు. ముకేశ్ 13వ స్థానంలో ఉన్నట్టు బ్లూంబర్గ్ తెలిపింది. గత నెల విడుదల చేసిన జాబితాలో అంబానీ 14వ స్థానంలో ఉంటే, అదానీ 15వ స్థానంలో ఉన్న విషయం తెలిసిందే. హిండెన్‌బర్గ్ కేసులో సెబీ దర్యాప్తును సుప్రీం కోర్టు సమర్థించిన నేపథ్యంలో అదానీ సంపద ఒక్కరోజులోనే 7.7 బిలియన్ డాలర్లు ఎగబాకడం గమనార్హం. ఇదే ముకేశ్‌ను దాటి అదానీని నెంబర్ 1ను చేసింది. ఇక ఈ ఏడాది మొదలు ఇప్పటిదాకా గౌతమ్ అదానీ సంపద 13.3 బిలియన్ డాలర్లు ఎగబాకింది. అదానీ గ్రూప్ సంస్థల షేర్లను కొనేందుకు మదుపరులు పోటీపడ్డారు. హిండెన్‌బర్గ్ నివేదికకు ముందు భారతీయ అపర కుబేరుడిగా అదానీ వెలుగొందిన సంగతి విదితమే. ఇక ఒకానొక దశలోనైతే అదానీ సంపద 150 బిలియన్ డాలర్లను తాకింది. ఈ సమయంలోనే టాప్–3 ప్రపంచ కుబేరుల్లో ఒకరిగా అదానీ రికార్డు సృష్టించారు. అయితే హిండెన్‌బర్గ్ చేసిన అవినీతి, అక్రమాల ఆరోపణలతో ఏకంగా 85 శాతం మార్కెట్ విలువను అదానీ గ్రూప్ కోల్పోవాల్సి వచ్చింది. ఫలితంగా అదానీ వ్యక్తిగత సంపద సైతం దారుణంగా పడిపోయింది.

### ఇతరుల్లో..

ఈ ఏడాది మొదలు ఇప్పటిదాకా ముకేశ్ అంబానీ సంపద 665 మిలియన్ డాలర్లు ఎగిసింది. అలాగే తాజా జాబితా టాప్–50లో ఉన్న భారతీయుల విషయానికొస్తే.. 34.6 బిలియన్ డాలర్ల సంపదతో షాపూర్ మిస్త్రీ 38వ స్థానంలో, 33 బిలియన్ డాలర్లతో శివ్ నాడార్ 44వ స్థానంలో ఉన్నారు. కాగా, అదానీ గ్రూప్ సంస్థల్లో అత్యంత ప్రధానమైన అదానీ ఎంటర్‌ప్రైజెస్ రెవెన్యూ గత ఆర్థిక సంవత్సరం (2022–23) 17 బిలియన్ డాలర్లు పెరిగినట్టు బ్లూంబర్గ్ తెలిపింది. దేశీయ స్టాక్ మార్కెట్లలో అదానీ గ్రూప్‌నకు చెందిన 9 సంస్థలు ట్రేడ్ అవుతున్నది తెలిసిందే.

# టాప్‌గేర్‌లో ఈవీ విక్రయాలు

## 2032 నాటికి సగటున 35 శాతం వృద్ధి

## 2.7 కోట్ల యూనిట్లకు చేరుకోవచ్చు: సర్వే

**ముంబై,**

దేశవ్యాప్తంగా ఎలక్ట్రిక్ వాహనాలు టాప్‌గేర్‌లో దూసుకుపోతున్నాయి. గరిష్ఠ స్థాయిలోనే ఇంధన ధరలు కొనసాగుతుండటంతో ఈవీల వైపు కొనుగోలు దారులు మొగ్గుచూపుతున్నారు. ఫలితంగా గత కొన్నేండ్లుగా దేశీయ రోడ్లపై టాప్‌గేర్‌లో దూసుకుపోయిన పెట్రోల్, డీజిల్ వాహనాల స్థానంలో ఈవీలు రాజ్యమేలుతున్నాయి. ఇప్పటికే పలుచోట్ల అత్యధికంగా ఈవీలు తిరుగుతున్నాయి. వచ్చే పదేండ్లకాలంలో సగటున 35 శాతం వృద్ధితో ఈవీల విక్రయాలు 2.72 కోట్లకు చేరుకోనున్నట్లు ఓ సర్వే అంచనావేస్తున్నది. 'ఇండియన్ ఎలక్ట్రిక్ వాహన మార్కెట్ ఓవర్‌వ్యూ 2023' పేరుతో విడుదల చేసిన నివేదికలో కస్టమైజ్డ్ ఎనర్జీ సొల్యూషన్స్ పేర్కొంది. 2023లో దేశీయంగా 17 లక్షల వాహనాలు అమ్ముడయ్యాయి.

### ఈవీల కోసం ప్రత్యేక స్కీం

ఈవీలను ప్రోత్సహించడానికి కేంద్ర ప్రభుత్వం ఫేమ్ స్కీంలను అందుబాటులోకి తీసుకొచ్చింది. తొలి విడత విడుదల చేసిన ఫేమ్–1 స్కీం కింద కొనుగోలు చేసే వాహనాలపై భారీగా రాయితీ ఇచ్చిన విషయం తెలిసిందే. రెండో విడత కూడా రాయితీల్లో కోత విధించినప్పటికీ అమ్మకాలు మాత్రం దూసుకుపోయాయి. గత కొన్నేండ్లుగా సరాసరిగా రెండంకెల వృద్ధిని నమోదు చేసుకుంటున్నాయని, ఇదే క్రమంలో 2032 నాటికి 35 శాతం వృద్ధితో 2.72 కోట్ల విక్రయాలు జరగనున్నాయని నివేదిక అంచనావేస్తున్నది. ఈవీలను ప్రోత్సహించడానికి కేంద్ర ప్రభుత్వం ఇప్పటి వరకు 1.2 బిలియన్ డాలర్లను సబ్సిడీల రూపంలో అందచేసింది. అలాగే 3.5 బిలియన్ డాలర్లతో ప్రొడక్షన్–లింక్డ్ ఇన్సెంటీవ్(పీఎల్ఐ) స్కీంను కూడా తీసుకొచ్చింది. ఈవీలను తయారు చేస్తున్న ఆటోమొబైల్ సంస్థలు, విడిభాగాలు తీర్చిదిద్దుతున్న సంస్థలకు ఆర్థిక సహాయం అందించేందుకోసం ఈ స్కీంను అందుబాటులో తీసుకొచ్చింది.

### రాష్ట్ర ప్రభుత్వాలు సైతం..

కాలుష్యాన్ని నియంత్రించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నడుంబిగించాయి. ఇప్పటికే పలు చర్యలు తీసుకుంటున్న ప్రభుత్వాలను ఈవీలను ప్రోత్సహించడానికి ప్రత్యేక పాలసీలను సైతం అందుబాటులోకి తీసుకొచ్చాయి కూడా. తెలంగాణతోపాటు తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, ఉత్తర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వాలు ఒక అడుగుముందుకేసి రాయితీలు కూడా అందిస్తున్నాయి. 'ఈవీలను ప్రోత్సహించడానికి పాలసీలు, ఆర్థిక రాయితీలతో అమ్మకాలు విరివిగా పెరిగాయి. ప్రత్యేకంగా మౌలిక సదుపాయాలు కల్పించడం, ముఖ్యంగా చార్జింగ్ కోసం పెద్ద ఎత్తున ఖర్చు చేస్తుండటం విక్రయాలకు దన్నుగా నిలువనున్నాయి.

### టాటా నుంచి 5 ఈవీలు

దేశవ్యాప్తంగా ఈవీలకు పెరుగుతున్న డిమాండ్ నేపథ్యంలో టాటా గ్రూపునకు చెందిన టాటా ప్యాసింజర్ ఎలక్ట్రిక్ మొబిలిటీ మరిన్ని వాహనాలను విడుదల చేయడానికి సిద్ధమైంది. వచ్చే ఏడాదిన్నరలోగా ఐదు నూతన ఉత్పత్తులను విడుదల చేయబోతున్నట్లు ప్రకటించింది. తన తొలి ఈవీ ఎస్‌యూవీ పంచ్ 'యాక్టి–ఈవీ' రూ.21 వేలు చెల్లించి ముందస్తు బుకింగ్‌లను సంస్థ శుక్రవారం ప్రారంభించింది. ఈ సందర్భంగా కంపెనీ చీఫ్ ప్రొడక్ట్స్ అధికారి ఆనంద్ కులకర్ణి మాట్లాడుతూ..ప్రతి మూడు నెలలకొక వాహనం చొప్పున వచ్చే ఏడాదిన్నరలోగా ఐదు నయా ఎలక్ట్రిక్ కార్లను దేశీయ మార్కెట్‌కు పరిచయం చేయాలనుకుంటున్నట్లు చెప్పారు. 300 కిలోమీటర్ల నుంచి 600 కిలోమీటర్ల రేంజ్‌లో వీటిని రూపొందిస్తున్నట్లు తెలిపారు. ఈ ప్యూర్ ఈవీ ప్లాట్‌ఫామ్‌లో 7.2 కిలోవాట్ల నుంచి 11 కిలోవాట్ల చార్జర్లు కలిగిన మాడళ్లను తయారు చేస్తున్నది.

# పంట క్షేత్రాలే ప్రయోగశాలలు..

రైతులకు మేలు చేసేందుకు

వ్యవసాయ శాఖ కసరత్తు

పెట్టుబడి తగ్గించే విధానాలపై దృష్టి

అధిక దిగుబడే లక్ష్యంగా సలహాలు, సూచనలు

ప్రణాళిక సిద్ధం చేసిన అధికారులు

వ్యవసాయంలో రైతాంగానికి సాగు ఖర్చులు ఏటేటా పెరుగుతున్నాయి. కూలీల ఖర్చుతో పాటు ఎరువుల వాడకం పెరగడం కారణంగా ఇబ్బందులు ఎదురవుతున్నాయి. దీంతో వీటిని తగ్గించేందుకు వ్యవసాయ శాఖ యంత్రాంగం ప్రణాళిక సిద్ధం చేసింది. పెట్టుబడి ఖర్చులు తగ్గించడంతో పాటు అధిక దిగుబడి సాధించడమే లక్ష్యంగా సూచనలు, సలహాలు అందిస్తున్నది. ఇందులో భాగంగా ముందుగా 684 ఎకరాల్లో వెదజల్లే పద్ధతిలో వరి పంట వేయనుండగా, 1874 ఎకరాల్లో పచ్చి రొట్ట ఎరువును వినియోగించడం ద్వారా ప్రయోగాత్మక ఫలితాలు రాబట్టే ప్రయత్నం చేస్తున్నది.

వ్యవసాయంలో ఏటా పెట్టుబడి ఖర్చులు పెరిగిపోతూనే ఉన్నాయి. ఎరువులు, విత్తనాల ధరతోపాటు కూలీల ఖర్చులు, యంత్ర వినియోగపు ఖర్చులు ఏటా పెరుగుతున్నాయి. ఏటా సుమారుగా రూ. 5 వేల నుంచి రూ. 10 వేల వరకు ఖ ర్చు పెరుగుతున్నది. దీనికితోడుగా అతివృష్టి లేక అనావృష్టి పంటలపై తీవ్ర ప్రభావం చూపుతున్నది. ఇలాంటి పరిస్థితుల నుంచి రైతులను బయటపడేసేందుకు వ్యవసాయ అధికారులు దృష్టి పెట్టారు. పెట్టుబడులు తగ్గించే విధానాలు రైతులకు నేర్పించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు.

## వరి విత్తనాలు వెదజల్లే పద్ధతిలో సాగు..

జిల్లాలో పత్తి తర్వాత అత్యధికంగా సాగయ్యేది వరి పంట. ఈ యాసంగిలో కూడా దాదాపు 37 వేల ఎకరాల్లో వరి సాగు చేస్తున్నారు. దీంతో ఎకరాకు రూ. 25 వేల నుంచి రూ. 35 వేల వరకు ఖర్చు చేస్తున్నారు. కొత్త విధానాలతో ఎకరాకు రూ. 5వేల నుంచి రూ. 10 వేల వరకు ఖర్చు తగ్గించుకోవడంతో పాటు పంట కాలాన్ని కూడా 15 రోజుల ముందుగానే తీసుకునే వీలుంటుంది. వరి సాగులో పొలాన్ని సిద్ధం చేసి, నారుమళ్లు పెంచి నాట్లు వేసే పద్ధతిలో రైతులు తమ పెట్టుబడులతోపాటు శ్రమను కూడా పెంచుకుంటున్నారు.నారు పెంచి, నాట్లు వేసేందుకు కూలీలను అధికంగా వినియోగించుకోవాల్సి వస్తోంది. దీంతో 15 నుంచి 20 శాతం విత్తనాలు కూడా వృథా అయ్యే అవకాశం ఉంటుంది. నాట్లు వేసే పద్ధతిలో 10 నుంచి 15 రోజుల సమయం కూడా వృథా అవుతున్నది. దీంతో విత్తనాలు చల్లే పద్ధతిలో వరి సాగు చేస్తే కూలీల ఖర్చు తగ్గడంతోపాటు, విత్తనాల వృథా, సమయం అదనంగా వెచ్చించాల్సిన అవసరం ఉండదు. జిల్లాలో 389 మందికి చెందిన వ్యవసాయ క్షేత్రాల్లో 684 ఎకరాల్లో విత్తనాలు వెదజల్లి వరి సాగుచేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు.

## జీవన, పచ్చి రొట్ట ఎరువులు వినియోగించేలా



%రైతులు అధిక దిగుబడులపై ఆశతో రసాయన ఎరువులను విపరీతంగా వినియోగిస్తున్నారు. దీని ద్వారా ఖర్చులు అధికం కావడమే తప్పా, అధిక ఎరువుల వినియోగంతో పంటలకు ఎలాంటి ఉపయోగం కలగడం లేదు. రైతులు రసాయన ఎరువులకు బదులుగా జీవన ఎరువులు, పచ్చి రొట్ట ఎరువులను వినియోగించే విధంగా అధికారులు ప్రోత్సహించేందుకు ప్రణాళికలు తయారు చేశారు. రసాయన ఎరువుల రూపంలో నేలలో వేస్తున్న భాస్వరం కరుగకపోవటంతో పంటలకు ఉపయోగపడడం లేదు.ఈ భాస్వరం జీవన ఎరువులైన పశువుల ఎరువులతో కలిపి వాడడం వలన భాస్వరం కరిగి పంటలకు అందేవిధంగా తయారువుతుంది. ఈ విధానాన్ని రైతులకు వివరించేందుకు అధికారులు ప్రయోగాత్మకంగా ఈ పద్ధతిని అమలు చేసేందుకు ప్రణాళికలు తయారు చేశారు. ఇవే కాకుండా 849 రైతులకు చెందిన 1874 ఎకరాల్లో పచ్చిరొట్ట ఎరువుల ద్వారా వ్యవసాయాన్ని చేసేలా ప్రణాళికలు తయారు చేశారు. వచ్చే యాసంగి, వర్షాకాలపు పంటలలో ఈ విధానాలను అమలు చేయనున్నారు.

# ఎడమ కాల్వకు ఈసారి నీళ్లు లేనట్టే..

యాసంగి వరి సాగుకు నీటి విడుదల కష్టం

అడుగంటిన నాగార్జునసాగర్ జలాశయం

నల్లగొండ ఉమ్మడి జిల్లాలో

75వేల ఎకరాల్లో మాత్రమే రైతులు వరి సాగుకు సిద్ధమవుతుండగా.. నీటి ఆధారం లేని 3.19లక్షల ఎకరాలు పడావు పడనున్నాయి.

కృష్ణా బేసిన్‌లో ఈ ఏడాది వర్షాలు అతి తక్కువగా కురువడంతో తెలంగాణ, ఆంధ్రా పరిధిలో జూరాల, శ్రీశైలం, నాగార్జునసాగర్ ప్రాజెక్టులకు నీరు స్వల్పంగా చేరింది. దాంతో ప్రాజెక్టుల్లో సరిపడా నీరు లేకపోవడంతో సాగునీటి ప్రాజెక్టు అయిన నాగార్జునసాగర్ కింద ఎడమ కాల్వకు నీరు ఇచ్చే పరిస్థితి లేకుండా పోయింది. ఉన్న నీటిని తాగునీటి అవసరాలకు మాత్రమే వినియోగించే అవకాశం ఉంది.

## బీళ్లుగా మారనున్న 3.19 లక్షల ఎకరాలు

నాగార్జునసాగర్ ఆయకట్టు పరిధిలో పదేండ్ల తరువాత రైతుల భూములు సుమారు 3.19 లక్షల ఎకరాలు బీళ్లుగా మారనున్నాయి. యాసంగి సీజన్‌లో కేవలం నీటి ఆధారంగానే మెట్ట పంటలైన వేరుశనగ, కంది, పెసర, మినుము వంటి పంటలు పండిస్తారు. సాగర్ ఆయకట్టులో ఈ పంటలు పండించేందుకు రైతులకు నీటి వసతి లేకపోవడంతో ఆయకట్టు పూర్తిగా బీళ్లుగా మారే పరిస్థితి ఉంది.



## 3,94,262 ఎకరాల ఆయకట్టు

బోర్లు, బావులను నమ్ముకుంటున్న రైతులు

కృష్ణా బేసిన్‌లో ఈ ఏడాది సరైన వర్షాల్లేకపోవడం రైతుల పాలిట శాపంగా మారింది. నాగార్జునసాగర్ జలాశయం ప్రస్తుతం ఉన్న నీళ్లు తాగునీటి అవసరాలకు మాత్రమే సరిపోనుండడంతో ఎడమ కాల్వ ఆయకట్టుకు యాసంగికి నీళ్లిచ్చే పరిస్థితి లేకుండా పోయిందని అధికార యంత్రాంగం చెప్తున్నది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి మట్టం 590 అడుగులు కాగా, ప్రస్తుతం 522.30 అడుగుల మేర మాత్రమే నీరుంది. దాంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధిలో ఎడమ కాల్వ మేజర్ల కింద 3,03,350 ఎకరాలు, 41 లిఫ్టుల కింద 90,912.. మొత్తం 3,94,262 ఎకరాల ఆయకట్టు ఉన్నది. కాగా.. నల్లగొండ, సూర్యాపేట జిల్లాల పరిధిలో ఈ సీజన్‌లో బోరు, బావులే ఆధారం కానున్నాయి. అలా సుమారు

ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధిలో మేజర్ల కింద 3,03,350 ఎకరాల ఆయకట్టు ఉండగా.. 41 ఎత్తిపోతల పథకాల కింద 90,912 ఎకరాలు ఉన్నది.మొత్తం 3,94,265 ఎకరాలకు సాగునీరు అందేది. రెండు తెలుగు రాష్ట్రాల అవసరాల మేరకు 505 అడుగుల వరకు నీటిని వినియోగించుకునేందుకు ఒప్పందం జరిగింది. ఈ నేపథ్యంలో 510 అడుగుల కంటే నీటి మట్టం తగ్గితే హైదరాబాద్ ప్రజల కోసం అందించే తాగునీటిపై ప్రభావం చూపే పరిస్థితి ఉంటుంది. ఈ ఏడాది తీవ్ర వర్షాభావ పరిస్థితుల కారణంగా కృష్ణా బేసిన్‌లో వర్షాలు తక్కువగా పడడంతో తెలుగు రాష్ట్రా పరిధిలోని ప్రాజెక్టులకు సుమారు 150 టీఎంసీల నీరు మాత్రమే ఇన్‌ఫ్లో వచ్చింది. భారీ ఇన్‌ఫ్లో ఉంటేనే రెండు తెలుగు రాష్ట్రాల సాగు, తాగునీటి అవసరాలు తీరుతాయి. ఆశించిన స్థాయిలో ఇన్‌ఫ్లో లేకపోవడంతో సాగునీటి అవసరాలను పక్కకు పెట్టారు. ఈ క్రమంలోనే సాగర్ ఎడమ కాల్వ కింద సాగునీటిని విడుదల చేయలేదు. యాసంగి వరిసాగుకు కూడా నీటి విడుదల పరిస్థితి లేకుండాపోయింది.

## సుమారు 75 వేల ఎకరాల్లో బోరుబావుల కింద వరి సాగు

నాగార్జునసాగర్ ఎడమ కాల్వ ఆయకట్టు పరిధిలో నల్లగొండ, సూర్యాపేట జిల్లాల పరిధిలో బోర్లు, ఊట బావుల ద్వారా రైతులు సుమారు 75 వేల ఎకరాల్లో యాసంగి వరి సాగు చేస్తున్నారు అందుబాటులో ఉన్న నీటి వనరు ఆధారంగా స్వల్పకాలిక వరి వంగడాలను నాటు వేస్తున్నారు. ఆయకట్టుకు మూడు నెలలపాటు సరిపడా విద్యుత్ అందితేనే వరిసాగు గట్టెక్కనుంది.

ఆయకట్టులో కేవలం నీటి వసతి ఉన్న 75 వేల ఎకరాల్లో మాత్రమే వరిసాగు చేస్తున్నారు. 3.19 లక్షల ఎకరాల్లో నీటి వసతి లేకపోవడం వల్ల మెట్టపంటలు కానీ, వరి కానీ సేద్యం చేసే పరిస్థితి లేకుండా పోయింది.

## వరి బదులు మెట్ట పంటలే మేలు..

ఆయకట్టు పరిధిలో రైతులు ఎక్కువగా వరిసాగు వైపు దృష్టి సారిస్తున్నారని, మెట్ట పంటలు సాగు చేస్తేనే ఎక్కువ మొత్తంలో భూమిలో పంటలు సాగు చేయవచ్చని వ్యవసాయాధికారులు సూచిస్తున్నారు. కాగా, సాగర్ ఆయకట్టు పరిధిలో వరి మినహా ఇతర పంటలేవీ ఆశించిన స్థాయిలో గతంలో దిగుబడి రాకపోవడంతో నీటి వసతి ఉన్న రైతులు వరి సాగు వైపు దృష్టి సారిస్తున్నారు.నాగార్జునసాగర్ ఆయకట్టు వివరాలు ఉమ్మడి జిల్లా ఆయకట్టు %--% 3,03,353 ఎకరాలు 41 ఎత్తిపోతల ఆయకట్టు- 90,912 ఎకరాలు మొత్తం %--% 3,94,265 ఎకరాలు

## సాగర్ నీటిమట్టం 522.30 అడుగులు

నందికొండ : నాగార్జునసాగర్ రిజర్వాయర్ పూర్తి నీటి సామర్థ్యం 590(312.50 టీఎంసీలు) అడుగులకు గానూ గురువారం నాటికి 522.30 అడుగులకు చేరుకొని 153.5035 టీఎంసీల నీరు నిల్వ ఉంది. రిజర్వాయర్ నుంచి ఎస్ఎల్‌బీసీ ద్వారా 1,350 క్యూసెక్కుల నీరు విడుదల అవుతుంది. నాగార్జునసాగర్ రిజర్వాయర్‌కు ఇన్‌ఫ్లో లేదు.

# నాట్లకు స్వస్తి.. నూతన విధానంతో పెట్టుబడి తక్కువ, దిగుబడి ఎక్కువ

ఇబ్రహీంపట్నంరూరల్,

వర్షాలు సమృద్ధిగా కురిసి.. భూగర్భజలాలు పెరిగిపోవడంతో బోరు బావుల ద్వారా వ్యవసాయానికి పుష్కలంగా నీరు అందుతున్నది. ఈ పరిస్థితిలో రైతులు ఎక్కువ శాతం వరిసాగు పైనే దృష్టి సారించారు. రైతులంతా ఒకేసారి నారు పోసుకోవడంతో ఒకేసారి నారు ఎదిగి నాటు వేతకు వస్తుంది. ఈ సమయంలో రైతులు.. కూలీల కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. దీన్ని అదునుగా తీసుకుంటున్న కూలీలు.. తమ కూలీ రేట్లను ఇష్టానుసారంగా పెంచేస్తున్నారు.దీనికి తోడు రోజురోజుకూ నాట్లు వేసే కూలీల సంఖ్య కూడా తగ్గుతుంది. రైతులు కూలీ రేట్లతో పాటు కూలీల కొరతతో ఇబ్బందులు పడకూడదన్న సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం నూతన విధానానికి శ్రీకారం చుడుతున్నది. వరి సాగులో నాట్లు వేసే పద్ధతికి స్వస్తి పలుకుతూ.. వెదజల్లే విధానంపై రైతులు దృష్టి సారించేలా అవగాహన కల్పిస్తున్నారు.అనేక రకాల నాటు వేసే మిషన్లు వచ్చినప్పటికీ ఆశించిన ఫలితాలు రాకపోవడంతో రైతులు వాటి వైపు మొగ్గు చూపడంలేదు. పురాతన కాలం నాటి వెదజల్లే పద్ధతి అనుకూ లంగా ఉండటంతో ప్రస్తుతం రైతులు ఇదే విధానాన్ని అనురిస్తున్నారు. గత రెండేండ్లుగా ఈ పద్ధతి వెలుగులోకి వస్తుండటంతో జిల్లావ్యాప్తంగా చాలా మంది రైతులు ఈ విధానంపై మొగ్గు చూపుతున్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం లో ఈ వెదజల్లే పద్ధతిలో సాగు విధానం బాగా పెరిగింది.

## ఖర్చు తక్కువ.. దిగుబడి ఎక్కువ..

సాధారణంగా ఎకరా పొలం నాటు వేయాలంటే కూలీలు రూ.3500 నుంచి రూ.4000 వరకు తీసుకుంటారు. వెదజల్లితే ఎకరాకు కేవలం రూ.400 నుంచి రూ.500 ఖర్చు మాత్రమే అవుతుంది. అదీ వెదజల్లే వారికి ఇచ్చే కూలీ. స్వయంగా జల్లుకుంటే ఆ ఖర్చు కూడా ఉండదు. దిగుబడులు ఎకరాకు 35 నుంచి 45 బస్తాల వరకు వస్తున్నాయి. ముందుగా జిల్లావ్యాప్తంగా వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో రైతులకు ప్రత్యేక అవగాహన కల్పించి ప్రతి క్లస్టర్‌లో 50 ఎకరాల చొప్పున వెదజల్లే పద్ధతిలో సాగు చేయించారు.ఇబ్రహీంపట్నం మండలం పోల్కంపల్లి గ్రామంలో రైతు రఘువీరారెడ్డి వెదజల్లే పద్ధతిలో సుమారు రెండెకరాల్లో వరి సాగు చేయడం వల్ల మంచి దిగుబడి రావడంతో వ్యవసాయాధికారులు పలువురు రైతులను ఫీల్డ్ విజిటింగ్‌కు తీసుకెళ్లి అవగాహన కల్పించారు. ఈ విధానం ఇబ్రహీంపట్నం ప్రాంతంలో అమలు చేసేందుకు పలువురు రైతులు ఈ యాసంగి సీజన్‌లో ముందుకు వచ్చి వెదజల్లే పద్ధతిపై దృష్టి సారిస్తున్నారు.

## వెదజల్లే విధానంతో అధిక దిగుబడి

వెదజల్లడం రైతుకు చాలా తేలికైన పని. ఎటువంటి సాంకేతిక పరిజ్ఞానం అవసరం లేకుండానే వరి విత్తనాలను జల్లుకోవచ్చు. అన్ని విధానాల్లోకెల్లా ఇదే ఉత్తమమైన విధానం. మంచి అనుభవం ఉన్న వ్యక్తితో జల్లిస్తే మడిలో సమానంగా వరి విత్తనాలు పడి ఎక్కువ పిలకలు పెడుతుంది. వెదజల్లిన దగ్గరి నుంచి ఎరువులు, మందులు కావల్సిన మోతాదులో సరైన సమయంలో అందిస్తే ఆశించిన దిగుబడి వస్తుంది. మా క్లస్టర్ పరిధిలో గతంలో పది మంది రైతులతో వెదజల్లే విధానం సాగు చేయించాను. ఈసారి కూడా మరింతమందికి అవగాహన కల్పించి వెదజల్లే విధానం వైపు రైతుల దృష్టి మరలించేందుకు కృషిచేస్తున్నాం.

# అనాథల గోస తీరేనా?

## ప్రపంచ యుద్ధ అనాథల దినోత్సవం

యుద్ధంలో గెలుపోటములు ఉండవు. ఇరుపక్షాలు భారీగా నష్టపోతాయి. యుద్ధానంతర పరిణామాలను ఊహించలేం. సైనికులతో పాటు ఇరుపక్షాలకు చెందిన వేల మంది అమాయకులు మరణిస్తారు. తాజాగా జరుగుతున్న రష్యా-ఉక్రెయిన్, ఇజ్రాయెల్-హమాస్ పోరులో ఇప్పటికే వేల మంది అసువులుబాశారు. ఎందరో చిన్నారులు అనాథలుగా మారారు. ఒక్క ఇజ్రాయెల్-హమాస్ పోరులోనే 22 వేల మందికిపైగా మృతిచెందారు. మరి వారి పిల్లల పరిస్థితేంటి?యూనిసెఫ్ ప్రకారం.. యుద్ధాలు, వ్యాధులు, పేదరికం, కరువు, ప్రకృతి విపత్తులు తదితర కారణాల వల్ల తమ తల్లిదండ్రులను కోల్పోయిన 18 ఏండ్లలోపు పిల్లలను అనాథలుగా పరిగణిస్తారు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా 15.3 కోట్ల మంది అనాథలు ఉన్నట్టు గణాంకాలు చెప్తున్నాయి. యుద్ధాల కారణంగా అనాథలుగా మారుతున్న చిన్నారుల సంక్షేమం కోసం ఏటా జనవరి 6న ప్రపంచ యుద్ధ అనాథల దినోత్సవాన్ని జరుపుకొంటున్నాం. ఫ్రాన్స్‌కు చెందిన ఎస్ఓఎస్ ఎన్‌ఫాంట్స్ ఎన్ డిట్రెసెస్ సంస్థ దీన్ని ప్రతిపాదించింది.



యుద్ధాల కారణంగా అనాథలుగా మారుతున్న చిన్నారుల గురించి రెండో ప్రపంచ యుద్ధానంతరం అంతర్జాతీయంగా చర్చ మొదలైంది. రెండో ప్రపంచ యుద్ధం వల్ల ఒక్క పోలెండ్‌లోనే 3 లక్షల మంది, యుగోస్లేవియాలో 2 లక్షల మంది అనాథలయ్యారు. ఇజ్రాయెల్ హమాస్ పోరులో 9 వేలమందికిపైగా చిన్నారులు మరణించడం బాధాకరం. ఇంకా ఎన్ని ప్రాణాలు గాల్లో కలవాలో? ఈ యుద్ధం ఆగేదెన్నడో? ఈ మారణహోమాన్ని నివారించేందుకు అన్ని దేశాలు ముందుకు రావాల్సిన అవసరం ఉన్నది. అనాథల సంక్షేమం కోసం అంతర్జాతీయ, స్వచ్ఛంద సంస్థలు, ప్రపంచ దేశాలు చర్యలు చేపట్టాలి. లేకపోతే ఇటువంటి అనాథలే భవిష్యత్తులో సంఘ విద్రోహ శక్తులుగా మారతారు. 'కుటుంబం లేని పిల్లలు ప్రపంచంలోనే అత్యంత హాని కలిగించే వ్యక్తులు' అని రచయిత బ్రూక్ రాండోల్ఫ్ గతంలో హెచ్చరించిన విషయం విదితమే. ఆధిపత్యం, మతోన్మాదం, జాతి, లింగ, భాషా, ప్రాంతం తదితర కారణాల వల్ల దేశాల మధ్య ఘర్షణలు జరుగుతూనే ఉన్నాయి. వాటి వల్ల అనేకమంది అనాథలుగా మారుతూనే ఉన్నారు. పైన పేర్కొన్నట్టు.. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా 15.3 కోట్ల మంది అనాథలున్నారు. వీరిలో అత్యధికంగా ఆసియాలో 7.1 కోట్లు, ఆఫ్రికాలో 5.9 కోట్లు, లాటిన్ అమెరికా, కరీబియన్ దీవుల్లో కలిపి 90 లక్షల మంది అనాథలున్నట్టు గణాంకాలు చెప్తున్నాయి.పేదరికం, ఉపాధి లేకపోవడం, నిరక్షరాస్యత, కుల, మత, ప్రాంతీయ, లింగ అసమానతల కారణంగా మన దేశంలోనూ లక్షల మంది అనాథలవుతున్నారు. ప్రస్తుతం భారత్‌లో సుమారు 3 కోట్ల మంది అనాథలున్నట్టు తెలుస్తున్నది. వీరిలో ఎక్కువ మంది అక్రమ రవాణాకు గురవుతున్నారు. కొందరు భిక్షాటన చేస్తుండగా.. మరికొందరు దొంగలుగా మారుతున్నారు. విద్య అందకపోవడం, అనారోగ్యం, పోషకాహార లోపం, వసతుల్లేకపోవటం వంటి సమస్యలతో వారు బాధపడుతున్నారు.అనాథల సంక్షేమం కోసం ప్రతి దేశం పాటుపడాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. వారిని ప్రయోజకులుగా తీర్చిదిద్దాలి. ఆర్థిక, సామాజిక అసమానతలను రూపుమాపాలి. విద్య అందరికీ అందేలా చూడాలి. మహనీయుల ఆశయాలకు అనుగుణంగా ప్రపంచ దేశాలు పాలన సాగించి, అనాథలను మంచి పౌరులుగా తీర్చిదిద్దినప్పుడే ప్రపంచ యుద్ధ అనాథల దినోత్సవానికి అర్థం, పరమార్థం ఉంటుంది.

# స్విచ్, సాకెట్లకూ బీఐఎస్ తప్పనిసరి

న్యూఢిల్లీ,

స్విచ్‌లు, సాకెట్లు, కేబుల్స్ తదితర ఎలక్ట్రికల్ యాక్ససరీస్‌కూ నాణ్యతను తప్పనిసరిచేస్తూ కేంద్ర ప్రభుత్వం నిబంధనల్ని విడుదల చేసింది. విదేశాల నుంచి దిగుమతవుతున్న నాసిరకం ఉత్పత్తులను అడ్డుకోవడం, దేశీయంగా ఉత్పత్తిని పెంచుకోవడమే లక్ష్యంగా ఈ క్వాలిటీ నియమావళిని తీసుకురాగా.. ఈ మేరకు ఈ నెల 1నే పారిశ్రామిక, అంతర్గత వాణిజ్య ప్రోత్సాహక శాఖ (డీపీఐఐటీ) ఎలక్ట్రికల్ యాక్ససరీస్ (క్వాలిటీ కంట్రోల్) ఆర్డర్ 2023ని జారీ చేసింది. జూలై 1 నుంచి ఈ ఆదేశాలు అమల్లోకి రానుండగా, వీటి ప్రకారం బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (బీఐఎస్) మార్క్ లేని వస్తూత్పత్తులను తయారు చేసినా, అమ్మినా, దిగుమతి చేసుకున్నా, నిల్వ చేసుకున్నా నేరంగా పరిగణించనున్నారు.

ఎంఎస్ఎంఈల కోసం..

దేశంలోని సూక్ష్మ, చిన్న, మధ్యతరహా సంస్థ (ఎంఎస్ఎంఈ)లకు ఈ నిబంధనల నుంచి కేంద్రం కొంత సడలింపునిచ్చింది. నిబంధనల అమలుకు ఎస్ఎంఈలకు అదనంగా 9 నెలలు, సూక్ష్మ సంస్థలకు ఏడాది సమయం ఇస్తున్నామని ఈ సందర్భంగా డీపీఐఐటీ తెలిపింది. దీని ప్రకారం వచ్చే ఏడాది ఏప్రిల్ 1 నుంచి ఎస్ఎంఈలు, జూలై 1 నుంచి సూక్ష్మ సంస్థలు నిబంధనల్ని తప్పనిసరిగా అనుసరించాలి. ఆయా సంస్థల రక్షణార్థమే ఈ నిర్ణయం తీసుకున్నామని, ఈలోగా ఎంఎస్ఎంఈలు తమ తయారీ వ్యవస్థల్ని అప్‌డేట్ చేసుకోవాలన్నది. ఆపై బీఐఎస్ మార్క్‌తోనే ఉత్పత్తి చేయాలని స్పష్టం చేసింది.

కఠిన శిక్షలు

బీఐఎస్ చట్టం నిబంధనల్ని తొలిసారి ఉల్లంఘించినట్టు గుర్తిస్తే.. రెండేండ్ల వరకు జైలుశిక్ష, కనీసం రూ.2 లక్షల జరిమానా ఉంటుంది. రెండోసారి ఇదే నేరానికి పాల్పడినట్టు రుజువైతే.. జైలుశిక్షతోపాటు కనీసం రూ.5 లక్షల జరిమానా వేస్తారు. అలాగే గరిష్ఠంగా నిబంధనల్ని మీరి తయారు చేసిన వస్తూత్పత్తుల విలువకు 10 రెట్లు ఫైన్ వసూలు చేస్తారు. ఇప్పటికే స్మార్ట్ మీటర్లు, వెల్డింగ్ రాడ్లు, ఎలక్ట్రోడ్స్, కుక్‌వేర్, సీలింగ్ ఫ్యాన్లు, వంట గ్యాస్ స్టౌవ్‌ల వంటి వాటికి ఈ నిబంధనల్ని తప్పనిసరి చేసిన సంగతి విదితమే.

# వరి సాగు కంటే ఇదే బెటర్.. పెట్టుబడి తక్కువ, రాబడి ఎక్కువ

ఇబ్రహీంపట్నం,

ఆరుతడి పంటల్లో పల్లి పంట ప్రధానమైనది. నూనె గింజల పంటల్లో వేరుశనగకు ప్రత్యేక స్థానముంది. ప్రస్తుతం పల్లి నూనెకు ఉన్న గిరాకీ అంతా.. ఇంతా కాదు. మార్కెట్‌లో పల్లి నూనెకు ఉన్న గిరాకీని దృష్టిలో ఉంచుకుని రైతులు ఈ యాసంగిలో పల్లిని సాగు చేస్తే మంచి ఆదాయం పొందవచ్చునని వ్యవసాయధికారులు, వ్యవసాయ నిపుణులు అంటున్నారు. రంగారెడ్డిజిల్లాలో పల్లి సాగు చేసేందుకు అనువైన భూములున్నాయి. ఇసుకతో కలిసి ఉన్న భూములతో పాటు ఎర్రచెల్క భూములు ఎక్కువగా ఉన్నందున వరికి ప్రత్యామ్నాయంగా పల్లి మంచిదనేది నిపుణుల అభిప్రాయం. ఆరుతడి పంటలను సాగుచేయాలని ప్రభుత్వాలు సూచిస్తున్న తరుణంలో రైతులు ఈ పంటను సాగుచేసేందుకు ముందుకొస్తున్నారు. ఈ యాసంగిలో పల్లి సాగు చేసి, వరి కంటే ఎక్కువ లాభాలను పొందే అవకాశముంది.

## విత్తనాల ఎంపిక.. విత్తుకునే విధానం

యాసంగి సీజన్‌లో పల్లి సాగుకు మొదట నాణ్యమైన విత్తన రకాలను రైతులు ఎంచుకోవాలి. ఇందులో స్పానిష్ గుత్తి, వర్జీనియా గుత్తి అనే రెండు రకాలుంటాయి. స్పానిష్ రకాల్లో కదిరి -6, కదిరి-9, అనంత, కదిరి హరితాంధ్ర, ఐసీజీవి-91114 ధరణి, టీఏజీ 24 రకాల విత్తనాలు ఉన్నాయి. వర్జీనియా రకాల్లో కదిరి-7, కదిరి-8 బోల్డ్ రకాల విత్తనాలు మార్కెట్‌లో అందుబాటులో ఉన్నాయి. ఇసుకతో కూడిన గరప నేలలు, నీరు త్వరగా ఇంకే ఎర్ర చెల్క నేలలు ఈ పంటకు అనువుగా ఉంటాయి. బంకమన్ను, నల్లరేగడి భూములు ఈ పంటకు అనుకూలంకాదు. విత్తుకనే సమయంలో ఒక చదరపు మీటరుకు 44 మొక్కలు ఉండేలా చూసుకోవాలి. విత్తనాలను 5 సెంటీమీటర్ల లోతు కంటే ఎక్కువ లోతులో వేయకూడదని వ్యవసాయాధికారులు సూచిస్తున్నారు.

## విత్తన రకాలు.. వచ్చే దిగుబడులు

పల్లి విత్తన రకాలను బట్టి దిగుబడులు వస్తాయని వ్యవసాయాధికారులు చెబుతున్నారు. కదిరి-6 విత్తన రకంతో యాసంగిలో ఎకరాకు 12 నుంచి 14 క్వింటాళ్ల దిగుబడి వచ్చే అవకాశం ఉంది. కదిరి -9 విత్తనం సాగుచేస్తే ఎకరాకు 10-12 క్వింటాళ్లు, కదిరి హరితాంధ్రతో 10-12, ధరణి ద్వారా 9-10, టీఏజీ-24 ద్వారా 8-10, జేఎల్-24 ద్వారా 10-11, ఐసీజీవీ-91114 ద్వారా 10-12, కదిరి 7, 8 ద్వారా 12-14 క్వింటాళ్ల దిగుబడి వస్తుందని వ్యవసాయాధికారులు పేర్కొంటున్నారు. ఇటీవల కొత్తగా వచ్చిన కదిరి లేపాక్షి %--% 1812 రకం విత్తనంతో ఎకరానికి 15-18 క్వింటాళ్ల దిగుబడి కూడా వస్తున్నట్లు వ్యవసాయాధికారులు చెబుతున్నారు.

## యాజమాన్య పద్ధతులు

పల్లి వేసే ముందు భూసార పరీక్ష చేయించుకుంటే.. అందుకనుగుణంగా ఎరువులను వాడుకోవచ్చును. దుక్కిలో 3 నుంచి 4 టన్నుల పశువుల ఎరువును వేసుకోవాలి. ఎకరానికి 100 కిలోల సూపర్ ఫాస్ఫేట్, 33 కిలోల పొటాష్, 18 కిలోల యూరియాను విత్తనాలు వేసే సమయంలోనే వాడాలి. 30 రోజుల తర్వాత తొలి పూత దశలో మరో 10 నుంచి 15 కిలోల యూరియా వేసుకోవాలి. ఊడలు దిగే సమయంలో ఎకరానికి 200 కిలోల జిప్సమ్‌కు మొక్క మొదళ్ల దగ్గర వేసి మట్టితో పూడ్చాలి.జింక్ లోపంతో ఆకులు చిన్నవిగా మారతాయి. ఇందుకు ఎకరాకు 400 గ్రాముల జింక్ సల్ఫేట్‌ను 200 లీటర్ల నీటితో కలిపి వారం రోజుల్లో రెండుసార్లు పంటపై పిచికారీ చేయాలి. ధాతు లోపంతో ఆకులు పసుపు పచ్చగా, ఆ తర్వాత తెలుపు రంగుకు మారే ప్రమాదం ఉన్నందున ఎకరాకు ఒక కిలో అన్నభేది, 200 గ్రాముల సెట్రిక్ ఆమ్లం 200 లీటర్ల నీటితో కలిపి వారం వ్యవధిలో రెండుసార్లు పిచికారీ చేయాలి. కలుపు గడ్డి నివారణకు విత్తనాలు విత్తిన వెంటనే లేదా 48 గంటల్లోపు అలాక్లోర్ 50 శాతం ఈసీ 1.5 నుంచి 2 లీటర్ల మందును 200 లీటర్ల నీటితో కలిపి దుక్కిపై పిచికారీ చేయాలి.

## వరి కంటే పల్లియే

## లాభదాయకం

ఒక ఎకరంలో వరి సాగు చేసే కంటే పల్లి వేస్తే ఎంతో లాభం. ఎకరం పల్లి సాగుకు సుమారు రూ.15వేలు ఖర్చవుతుంది. ఎకరానికి సగటున 10 క్వింటాళ్ల పల్లి పండుతుంది. ప్రభుత్వం క్వింటాల్ పల్లికి రూ.5500 మద్దతు ధర ఇస్తున్నప్పటికీ ప్రస్తుతం మార్కెట్‌లో రూ.7వేల నుంచి రూ.9వేల వరకు ధర పలుకుతున్నది. సగటున క్వింటాలు ధర రూ.6500 వచ్చినా రైతుకు ఎకరాకు రూ.65వేల ఆదాయం వస్తుంది. పెట్టుబడి పోనూ రైతుకు ఎకరాకు రూ.50వేలు మిగిలే అవకాశం ఉంది.ఎకరం వరి పంట సాగు చేసేందుకు కనీసం రూ.20వేల పెట్టుబడి అవుతుంది. సగటున ఎకరాకు 26 క్వింటాళ్ల వడ్లు పండుతాయి. ప్రభుత్వ మద్దతు ధర ప్రకారం క్వింటాల్‌కు రూ.1940 ఉంది. ఎకరం వరి సాగు చేసిన రైతుకు రూ.50 వేల ఆదాయం వస్తుంది. పెట్టుబడి రూ.20 వేలు పోనూ ఎకరాకు రైతుకు మిగిలేది సుమారు 30వేలు మాత్రమే. ఒక ఎకరం వరి సాగు చేసేందుకు వినియోగించే నీటితో మూడెకరాల పల్లి సాగు చేసుకోవచ్చు. రైతులు ఈ యాసంగిలో పల్లి సాగు చేయాలని వ్యవసాయ నిపుణులు చెబుతున్నారు.

## పంటకు ఆశించే తెగుళ్లు.. నివారణ చర్యలు

పల్లి సోకే తెగుళ్లలో ముఖ్యమైనవి వేరుపురుగు, ఆకుముడత పురుగు, పొగాకు లద్దె, శనగపచ్చ, తామర, పచ్చదీవపు, మొగ్గతొలుచు పురుగు, తాక్కా ఆకుపచ్చ తెగులు, మొదలు కుళ్లు, వేరు కుళ్లు, కాండం కుళ్లు, మొవ్వ కుళ్లు, కుంకుమ తెగులు. తెగులు లక్షణాలను ఎప్పటికప్పుడు వ్యవసాయ అధికారులకు చెబితే, తగిన సస్యరక్షణ చర్యలను వివరిస్తారు.

## కొత్త రకం విత్తనాలతో మంచి దిగుబడులు

ఇటీవల దిగుమతి చేసుకున్న కొత్త రకం విత్తనం కదిరి లేపాక్షి-1812సాగు చేసిన రైతులకు దిగుబడులు పెరిగాయి. ఈ మధ్య కాలంలో ఎక్కువ మంది రైతులు ఇదే విత్తన రకాన్ని వాడుతున్నారు. ఇంతకు ముందున్న విత్తన రకాలతో కూడా మంచి దిగుబడులు పొందొచ్చు. యాసంగిలో వరికంటే వేరుశనగ సాగుచేసుకోవడం ఎంతో ఉత్తమం. చివరి దశలో నీరందక వరి ఎండిపోయే ప్రమాదం ఉంటుంది. రైతులు వేరుశనగ సాగు చేసుకుని ఆదాయాన్ని పెంచుకోవాలి.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com
సినిమా
CINEMA



# సంపాదన మొత్తం పెట్టుబడులకే..

కన్నడ కస్తూరి రష్మిక మందన్న తన సంపాదనలో రియల్‌ఎస్టేట్ ఇన్వెస్ట్‌మెంట్స్‌కే ఎక్కువ ప్రాధాన్యతనిస్తుందని తెలిసింది. దక్షిణాదితో పాటు హిందీ చిత్రసీమలో కూడా ఈ భామ తిరుగులేని ఫాలోయింగ్‌ను సంపాదించుకుంది. ముఖ్యంగా 'పుష్ప'..ఇటీవల విడుదలైన 'యానిమల్' చిత్రాలు జాతీయ స్థాయిలో ఆమె స్థానాన్ని సుస్థిరం చేశాయి. ఈ నేపథ్యంలో ఈ భామ ఒక్కో సినిమాకు నాలుగు కోట్ల వరకు రెమ్యునరేషన్‌ను అందుకుంటున్నదని సమాచారం. సినిమాలతో పాటు బ్రాండ్ ఎండార్స్‌మెంట్‌ల ద్వారా ఈ అమ్మడు భారీ మొత్తంతో ఆర్జిస్తున్నది. బెంగళూరులో రష్మిక కొనుగోలు చేసిన బంగ్లా దాదాపు 10కోట్ల విలువ ఉంటుందని తెలిసింది. అలాగే ముంబయిలో ఓ విలాసవంతమైన అపార్ట్‌మెంట్ ఇటీవలే ఖరీదు చేసిందని సమాచారం. వీటితో పాటు గోవా, కూర్గ్, హైదరాబాద్‌లో పలు అపార్ట్‌మెంట్‌లను రష్మిక కొనుగోలు చేసిందని చెబుతున్నారు. వ్యాపారం నేపథ్యం ఉన్న కుటుంబం నుంచి రావడంతో రష్మిక మందన్న పెట్టుబడుల విషయంలో తెలివిగా నిర్ణయాలు తీసుకుంటున్నదని ఆమె సన్నిహితులు చెబుతున్నారు.



# ఆ డిప్రెషన్ నిజమే.. ఇలియానా డిసౌజా మనసులో మాట

కారణాలు ఏమైతేనేం.. ప్రసవానంతర డిప్రెషన్‌పై చర్చ తక్కువగానే జరిగింది. ఇప్పుడిప్పుడే మహిళలు గొంతెత్తుతున్నారు. మనసు విప్పుతున్నారు. ఆ జాబితాలో తాజాగా చేరారు.. నటి ఇలియానా డిసౌజా. గత ఏడాది తను పండంటి బిడ్డకు జన్మనిచ్చారు. ఆ తర్వాత కొంతకాలం ప్రసవానంతర డిప్రెషన్‌లోకి వెళ్లిపోయారు. ఆ చేదు అనుభవాల్ని పంచుకుంటూ.. 'అదో సంక్షోభ సమయం. ఎవరూ మనల్ని మానసికంగా సిద్ధం చేయరు. మనకు మనమే రక్షణ కవచం నిర్మించుకోవాలి. అన్నిసార్లూ అది సాధ్యం కాకపోవచ్చు. నా విషయంలోనూ అలానే జరిగింది. అకారణ దుఃఖం పొంగుకొచ్చేది. ఆ సమయంలో మా అమ్మ అండగా నిలబడింది. వైద్యుల బృందం సాయపడింది. అన్నట్టు మా బాబు పేరు చెప్పనేలేదు కదూ.. కోవా ఫీనిక్స్ డోలాన్. ఈ ఏడాది తనకే అంకితం. కొన్ని సినిమాలు అంగీకరించే ఆలోచన ఉంది. మా బుజ్జి బాబును కూడా షూటింగ్‌కు తీసుకెళ్తాను. గ్యాప్‌లో ఆడుకోవచ్చు. స్త్రీకి మాతృత్వం ఎంత ముఖ్యమో, కెరీర్ కూడా అంతే ప్రధానం' అంటారామె..

# కరేబియన్ సముద్రంలో కూలిన విమానం.. ఇద్దరు కూతుళ్లు సహా హాలీవుడ్ నటుడు దుర్మరణం

లాస్‌ఏంజెలస్: ప్రముఖ హాలీవుడ్ నటుడు క్రిస్టియన్ ఒలివర్, అతని ఇద్దరు కూతుళ్లు విమాన ప్రమాదంలో మరణించారు. వెకేషన్‌లో భాగంగా ఒలివర్ తన కుటుంబంతో కలిసి గ్రెనడైన్స్‌లోని బెక్వియా ద్వీపం నుంచి సెయింట్ లూసియాకు వెళ్తున్నారు. ఈ క్రమంలో బెక్వియాలో టేక్‌ఆఫ్ అయిన కొద్దిసేపటికే విమానం కరీబియన్ సముద్రంలో కుప్పకూలింది. దీంతో 51 ఏండ్ల ఒలివర్‌తోపాటు ఆయన ఇద్దరు కుమార్తెలు మడిత, అన్నీక్ అక్కడికక్కడే మరణించారు. ఈ ప్రమాదంలో పైలట్‌కూడా మృతిచెందారు.






# చిరునవ్వుతో మెస్మరైజ్ చేస్తున్న శ్రీలీల..

# పెండింగ్ చలాన్లపై ఎస్సై భరత్‌రెడ్డి తనిఖీ



**కొడంగల్, అక్షత ప్రతినిధి:**

కొడంగల్ మున్సిపాలిటీలోని పెండింగ్ చలాన్లపై ద్వివచక్ర వాహనాలను తనిఖీ చేసిన ఎస్సై భరత్ రెడ్డి తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు అయినా జీవో నెంబర్ 659 ప్రకారం వాహనాలపై ఉన్న పెండింగ్ చలానాల్లో రాయితీ ప్రకటించడం జరిగింది. పెండింగ్ చలాన్లు రాయితీ వర్తింపు, కార్లు భారీ వానలకు 60 శాతం రాయితీ, టూ వీలర్స్ త్రీ వీలర్స్ కు 80% రాయితీ, ఆర్టీసీ బస్సులకు 90% రాయితీ వర్తింపు. ఉదాహరణకు 100 రూపాయలకు బైకు పై చలాన్ ఉన్నచో కేవలం ఇరవై రూపాయలు చెల్లిస్తే చాలు. కావున ప్రజలు దయచేసి ఈ అవకాశాన్ని ప్రతి వాహనదారుడు సద్వినియోగం చేసుకోగలరు. కొడంగల్ పోలీస్ ఎస్సై భరత్ రెడ్డిఅన్నారు.

# పాలకుర్తి నియోజకవర్గనీ, అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తా: పాలకుర్తి ఎమ్మెల్యే...





**జనగామ, అక్షిత ప్రతినిధి:**

శనివారం నాడు, పాలకుర్తి శాసనసభ్యులు శ్రీమతి యశస్విని రెడ్డి దేవరుప్పుల మండలం, సింగరాజు పల్లి గ్రామంలో నిర్వహించిన, ప్రజాపాల పాలన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, ప్రజా పాలన కార్యక్రమంలో దరఖాస్తు చేసుకున్న అర్హులందరికీ విడతల వారీగా న్యాయం చేస్తామని ఆమె తెలిపారు. ప్రజలు ఎవరు అధైర్యపడవద్దని కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించిన ప్రజలకు మళ్లీ ఇందిరమ్మ పాలన ఇందిరమ్మ రాజ్యంలో వచ్చిన విధంగా పథకాలను ప్రజలకు అందే విధంగా చూస్తామని ఆమె తెలిపారు. ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజలందరి సహకారంతో నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని మీ అందరి సహాయ సహకారాలు అందివ్వాలని కోరారు.ఆమె వెంట జిల్లా పంచాయితీ అధికారి, రంగా చారి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# టాస్క్ ఫోర్స్ దాడుల్లో గంజాయి పట్టివేత



**కొడంగల్, అక్షిత ప్రతినిధి :**

కొడంగల్ నియోజక వర్గంకొత్తపల్లి నూతన మండలం గుట్టుచప్పుడు కాకుండా మిరప తోటలో గంజాయి సాగు చేసిన వ్యక్తిని టాస్క్ ఫోర్స్ పోలీసులు,రెవిన్యూ అధికారులు పట్టుకున్నారుమండల కేంద్రానికి చెందిన మున్నూరు నర్సింహులు తన వ్యవసాయ పొలం లో సాగు చేసిన మిరప తోటలో గంజాయి మొక్కలను పెంచుతున్నట్లు సమాచారం మేరకు దాడులు నిర్వహించి ఒక కేజి 315 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకున్నారు.ఈ మేరకు వివరాలు సేకరించి నిందితుడిని అరెస్టు చేశారు.ఈ దాడుల్లో టాస్క్ ఫోర్స్ సిబ్బంది, కోస్గి సర్కిల్ ఇన్స్పెక్టర్ జనార్ధన్,మద్దూరు ఎస్సై సురేష్ కొత్తపల్లి తాహేసిల్దార్ అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బిక్షపతియాదవ్ జన్మదిన వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర బి. సి సంఘం ఉపాధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి.**

గచ్చిబౌలి డివిజన్ మసీద్ బండా లోని మాజీ ఎమ్మెల్యే బిక్షపతి యాదవ్ నివాసంలో ఆయన జన్మదిన వేడుకల్లో పాల్గొన్న బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బిక్షపతి యాదవ్ కి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ ప్రాంత అభివృద్ధికి, పేదప్రజల నివసించే బస్తీ , కాలనీల మౌలిక సదుపాయాల కల్పనలో వారు చేసిన సేవలు మరువలేనివి అని అన్నారు. నాయకుడు అంటే ప్రజా సేవకుడు అని ఆచరణలో నిరూపించిన గొప్ప ప్రజా నాయకుడిగా నిజాయితీ, నిబద్ధతతో పని చేసి ప్రజా సేవకు అంకితం అయిన ఓ మహోన్నత మానవత్వ విలువలున్న వ్యక్తి బిక్షపతి యాదవ్ అని అన్నారు. ఇలాగే కలకాలం ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని ఆకాంక్షిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మారబోయిన రవికుమార్ యాదవ్, మారబోయిన సదానంద్ యాదవ్, బోయిని మహేష్ యాదవ్, విజయ్ యాదవ్, కిషోర్, సంతోష్, శ్రీశైలం యాదవ్, బిల్డర్ హరిబాబు యాదవ్, నరసింహ యాదవ్, అందెల సత్యనారాయణ యాదవ్, అందెల కుమార్ యాదవ్, రాయుడు, పెద్ద రాజుల మధు తదితరులు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.



# పేదరిక నిర్మూలన, బాల్య వివాహాలపై అవగాహన సదస్సు..





## న్యాయ సేవ అధికారి సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి సి. విక్రమ్...

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ, జనగాం ,(కోర్టు) ఆధ్వర్యంలో శనివారం రోజున 6/1/ 24న జనగామ జిల్లా లింగాల గణపురం మండలం నెల్లుట్ల గ్రామంలోని జంగాల కాలనీలో జిల్లా న్యాయ సేవ అధికారి సంస్థ కార్యదర్శి అయిన సీనియర్ సివిల్ జడ్జ్ సి. విక్రమ్ ఆధ్వర్యంలో పేదరిక నిర్మూలనపై ఒక అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది .ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ, కార్యదర్శి ,సీనియర్ సివిల్ జడ్జ్ సి. విక్రమ్ మాట్లాడుతూ చాలా అంశాలపై అక్కడ ఉన్న కూలీ పని చేసుకునే మహిళలకు ,పురుషులకు, పిల్లలకు అవగాహన కల్పించారు ముఖ్యంగా మహిళలకు తమ పిల్లలను కచ్చితంగా చదివించాలని, మహిళలు తమ పిల్లలను తీర్చిదిద్దాలని గొప్పవారిగా చేయాలని తెలిపారు. అలాగే గవర్నమెంట్ ఇస్తున్న వసతులను, అభివృద్ధి పథకాలను పూర్తిస్థాయిలో ఉపయోగించుకోవాలి అన్నారు. జిల్లా న్యాయ సేవ అధికారి సంస్థకు లిఖితపూర్వకంగా దరఖాస్తు ఇచ్చినచో తగు విధములుగా న్యాయం కలిగినట్లు చూస్తాము అని తెలిపారు, అక్కడ ఉన్న మహిళలు పురుషులతో బాల్యవివాహము చెయ్యము అని పిల్లలను చదివిస్తాము అని ప్రమాణము చేయించారు. పదవ తరగతి తరువాత మధ్యలో ఆపేసిన లావణ్య కు ఇంటర్మీడియట్ చదువుకునే అవకాశం చదువు కోవటానికి తగు ఏర్పాట్లు చేస్తా అన్నారు. పేదరిక నిర్మూలన చెయ్యాలి అంటే విద్య చాలా ముఖ్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ సిస్టం చీఫ్ మంచాల రవీందర్, అసిస్టెంట్ డిఫెన్స్ కౌన్సిల్ జోష్న ,అసిస్టెంట్ డిఫెన్స్ కౌన్సిల్ ఆర్.శ్రీహరి, మార్కస్ హోప్ డెవలప్మెంట్, ఎన్జీవోస్, దీప్తి రమేష్, సిహెచ్.సుందరయ్య, ఎన్.మల్లయ్య , ఎం.చంద్రయ్య, పి.యాదగిరి మొదలగు ( పారాలిగల్ వాలంటీర్స్ )పాల్గొన్నారు.

# జగద్గిరిగుట్ట సగర సంగంలో అయోధ్య భవ్య శ్రీ రామ మందిరం అక్షింతల పంపిణీ...



**కూకట్ పల్లి, అక్షిత ప్రతినిధి:**

అయోధ్యలోని భవ్య శ్రీ రామ మందిర%శీ% ప్రారంభోత్సవం సందర్భంగా ప్రత్యేకంగా పూజలు చేసి అయోధ్య నుండి ప్రత్యేకంగా పంపించిన అక్షింతలను శనివారం జగద్గిరిగుట్ట సగర సంగం కార్యాలయంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సగర సంగం సభ్యులు మాట్లాడుతూ 500 సంవత్సరాల భారతీయుల శ్రీరామ మందిరం నిర్మాణ కల నెరవేరిన వేళ అయోధ్య మందిరం ప్రారంభోత్సవం సందర్భంగా ఈనెల 22వ తేదీ నాడు మన ప్రాంతంలో కొలువైన శ్రీ భగీరథ మహర్షి శ్రీరామ ఆంజనేయ స్వామి ఆలయాల దగ్గర అన్నసంతర్పణ కార్యక్రమాలు నిర్వహించాలని 21 22వ తేదీలలో భజన కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచారు. ఈ సందర్భంగా యువజన సంఘం నాయకులు భారీ ఎత్తున బైక్ ర్యాలీలు నిర్వహించాలని పూర్తి కుటుంబాల సభ్యులు అన్నసంతర్పణ కార్యక్రమంలో పాలుపంచుకొని ఆ భగవంతుడు ఆశీస్సులు పొందాలని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో సగర సంగం అధ్యక్షులు ఆర్కే దయాసాగర్ ప్రధాన కార్యదర్శి ఆస్కాని శ్రీనివాస్ సాగర్, కోశాధికారి వేముల సుదర్శన్, సగర సంగం నాయకులు కె.పి రామ్ సాగర్, కేపీ రాములు సాగర్, ఎం రాములు సాగర్, రాచాల శ్రీనివాస్ సాగర్, గోపాల్ సాగర్, ఏ కొండయ్య సాగర్, ఏన్ రామకృష్ణ సాగర్, డి శ్రీరాములు సాగర్, చంద్రమోహన్ సాగర్, బాలరాజ్ సాగర్, వెంకటరమణ సాగర్,శేఖర్ పాల్గొన్నారు.

# శబరిమలకు తరలి వెళ్లిన అయ్యప్ప స్వాములు

**అదిలబాద్ జిల్లా అక్షిత బ్యూరో**

ఇచ్చోడ మండలంలోని అడిగేమ గ్రామ సన్నిధానం లో మల్లేశ్వర్ రెడ్డి గురుస్వామి ఆధ్వర్యంలో ఘనంగా ఇరుముడి కార్యక్రమం నిర్వహించారు. ఇరుముడి కార్యక్రమం భిక్ష ముగించుకొని ఇచ్చోడ శ్రీ హరిహరసత అయ్యప్ప ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించి కేరళలోని శబరిమల శ్రీధర్మా శాస్త్ర సన్నిధికి అయ్యప్ప దీక్ష స్వాములు ఇరుముడుల నెత్తిన పెట్టుకొని బయలుదేరారు. బయలుదేరిన వారిలో బద్దం రామచంద్రారెడ్డి గురుస్వామి సింగారపు నాని తదితరులు ఉన్నారు.



# కెపిహెచ్బి కాలనీలో ముగ్గుల పోటీలు.



**కూకట్ పల్లి, అక్షిత ప్రతినిధి:**

జనసేన పార్టీ ఆధ్వర్యంలో కేపీహెచ్బీ కాలనీలోని రమ్య గ్రౌండ్ లో శనివారం ముగ్గుల పోటీలు నిర్వహించారు.ఈ కార్యక్రమానకి ముఖ్య అతిథిగా కూకట్ పల్లి నియోజక వర్గ జనసేన పార్టీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ హాజరై ముగ్గుల పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ముగ్గుల పోటీలు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు.మహిళలు ఉదయం పూట ఇళ్ళ ముందు ముగ్గులు వేయడం మంచి వ్యాయామమన్నారు. దీంతోపాటు మహిళల్లో సృజనాత్మకత పెరుగుతుందన్నారు. ముగ్గుల పోటీలు ఐక్యతకు, ఆప్యాయతకు నిదర్శనమన్నారు.

# అయోధ్య రామయ్య అక్షింతలకు పాయబాట్ల గ్రామస్తులు శ్రీరామ నామం జపిస్తూ ఘన స్వాగతం పలికారు



**వాజేడు అక్షిత న్యూస్**

వాజేడు మండలం పాయపట్ల గ్రామం లో చీకుపల్లి రామాలయం నుండి అయోధ్య రామయ్య అక్షింతలకు గ్రామస్తులు శ్రీరామ జయ రామ జయ జయ రామ అంటూ ఘన స్వాగతం పలికారు, పాయపట్ల గ్రామంలో గడపగడపకు ఊరేగింపుగా పంపిణీ కార్యక్రమం చేపట్టారు పంపిణీ కార్యక్రమంలో మేళ తాళాలతో శ్రీరామ జయరామ జయ జయ రామ అంటూ నినాదాలతో గ్రామమంతా మార్మోగింది, అయోధ్య రామయ్య ఓపెనింగ్ రోజు రాముని దర్శనం కోసం అందరూ రావాలని రామ భక్తులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని పెద్దలు యువకులు పిల్లలు పెద్ద ఎత్తున పాల్గొని శ్రీరామ నామం జపించారు.

# హనుమాన్ నగర్ లో అయోధ్య భవ్య శ్రీ రామ మందిరం అక్షింతల పంపిణీ...



**కూకట్ పల్లి, అక్షిత ప్రతినిధి:**

అయోధ్యలోని భవ్య శ్రీ రామ మందిర%శీ% ప్రారంభోత్సవం సందర్భంగా ప్రత్యేకంగా పూజలు చేసి అయోధ్య నుండి ప్రత్యేకంగా పంపించిన అక్షింతలను శనివారం హనుమాన్ నగర్ లో భారీ ఊరేగింపు అనంతరం ఇంటింటికి తిరుగుతూ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విఠల్ మాట్లాడుతూ 500 సంవత్సరాల భారతీయుల శ్రీరామ మందిరం నిర్మాణ కల నెరవేరిన వేళ అయోధ్య మందిరం ప్రారంభోత్సవం సందర్భంగా ఈనెల 22వ తేదీ నాడు మన ప్రాంతంలో కొలువైన శ్రీ భగీరథ మహర్షి శ్రీరామ ఆంజనేయ స్వామి ఆలయాల దగ్గర పూజలు నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ నగర్ అధ్యక్షులు ఎం.విఠల్,ఏక్నాథ్ దున్గే, బాలు యాదవ్,వెంకటయ్య,ఎర్రన, పరమేష్ గౌడ్,రాములు,రామ్ రెడ్డి, మల్లికార్జున్,సతీష్,అప్పారావు, లోహిత్,జోగా రావు,దితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పరమేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు.

కూకట్ పల్లి, అక్షిత ప్రతినిధి:

రిక్కల పరమేశ్వర్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేసిన ఎమ్మెల్యే అరేకపూడి గాంధీ. శనివారం వివేకానంద నగర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో పరమేశ్వర్ రెడ్డి జన్మదిన సందర్భంగా శాలువా కప్పి కేక్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ రంగారావు, సీనియర్ నాయకులు నాయినేని చంద్రకాంత్ రావు, డివిజన్ అధ్యక్షులు సంజీవ్ రెడ్డి,వార్డ్ మెంబెర్ కార్తీక్ రావు, డివిజన్ ఉపాధ్యక్షులు అల్లం మహేష్, తదితరులు ఉన్నారు.



Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, Printed at Spoorthi Publication, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - (T.S.), Published at H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - (T.S.), Editor : Mathangi Guruvaiah, email: akshithatelugudaily@gmail.com, Cell: 9000556444 * RNI NO.APTEL/2011/37073

కోదాడ ఐశ్వర్య బ్రాండ్ రైస్ స్టోర్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి.




వార్త 8లో




www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

# తెలంగాణ దిక్సూచి

ఆదివారం, 7 జనవరి 2024 పేజీలు : 8




## నగర సమగ్రాభివృద్ధికి ప్రణాళికలు రచించండి

వార్త 8లో

# అట్టహాసంగా క్యాంపు కార్యాలయంలోకి బిఎల్ఆర్

3లో





## ఖమ్మం లో డాజిల్ షోరూం ప్రారంభించిన ఖమ్మం ఎసిపి హరికృష్ణ

వార్త 8లో



## డిప్యూటీ సిఎం ని మర్యాదపూర్వకంగా కలిసిన పోలీస్ కమిషనర్

వార్త 8లో



## కుల్సుంను సన్మానించిన జనయేత్రి ఫౌండేషన్

వార్త 2లో

# పట్టభద్రుడు ఫిబ్రవరి 6లోగా నమోదు చేసుకోవాలి

### ఆర్డీఓ చెన్నయ్య



వార్త 2లో




## స్వేచ్ఛ ఆధ్వర్యంలో 40 వేల కథలు ఆవిష్కరణ

వార్త 8లో



# అర్హులందరికి సంక్షేమ పథకాలు అందించాలి...సీపీఎం నేతలు

మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :

అర్హులైన పేదలందరికీ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, పాదూరి శశిధర్ రెడ్డిలు కోరారు. శనివారం స్థానిక సిపిఎం కార్యాలయంలో వారు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నిటిని అమలు చేయాలని కోరారు. ...మిగతా 2లో

# ఆరు గ్యారంటీల అమలుకు కట్టుబడి ఉన్నాం

## –రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

ఆరు గ్యారంటీల అమలుకు కట్టుబడి ఉన్నామని మాట ప్రకారం అమలుచేస్తామని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఆర్థిక విద్యుత్ శాఖల మంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. శనివారం ఉపముఖ్యమంత్రి ఎర్రుపాలెం మండలం బనిగండ్లపాడు గ్రామంలోని ప్రభుత్వ కళాశాల ఆవరణలో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో పాల్గొన్నారు. కౌంటర్లలో దరఖాస్తుల స్వీకరణ ఏ ఏ పథకాల గురించి దరఖాస్తు చేస్తున్నది దరఖాస్తుల స్వీకరణ లో ప్రభుత్వ యంత్రాంగం చర్యలను పరిశీలించారు. అనంతరం ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ ఈ దేశానికి స్వాతంత్రం తీసుకురావడానికి అఖిల భారత కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం జరిగిన డిసెంబర్ 28 రోజున 6 గ్యారంటీల అమలుకు దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం తెస్తామని ఎన్నికల ముందు ప్రకటించిన ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని సంపద సృష్టిస్తాం సృష్టించిన సంపద ప్రజలకు పంచుతామని ఆయన తెలిపారు. అసెంబ్లీలో శాసనసభ్యులు ప్రమాణ స్వీకారం చేసిన గంటలోపే అదే ప్రాంగణంలో మహాలక్ష్మి పథకం ప్రారంభించి తెలంగాణ సమాజంలో సగభాగం ఉన్న మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించామన్నారు. అదేవిధంగా పేదలకు మెరుగైన వైద్యం అందాలని రాజీవ్ ఆరోగ్య శ్రీ సాయాన్ని 10 లక్షల రూపాయలకు పెంచామని ఆయన తెలిపారు. ఆరు గ్యారంటీల అమలుకు కావలసిన బడ్జెట్ ప్రిపరేషన్ కోసమే ప్రజాపాలనలో దరఖాస్తులను స్వీకరిస్తున్నామన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వమే ఇండ్ల స్థలాలు పంచామని ఇందిరమ్మ ఇల్లు కట్టించామని ఆయన అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం ఐదు లక్షలు సాయం చేస్తుందన్నారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్న అధిగమిస్తామని సంపద సృష్టిస్తామని ప్రజలకు పంచుతామని ఇది ప్రభుత్వ మాట ఇదే ప్రభుత్వ ఆచరణ అని ఆయన తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితుల గురించి ప్రజలకు వాస్తవాలు తెలియాలని అసెంబ్లీలో శ్వేత పత్రం విడుదల చేసి ఆర్థిక పరిస్థితులను చెప్పామని ఆయన అన్నారు. ఈ సంవత్సరపు చివరి త్రైమాసిక నిధులను కూడా ఎన్నికలకు ముందే డ్రా చేసి గత ప్రభుత్వం ఖర్చు పెట్టిందని ఆయన అన్నారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్న వాటిని అధిగమించి ఇప్పటికే అందరూ ఉద్యోగులకు జీతాల చెల్లించామన్నారు. తెలంగాణ యువత కన్నటువంటి కలలను ఆశలను నిజం చేస్తామని స్కిల్ డెవలప్మెంట్ విద్యా వ్యవస్థను అభివృద్ధి చేస్తామని ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తామని ఆయన తెలిపారు. 2014 సంవత్సరానికి ముందు ఉన్న ప్రభుత్వాలు భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకొని విద్యుత్తు ప్లాంట్లను నిర్మాణం చేయడంతో అవి ప్రొడక్షన్ లోకి వచ్చి గత పది సంవత్సరాలుగా తెలంగాణలో కరెంటు కోతలు లేవన్నారు. దామరచర్లలో నిర్మాణం చేస్తున్న యాదాద్రి పవర్ ప్లాంట్ ఇప్పటికీ ప్రారంభం కాలేదని, విద్యుత్తు రంగంపై 1.10 లక్షల కోట్ల రూపాయల అప్పుల భారం గత ప్రభుత్వ మోపినప్పటికీ ఆ



ఇబ్బందులను అధిగమిస్తూ రాష్ట్ర ప్రజలకు 24 గంటల పాటు నాణ్యమైన కరెంటు ఇస్తామని తెలిపారు. రాష్ట్ర ప్రజల భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా ప్రత్యామ్నాయ విద్యుత్తు ఉత్పత్తి పై అధ్యాయం చేపట్టామన్నారు. ప్రభుత్వం ప్రజలందరికీ ఈ ప్రభుత్వం ప్రజలందరిదని మనందరం వాటాదారులమే రెవెన్యూ పై వచ్చే ప్రతి పైసా పెట్టుబడి పెడతామని ఆదాయం సృష్టిస్తాం వచ్చిన లాభాలు అందరికీ పంచడమే ఇందిరమ్మ రాజ్యం ప్రజాపాలన లక్ష్యమని తెలిపారు. ఈ రాష్ట్రాన్ని అత్యంత ప్రజాస్వామిక రాష్ట్రంగా తీర్చిదిద్దుతామని విద్యా వైద్యానికి పెద్ద పీట వేస్తామని మానవ వనరుల పై పెట్టుబడి పెట్టాలని ప్రతి మండల కేంద్రంలో ఇంటర్నేషనల్ ఇంగ్లీష్ స్కూల్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇంటర్నేషనల్ స్కూల్ ఏర్పాటు కోసం ప్రతి మండల కేంద్రంలో భూములను ఎంపిక చేయాలని రెవెన్యూ అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఇంటర్నేషనల్ స్కూల్ కు వచ్చే విద్యార్థులకు రవాణా సౌకర్యం మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేస్తామన్నారు. ప్రపంచీకరణలో పెరిగిన పోటీ తత్వానికి అనుగుణంగా తెలంగాణ బిడ్డలు కూడా ఈ పోటీలో నిలబడే విధంగా తీర్చిదిద్దుతామన్నారు. ఎర్రుపాలెం మండలం బనిగండ్లపాడు గ్రామంలో శిథిలావస్థకు చేరిన కళాశాల నిర్మాణానికి గ్రామంలో రెండు కమ్యూనిటీ హాల్స్ నిర్మాణం కోసం నిధులను మంజూరు చేస్తామన్నారు. గ్రామంలో ఉన్న పీహెచ్సి ఆసుపత్రిని మోడల్ ఆసుపత్రిగా తీర్చిదిద్దడానికి కావలసిన సౌకర్యాలు సిబ్బందిని నియమిస్తామన్నారు మధిర నియోజకవర్గం ప్రజలు కోరుకున్నట్టుగానే ఈ రాష్ట్ర అభివృద్ధి ప్రయోజనాలు కాపాడడం కోసం పని చేస్తానని ఉపముఖ్యమంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్ మాట్లాడుతూ జిల్లాలో ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణకు శనివారం ఆఖరీ రోజని తెలిపారు. ఇప్పటి వరకు జిల్లా వ్యాప్తంగా 3.90 లక్షల దరఖాస్తులు స్వీకరించామన్నారు. ప్రతి కుటుంబానికి రెండు మూడు రోజుల ముందుగానే దరఖాస్తులు పూర్తి ఉచితంగా అందజేశామన్నారు. ప్రతి 100 కుటుంబాలకు ఒక కౌంటర్ ఏర్పాటుచేసి ఎక్కడ ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. శుక్రవారం నుండి దరఖాస్తుల డాటా ప్రజాపాలన పోర్టల్ లో నమోదు చేస్తున్నట్లు, ఇప్పటికే 20 వేల దరఖాస్తుల డాటా నమోదు చేసినట్లు ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కమీషనర్ సునీల్ దత్ జెడ్పి సిఇఓ అప్పారావు డిఆర్డీవో విద్యాచందన జిల్లా పశుసంవర్ధక అధికారి వేణు మనోహర్ జిల్లా పంచాయతీ అధికారి హరికిషన్ ఎర్రుపాలెం ఎంపిపి శిరీష స్థానిక సర్పంచ్ పుల్లారెడ్డి అధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలనలో 8 రోజుల్లో 23,843 దరఖాస్తుల స్వీకరణ...ఎంపీడీఓ జ్యోతిలక్ష్మి

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ మండలంలోని 46 గ్రామపంచాయతీలలో డిసెంబర్ 28 నుండి జనవరి 6వరకు జరిగిన ప్రజాపాలన కార్యక్రమం విజయవంతంగా జరిగిందనీ, సుమారు 23,843 దరఖాస్తులు ప్రజల నుండి స్వీకరించామని ఎంపీడీఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి తెలిపారు. శనివారం సాయంత్రం కార్యక్రమాలు ముగిసిన అనంతరం విలేఖరలతో మాట్లాడుతూ 17,392 గృహయజమానులు వివిధ అంశాలపై దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. అభయహస్తం, 5 గ్యారంటీలకు గాను21,805 మంది దరఖాస్తు, చేసుకున్నారని, ఇతర సమస్యలపై 2,ఓ38 మంది దరఖాస్తు చేసుకున్నారని ఆమె తెలిపారు. ఆమె వెంట సూపరింటండెంట్ పి. కరుణాకర్ రావు, ఎంపిఓ టీ. వీరారెడ్డి, ఎస్ఎ సిహెచ్. భరద్వాజలున్నారు.



# పట్టభద్రుడు ఫిబ్రవరి 6లోగా నమోదుచేసుకోవాలి...ఆర్డీఓ చెన్నయ్య

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

రాష్ట్ర శాసనమండలి నల్లగొండ, వరంగల్ పట్టభద్రుల నియోజకవర్గం ఓటర్లు ప్రతి పట్టభద్రుడు ఫిబ్రవరి 6లోగా నమోదు చేసుకోవాలని మిర్యాలగూడ ఆర్డిఓ, సహాయ ఓటర్ నమోదు అధికారి బి. చెన్నయ్య తెలిపారు. శనివారం స్థానిక రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో విలేఖరులతో మాట్లాడుతూ నమోదు కార్యక్రమానికి నల్లగొండ జిల్లా అధికారిగా అదనపు జిల్లా కలెక్టర్ ఉన్నారని, తహశీల్దార్లు ఎఇఆర్లుగా ఉంటారని, మిర్యాలగూడ డివిజన్ ఎఇఆర్ఓగా తాను, దేసిగ్నేటెడ్ అధికారిగా డీఏఓ ఉంటారని తెలిపారు. ప్రతి తహసిల్ కార్యాలయంలో నమోదుకు ఫాంలున్నాయని ఆయన అన్నారు. ఓటరుగా నమోదు చేసుకునేందుకు నవంబర్ 1, 2023కు మూడేళ్ల ముందు డిగ్రీ పూర్తి చేసి ఫలితాలు, ఉత్తీర్ణులై ఉండాలన్నారు. నమోదు ఫార్మ్ తో గెజిటెడ్ అధికారి అట్టేస్టేడ్ డిగ్రీ సర్టిఫికెట్ జిరాక్స్, ఆధార్ జీరాక్స్ కాపీ పెట్టాలని, ఆటేస్టేషన్ చేయకుంటే డిజిగ్నే టెడ్ అధికారితో సంతకం చేయించ వచ్చన్నారు. జనవరి 24న ముసాయిదా జాబితా ప్రకటిస్తామని, తప్పి పోయి ఉంటే చేర్పులు మార్పులు మార్చి 14వరకు చేసుకోవచ్చని, తుది ఓటర్ జాబితా ఏప్రిల్ 4న ప్రకటిస్తారని ఆయన తెలిపారు. త్వరలో జరగనున్న పార్లమంట్ ఎన్నికలకు తుది జాబితా సిద్ధం చేసేందుకు ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఈ నెల 20, 21న స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్టు ఆర్డీఓ చెన్నయ్య తెలిపారు.

# కుల్సుంను సన్మానించిన జనయేత్రి ఫౌండేషన్

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ పట్టణంలో ఎస్ఆర్ స్కూల్ ఆరో తరగతి విద్యార్థి మాయేరా ఖుల్సుమ్ ఇటీవల మధ్యప్రదేశ్ బైతుల్లో జరిగిన 67వ జాతీయ స్కూల్ స్థాయి క్రీడలలో తైక్వాండోలో అండర్ 14 విభాగంలో కాంస్య పతకం సాధించిన జనయేత్రి ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ మునీర్ అహమ్మద్ షరీఫ్ శనివారం సన్మానం చేశారు. కార్యక్రమంలో షరీఫ్ మాట్లాడుతూ ఇలాంటి మట్టిలో మాణిక్యాలు చాలా మంది పిల్లలున్నారు నైపుణ్యాన్ని వెలికి తీస్తే రాష్ట్రానికి, దేశానికి మంచి పేరు తెచ్చినట్లు అవుతుందన్నారు. విద్యా, వైద్య, క్రీడల రంగంలో రాణిస్తున్న వారికి జనయేత్రీ ఎల్లప్పుడు అండదండగా ఉంటుందని మాయేరా ఖుల్సుమ్ భవిష్యత్తులో ఎన్నో ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. జనయేత్రి ఫౌండేషన్ ద్వారా ఇలాంటి ఆణిముత్యాలను వెలికి తీసి చిరు సన్మానం చేయడం ద్వారా ప్రోత్సహించినట్టవుతుందన్నారు. టాలెంట్ ఉన్న వారిని ఎక్కడున్న జనయేత్రీ ఫౌండేషన్ ప్రోత్సహించి ముందుకు వెళ్లడానికి ముందుంటామన్నారు. కార్యక్రమంలో రషీద్, అహ్మద్, షరీఫ్, సాయి, షాహిర్, హరి, శ్రీనివాసరెడ్డి, యాదగిరి, సందీప్, ఫెరోజా, నందిని, విజయ, అంజుమ్ పాల్గొన్నారు.

## అర్హులందరికి సంక్షేమ పథకాలు అందించాలి...సీపీఎం నేతలు

(మొదటి పేజీ తరువాయి)

అభయహస్తం పేరిట అమలు చేయనున్న సంక్షేమ పథకాలు వెంటనే అర్హులైన పేదలకు అందించాలన్నారు. తెల్ల రేషన్ కార్డులు, మహాలక్ష్మి పథకం కింద ఆడపడుచులకు 2500 ఆర్థిక సహాయం, 500 రూపాయలకు గ్యాస్ ఇవ్వాలన్నారు. ఇల్లు లేని పేదలకు ఇంటి స్థలంతో పాటు ఇల్లు నిర్మించుకునేందుకు 5 లక్షల ఆర్థిక సహాయం వెంటనే అందించాలన్నారు. అరులైన పెన్షన్ దారులకు పెన్షన్ మంజూరు చేయాలని, 200 యూనిట్లకు ఉన్న విద్యుత్ వినియోగదారులకు ఉచిత విద్యుత్ అందించాలని కోరారు. అదేవిధంగా రైతులకు పెట్టుబడి సాయం, రైతు బీమా, రుణమాఫీ వెంటనే అమలు చేయాలన్నారు. అభయ హస్తంలో వచ్చిన దరఖాస్తులను వెంటనే ఆన్లైన్ చేసి అర్హులైన పేదలకు పథకాలు మంజూరు చేయాలి అన్నారు. రేషన్ కార్డు లేని వారు కూడా సంక్షేమ పథకాలు వర్తింపచేయాలని డిమాండ్ చేశారు. పార్లమెంట్ ఎన్నికల కోడ్ రాకముందే సంక్షేమ పథకాలు అన్నిటిని పేద ప్రజలకు అందించాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేసి చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు. ఉపాధి కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లిన చాలామంది ఇంకా దరఖాస్తు చేసుకోలేదని వారందరూ దరఖాస్తు చేసుకునే విధంగా దరఖాస్తుల స్వీకరణ గడువు పొడిగించాలని కోరారు. సమావేశంలో సిపిఎం నాయకులు గుంటోజు వీరాచారి, పగిడోజు రామ్మూర్తి, గుణగంటి రామచంద్ర, రామారావు, శివ రాజు పాల్గొన్నారు.

# అట్టహాసంగా క్యాంపు కార్యాలయంలోకి బిఎల్ఆర్







**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

అట్టహాసంగా మిర్యాలగూడ నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, శ్రేణులు, బిఎల్ ఆర్ బ్రదర్స్ అభిమానులతో కలిసి ఉత్సాహంగా, అట్టహాసంగా శనివారం మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజాభవన్ లోనికి ప్రవేశించారు. డిజె సౌండ్ల నడుమ కార్యకర్తలు అభిమానులు కాంగ్రెస్ పార్టీ జెండాలు చేతబూని ఆటపాటలతో ఉత్సాహంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ కు క్యాంప్ కార్యాలయం వద్ద స్వాగతం పలికారు. తొలుత ఎమ్మెల్యే బిఎల్ఆర్ అమరవీరుల స్తూపం వద్ద తెలంగాణ అమరవీరులకు నివాళులర్పించిన అనంతరం క్యాంప్ కార్యాలయం ప్రజా భవన్ లోకి ప్రవేశించారు. క్యాంప్ కార్యాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్ని మతాలవారు సర్వమత ప్రార్ధనలు చేశారు. మిర్యాలగూడ నియోజకవర్గం ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తానని బిఎల్ఆర్ పేర్కొన్నారు. అఖండ మెజార్టీతో గెలిపించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. వందలాదిమంది ఎమ్మెల్యే బిఎల్ఆర్ ను సన్మానించారు. మిర్యాలగూడ ఆర్డీఓ బి.చెన్నయ్య, డిఎస్పి వెంకటగిరి, సీఐలు రాఘవేందర్, నర్సింహరావు, సత్యనారాయణ, ఎస్ఐలు వివిధ శాఖల అధికారులు బిఎల్ఆర్ కు బొకేలు అందజేశారు. కార్యక్రమంలో నల్గొండ డిసిసి అధ్యక్షులు కే.శంకర్ నాయక్, టిపిసిసి మాజీ కార్యదర్శి డి. స్కై లాబ్ నాయక్, మాజీ సభ్యులు రామలింగయ్య యాదవ్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, దామరచర్ల ఎంపీపీ నందిని రవితేజ, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గాయం ఉపేందర్రెడ్డి, నూకల వేణుగోపాల్రెడ్డి, కిసాన్ సెల్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు, కౌన్సిలర్లు ముదిరెడ్డి నర్సిరెడ్డి, శాగ జయలక్ష్మి జలంధర్రెడ్డి, గంధం రామకృష్ణ, ఎండి జానీ, అబ్దుల్ ఘని, దేశిడి శేఖర్రెడ్డి, బండి యాదగిరిరెడ్డి, మంత్రాల రుణాల్రెడ్డి, పందిరి అనిత, డిసిసి ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్, తలకోప్పుల సైదులు, తమ్మడబోయిన అర్జున్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ అజహరుద్దీన్, ఉపాధ్యక్షులు ఎండి ఇమ్రాన్, సిద్దునాయక్, ఓబీసీ రాష్ట్ర కోఆర్డినేటర్ మెరుగు శ్రీనివాస్, ఎంపీటీసీల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బెజ్జం సాయి, ఇజ్రాయిల్, సజ్జల రవీందర్రెడ్డి, బంటు లక్ష్మీనారాయణ, గుండు నరేందర్, బల్గూరి శ్రీనివాస్, ఎస్.శంకర్ రెడ్డి, మొయిజ్, ముఫ్తీ ఉమర్, బిక్కన్, వెంకన్న చలపతిరావు, మాజీ సర్పంచ్ చిలుకూరి సత్యనారాయణ, మురళి, బంజారా ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర కన్వీనర్ మాలోతు దశరథనాయక్ పాల్గొన్నారు.

# ప్రజాపాలనలో ఆఖరు రోజు 1,657 దరఖాస్తులు ...ఎంపిడిఓ జ్యోతిలక్ష్మి



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ మండలంలోనీ ఐదు గ్రామాల్లో ఎనిమిదో రోజు శనివారం జరిగిన ప్రజాపాలనకు 1,657 దరఖాస్తులు వచ్చాయని ఎంపీడీఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి తెలిపారు. మండలంలోని వాటర్ ట్యాంక్ తండా గ్రామపంచాయితీలో జరిగిన ప్రజాపాలన నిర్వహణ అధికారులైన తహసిల్దార్ ఎన్.హరిబాబు, ఏఈ ఆదినారాయణ కుర్యా తండాలో 130 దరఖాస్తులు స్వీకరించారు, జటావత్ తండాలో ఎంపీడీఓ జ్యోతిలక్ష్మి, ఏఇ ఉమామహేశ్వరిలు 173, దరఖాస్తులు, లక్ష్మీపురంలో సూపరింటండెంట్ పి. కరుణాకర్ రావు, ఎపిఓ కళావతి 517 దరఖాస్తులు, హాట్య తండలో ఎంపిఓ టి. వీరారెడ్డి, డిటి రఘులు 282 దరఖాస్తులు తీసుకున్నారు, బొట్యనాయక్ తండలో 317దరఖస్తులను ఏఇ మౌనిక, ఎపిఓ కృష్ణమూర్తి స్వీకరించారనీ తెలిపారు. కార్యక్రమంలో సర్పంచులు, ఎంపిటిసిలు పాల్గొన్నారని తెలిపారు.

# నియోజకవర్గం లో పార్టీనీ మరింత బలోపేతం చేయండి!!

## క్యాడర్ను కాపాడుకునే బాధ్యత నాది!!!

## ప్రభుత్వ పథకాలన్నీ అధికారుల సమన్వయంతో అర్హులకు అందజేయాలి

**అదిలాబాద్ జిల్లా అక్షిత బ్యూరో:-**

కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఆడే గజేందర్ బోథ్ నియోజకవర్గంలో పార్టీ నీ రాబోవు ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని మరింత బలోపేతం చేయాలని నాయకులు సమన్వయంతో పనిచేసి క్యాడర్ను బలోపేతం చేయాలని భోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఆడే గజేందర్.. పిలుపునిచ్చారు. ఇచ్చోడ గుడిహత్నూర్, బజార్హత్నూర్, సిరికొండ మండలాల ముఖ్య నాయకులతో చర్చిస్తూ రాబోవు మండల జిల్లా పరిషత్ సర్పంచ్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలిచే విధంగా పార్టీని ప్రజల్లోకి తీసుకువెళ్లాలని, నాయకత్వ లక్షణాలున్న యువతను పార్టీలోకి ఆహ్వానించి యువకులకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన సూచించారు గతంలో కాంగ్రెస్ పార్టీలో పనిచేసిన ప్రస్తుతం రాజకీయాలకు దూరంగా ఉన్న సీనియర్లు అందరిని తిరిగి ఆహ్వానించాలని, గ్రామాలలో ఉన్న స్థానిక సమస్యలను గుర్తించి అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో ఇచ్చోడ మండల పార్టీ నాయకులు కుంట ప్రవీణ్ రెడ్డి, నాగోరావ్, గుడిహత్నూర్ మండల నాయకులు అంకత్ రవి, సిహెచ్ మహేందర్, మాధవ్, విష్ణు, శంకర్, మారుతి, షకీల్ పాల్గొన్నారు.



# ఉపాధ్యాయుడిగా మారిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ యాదవ్

**అదిలాబాద్ జిల్లా అక్షిత బ్యూరో:-**

అదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ ఆకస్మికంగా సందర్శించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఇచ్చోడ మండల కేంద్రంలో స్థానిక మైనారిటీ రెసిడెన్షియల్ కళాశాలను ఆకస్మికంగా సందర్శించి మధ్యాహ్న భోజన,వసతి,తరగతి గదులను పరిశీలించారు విద్యార్థులకు మాట్లాడుతూ పలు సమస్యలు అడిగి తెలుసుకున్నారు అనంతరం శాసన సభ్యులు అనిల్ జాదవ్ అప్పటికప్పుడే అధికారులతో చరనవణిలో మాట్లాడి రేపటిలోగా సమస్యలు పరిష్కరించాలని అధికారులకు సూచించారు వీరితో పాటు స్థానిక ఎంపీపీ నిమ్మల ప్రితం రెడ్డి,ఎంపీపీ తుల శ్రీనివాస్,మండల కన్వీనర్ కృష్ణ రెడ్డి,రవీదర్ రెడ్డి,మండల మైనారిటీ నాయకులు,కళాశాల ప్రిన్సిపాల్ సిబ్బంది పాల్గొన్నారు..



# చెరువుల్లో నీటిని దుర్వినియోగం కాకుండా చర్యలు తీసుకోవాలి...ఆర్డీఓ చెన్నయ్యకు సీపీఐ వినతి

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ డివిజన్ లోని చెరువుల నీరు వృధా కాకుండా చర్యలు తీసుకోవాలని స్థానిక ఆర్డీఓ చెన్నయ్యకు సీపీఐ నేతలు శనివారం సమర్పించిన వినతిపత్రం లో కోరారు. వేసవిలో తాగు నీటి ఇబ్బందులు రాకుండా యసంగి పంటలు వేయకుండా, చేపల కోసం ఖాళీ చేయకుండ జాగ్రత్తలు తీసుకోవాలని కొరారు. గతంలో మిర్యాలగూడ మండలం యాడగారుపల్లి చెరువు విషయంలో ఇలా జరిగిందని వారు అన్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శులు ది.లింగ్యానాయక్, ఎండి సయీద్, వల్లంపట్ల వెంకన్న, కాటం కరునాకర్ లన్నారు.



# ప్రజల ముంగిటిలోనే సంక్షేమ పథకాలను నేరుగా అందించడమే కాంగ్రేస్ ప్రభుత్వ లక్ష్యం




## ప్రజల వద్దకే ప్రజాపాలన కార్యక్రమము

## – పల్లివాడ సర్పంచ్ కడమంచి సంధ్య స్వామి

నకిరేకల్ అక్షిత ప్రతినిధి

ప్రజల ముంగిటిలోనే ప్రజాపాలన అందించడమే కాంగ్రేస్ ప్రభుత్వ లక్ష్యం అని పల్లివాడ సర్పంచ్ కడమంచి సంధ్య స్వామి అన్నారు. పల్లివాడ గ్రామములో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమములో పాల్గోని, ముందుగా ప్రజా పాలన కార్యక్రమము ఉద్దేశాన్ని చదివి వినిపించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అభయ హస్తం క్రింద తీసుకుని అమలు చేస్తున్న రోజులలో తెలంగాణ ప్రాంత మహిళలకు ఉచితంగా బస్ సౌకర్యం కల్పించిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి అని అన్నారు. ఆరోగ్య శ్రీ కింద అదనంగా 10లక్షలు కేటాయించిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. మహలక్ష్మి పథకం కింద మహిళలకు నెలకు రూ?2500 ఇవ్వడంతో పేద మహిళలు తమ కుటుంబాన్ని నడుపుటకు ఉపయోగపడుతుందని తెల్పారు. 200 యూనిట్లు కరెంట్ వాడుకుంటే, వారికి ఉచితంగా అందించడం జరుగుతుందని తెల్పారు. రైతు బరోసా కింద ఎకరానికి రూ.ఎ15 వేలు, కౌలు రైతుకు రూ?12వేలు, చేయూత కింద రూ?4వేలు నులవారి ఇవ్వడం జరుగుతుందని తెల్పారు. రాష్ట్రంలో ఏ పేద వాడు ఇల్లు లేకుండ ఉండ వద్దు అని ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. ప్రతి ఒక్కరికి ధరఖాస్తులు అందించడం జరుగుతుందని అన్నారు. రేషన్ కార్డు, ఆధార్ కార్డు జీరాక్సులు, ఒక ఫోటో ధరఖాస్తుకు జత చేసి ఇవ్వాలని కోరారు. ప్రభుత్వమే ప్రజల వద్దకు వచ్చి వారికి కావలసిన పథకాలను అందించడమే ముఖ్య ఉద్దేశ్యం అని తెల్పారు. అనంతరం అభయ హస్తంనకు సంబందించిన 5 గ్యారంటి పథకాలను ఏ విధంగా ధరఖాస్తు ఫారంలొ నింపాలో వివరించారు.




ఆరు గ్యారంటి పథకాలను పేద ప్రజలకు అందించడమే తక్షణ కర్తవ్యం అని అన్నారు. గత 10 సంవత్సరాల కాలంలో ప్రజలు అనేక ఇబ్బందులు పడినారని, ఉచిత విద్య, వైద్యం, నిరుద్యోగబృతి ఇవ్వలేదని అన్నారు. నేటి కాంగ్రేస్ ప్రభుత్వం చెప్పనవి కూడ అమలు చేయుటకు ముందుకు సాగుతుందని అన్నారు. ప్రభుత్వ ఏర్పాడిన 2 ఈ కార్యక్రమములో ఎమ్మార్వో లాల్ బహుదూర్, ఉప సర్పంచ్ కల్లూరి నాగేష్, వార్డు సభ్యులు జలపాల చంద్రమ్మ, కన్నెబోయిన నాగరాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు గంగుల రాజిరెడ్డి, వివిధ డిపార్ట్మెంటు ఆఫీసర్స్, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు జరిగింది.




# ఇంటింటికి శ్రీరాముని అక్షింతల కార్యక్రమంలో పాల్గొన్నకార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి





వనస్థలిపురం ,అక్షిత ప్రతినిధి

శనివారం బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని శ్రీనివాస్ కాలనీలో ఏర్పాటుచేసిన ఇంటింటికి శ్రీరాముని అక్షింతల కార్యక్రమంలో బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ అయోధ్య శ్రీరామ జన్మభూమి ప్రారంభోత్సవ సందర్భంగా ముందుగా శ్రీరాములవారికి పూజ చేసిన యజ్ఞ అక్షింతలు, భక్తులందరికీ ఇంటింటికి పంపిణీ చేయడం జరుగుతుందని అక్షతలతోపాటు రామలీలా చిత్రపటం, ఆహ్వానపత్రిక పంపిణీ చేస్తున్నారు. జైశ్రీరామ్ నినాదాల మధ్య అక్షింతల పంపిణీ కార్యక్రమం జరుగుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు చిత్రాంజన్, అశోక్ రెడ్డి, సిద్ధులు, బాలు మరియు పార్టీ డివిజన్ ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి నాయకులు రవి శంకర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# జనగామ జిల్లా వ్యాప్తంగా ప్రజా పాలనలో 22902 ప్రజల నుండి స్వీకరించారు... జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య

జనగామ, అక్షిత ప్రతినిధి:
జనగామ జిల్లాలి
జనవరి 6, శనివారం
లిప్రజా పాలన
ఎనిమిదవ రోజు దరఖాస్తు వివరాలు,లి
జనగామ నియోజకవర్గం
బచ్చన్నపేట,నర్మెటతరిగొప్పుల,
జనగామ అర్బన్,
జనగామ రూరల్,గ్రామ,వార్డు సభలు (5) (4733) దరఖాస్తులు
స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం
రఘునాథపల్లి,
లింగాల గణపురం,
స్టేషన్ ఘనపూర్,
చిల్పూర్,
జాఫర్ ఘడ్, (2) గ్రామ సభలు,(11739) దరఖాస్తులు,
పాలకుర్తి నియోజకవర్గం
పాలకుర్తి, దేవరుప్పల,కొడకండ్ల,
(4) గ్రామ సభలు,
(6430) దరఖాస్తులు
జనగామ జిల్లా వ్యాప్తంగా మూడు నియోజకవర్గాల పరిధిలో (11) గ్రామ, వార్డు సభల ద్వారా ఈ రోజు (22902) దరఖాస్తులు ప్రజల వద్ద నుండి స్వీకరించారు.

# అయోధ్యలో శరవేగంగా ప్రాణప్రతిష్ట ఏర్పాట్లు

## దేశవ్యాప్తంగా 6వేలకు పైగా ప్రముఖుల హాజరు

## భారీ భద్రతా ఏర్పాట్లు చేపట్టిన పోలీసులు

## రెడ్, ఎల్లో జోన్లుగా విభజించిన అధికారులు

**అయోధ్య,** అక్షిత ప్రతినిధి:

అయోధ్యలో రామ మందిర ప్రాణ ప్రతిష్ఠకు ఏర్పాట్లు శరవేగంగా సాగుతున్నాయి. జనవరి 22న జరిగే ఈ మహత్తర కార్యక్రమానికి హాజరుకావల్సిందిగా శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్.. దేశవ్యాప్తంగా ప్రముఖులకు ఆహ్వానాలు పంపుతోంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ సహా 6,000 మందికి పైగా ప్రముఖులు ఈ కార్యక్రమానికి హాజరయ్యే అవకాశం ఉంది. మరికొద్ది రోజుల్లో అయోధ్యలో జరగనున్న రామ్‌లల్లా విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమానికి కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు. జనవరి 16 నుంచి ప్రారంభమయ్యే విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం జనవరి 22 వరకు కొనసాగనుంది. ఈ సమయంలో భద్రతా సిబ్బందిని అయోధ్య లోని వివిధ ప్రాంతాల్లో మోహరించనున్నారు. డీజీపీ ప్రశాంత్ కుమార్ జారీ చేసిన ఆదేశాల ప్రకారం జనవరి 22న ఆలయ విధుల్లో పాల్గొనే పోలీసులెవరూ స్మార్ట్ ఫోన్‌లను ఉపయోగించకూడదు. అలాగే ఈ వేడుక ముగిసిన నాలుగు రోజుల తర్వాత జరిగే గణతంత్ర దినోత్సవ పరేడ్‌లో భద్రతా సిబ్బంది స్మార్ట్ మొబైల్ ఫోన్‌లను ఉపయోగించకూడని డీజీపీ ఆ ఉత్తర్వులో పేర్కొన్నారు. రామమందిర సముదాయానికి సంబంధించిన సమగ్ర భద్రతా ఏర్పాట్లలో భాగంగా ఈ ప్రాంతాన్నంతటినీ రెడ్, ఎల్లో జోన్‌లుగా విభజించారు. రామజన్మభూమి కాంప్లెక్స్‌ను రెడ్ జోన్‌లో ఉంచారు. 6 కంపెనీల సీఆర్‌పీఎఫ్, 3 కంపెనీల పీఏసీ, 9 కంపెనీల ఎస్ఎస్ఎఫ్, 300 మంది పోలీసు సిబ్బంది, 47 మంది అగ్నిమాపక సిబ్బంది, 38 మంది ఎన్‌డీఆర్ఎఫ్ సిబ్బంది, 40 మంది రేడియో పోలీసు సిబ్బందికి రామాలయం, దాని ప్రాంగణం భద్రత బాధ్యతలు అప్పగించారు. అయోధ్య భద్రతకు రూ.90 కోట్ల బడ్జెట్ కేటాయించారు. పైలట్ ప్రాజెక్ట్ కింద అయోధ్యలో ఏఐ ఆధారిత వ్యవస్థను కూడా అమలు చేయనున్నారు. బాంబు డిస్పోజల్ స్క్వాడ్‌కు చెందిన రెండు బృందాలు, రెండు విధ్వంసక నిరోధక దళాలు, పీఏసీకి చెందిన ఒక కమాండో యూనిట్, ఏటీఎస్, ఎస్‌టీఎఫ్‌లకు చెందిన ఒక్కో యూనిట్, ఎన్ఎస్‌జీతో సహా సెంట్రల్ ఏజెన్సీలను కూడా ఆలయ భద్రత విధుల్లో మోహరించనున్నారు. ఎల్లో జోన్‌లోని కనక్‌భవన్, హనుమాన్‌గఢి ప్రాంతాల్లో కూడా పటిష్ట భద్రత ఉంటుంది. ఎల్లో జోన్‌లో 34 మంది సబ్‌ఇన్‌స్పెక్టర్లు, 71 మంది హెడ్ కానిస్టేబుళ్లు, 312 మంది కానిస్టేబుళ్లు భద్రతను పర్యవేక్షించనున్నారు.

# ఎపిలో అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల వేడి

## ఎన్నికలపై అధికార వైసిపి కసరత్తు

## ఎన్నికల సంఘం సమీక్షలు పూర్తి

## 7నుంచి ఇసి బృందం పర్యటించే అవకాశం

న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి:

:ఏపీలో అసెంబ్లీతో పాటు లోక్‌సభ ఎన్నికల వేడి మొదలైంది. అన్ని రాజకీయ పార్టీలు ఎన్నికల కసరత్తులో నిమగ్నమయ్యాయి. ఇప్పటి నుంచే అభ్యర్థులను ఎంపిక చేసుకునే విషయంలో అదికార వైసిపి బిజీగా ఉంది. సిఎం జగన్ అబ్యర్థులతో మంతనాలు చేస్తున్నారు. అభ్యర్థులను మార్చేస్తున్నారు. కొందరికి ఏకంగా టిక్కెట్లు నిరాకరిస్తున్నారు. ఏపీలో అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు సంబంధించిన పక్రియను కేంద్ర ఎన్నికల సంఘం ఇప్పటికే ప్రారంభించింది. ఇప్పటికే సీఎస్ జవహర్ రెడ్డి ఉన్నతాధికారులతో సమావేశం నిర్వహించారు.

అలాగే కేంద్ర ఎన్నికల సంఘం బృంద సభ్యులు ఇప్పటికే ఎపిలో పర్యటించి సమీక్షలు చేపట్టారు. త్వరలోనే షెడ్యూల్ ను విడుదల చేస్తామని ఇసి ప్రకటించింది. ఈ క్రమంలోనే ఏపీలో ఎన్నికలు మొదటి దశలోనే ముగించేలా ప్రణాళికలు రచిస్తోంది. దేశ వ్యాప్తంగా లోక్‌సభ ఎన్నికలతో పాటూ ఆంధ్రప్రదేశ్, ఒడిశా, సిక్కిం, అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్రాలకు అసెంబ్లీ ఎన్నికలు జరగాల్సి ఉంది. ఏపీ అసెంబ్లీ, లోక్ సభతో పాటు, తమిళనాడు లోక్ సభకు తొలి దశలోనే ఎన్నికలు పూర్తి చేయాలని యోచిస్తోంది. జనవరి 7 నుంచి లోక్‌సభ ఎన్నికల నిర్వహణ కోసం ముందుగా తమిళనాడులో పర్యటించనుంది. అక్కడి 39 లోక్ సభ స్థానాలకు సంబంధించిన పోలింగ్ నిర్వహణపై ఉన్నతాధికారులతో భేటీ అవనున్నారు. ఆ తరువాత జనవరి 9,10 తేదీల్లో ఆంధ్రప్రదేశ్‌లో పర్యటించనున్నారు. జిల్లా స్థాయి అధికారులతోపాటు ఎన్నికల నిర్వహణకు సంబంధించిన అన్ని శాఖల అధికారులతో సంప్రదింపులు జరుపుతారు. అలాగే ఓటర్ల జాబితాలోని లోపాలను, ఇప్పటికే సిద్ధమైన ముసాయిదాలోని లోపాలను పరిశీలించనున్నారు. జనవరి చివరి వారానికి తుది ఓటర్ల జాబితాను ప్రకటించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. దీంతో పాటు ఏపీలోని 175 అసెంబ్లీ, 25 పార్లమెంట్ స్థానాలకు గతంతో నిర్వహించినట్లుగా తొలిదశలోనే ఎన్నికలు నిర్వహించేందుకు కసరత్తు చేస్తోంది. 2019లో ఏప్రిల్ 11న ప్రారంభమైన ఎన్నికల పక్రియ మే 19తో ముగిసింది. ఇందులో దేశ వ్యాప్తంగా లోక్ సభ, పలు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు జరిగినట్లు తెలిపింది ఎన్నికల సంఘం. ఈసారి దేశ వ్యాప్తంగా జరిగే లోక్ సభ ఎన్నికలను ఆరు లేదా ఏడు విడతల్లో నిర్వహించాలని భావిస్తోంది. అందుకు అనుగుణంగా కార్యచరణను రూపొందించి ముందుకు సాగుతోంది.

# అయోధ్య ప్రాణపత్రిష్ట రోజు మహాహారతి

## నాసిక్ కలారాం ఆలయం వద్ద నిర్వహణ

## శివసేన నేత ఉద్దవ్ థాక్రే వెల్లడి

**ముంబై,** అక్షిత ప్రతినిధి:

: అయోధ్య రామాలయ ప్రాణప్రతిష్ట కార్యాక్రమానికి చాలా మంది నేతలకు ఆహ్వానం అందలేదు. వీరిలో శివసేన(యూబీటీ) అధినేత ఉద్ధవ్ ఠాక్రే కూడా ఒకరు. తనకు ఇంకా ఎలాంటి ఆహ్వానం అందలేదని ఠాక్రే ఇప్పటికే వెల్లడించారు. తాజాగా ఉద్ధవ్ తన తల్లి జయంతి సందర్భంగా ఆమెకు నివాళులు అర్పించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ.. రామమందిర ఆలయం ప్రారంభోత్సవం రోజే తనతోపాటు తన పార్టీ నేతలు నాసిక్‌లోని కలారాం ఆలయానికి వెళ్లి అక్కడ గోదావరి నది ఒడ్డున మహాహారతి నిర్వహించనున్నట్లు చెప్పారు. తనకు శ్రీరాముని దర్శనం కావాలని అనిపిస్తే అయోధ్యను సందర్శిస్తానని పేర్కొన్నారు. అయోధ్య రామ మందిర నిర్మాణం, విగ్రహ ప్రతిష్టాపన గర్వించదగ్గ విషయమని, ఆత్మగౌరవానికి సంబంధించినదని తెలిపారు. జనవరి 22 సాయంత్రం 6.30 గంటలకు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, సానే గురూజీ నిరసనలు చేసిన కాలరామ్ సదర్శించి గోదావరి నది ఒడ్డున మహా హారతి నిర్వహిస్తాం‘ అని ఠాక్రే చెప్పారు. కాగా రామజన్మభూమి ఉద్యమం కోసం 'శివసేన' సుదీర్ఘ పోరాటం చేసిందని గతవారం ఉద్ధవ్ తెలిపిన విషయం తెలిసిందే. రాముడు కొలువై ఉన్న కలరాం ఆలయం నాసిక్‌లోని పంచవటి ప్రాంతంలో ఉంది. నల్లరాతితో చెక్కిన రాముడి విగ్రహం ద్వారా ఆ ఆలయానికి ఆ పేరు వచ్చింది. రాముడు వనవాస సమయంలో భార్య సీత, సోదరుడులక్ష్మణుడితో పంచవటిలో ఉండేవారని భక్తులు విశ్వసిస్తారు. 1930లో దళితులను ఆలయంలోకి ప్రవేశించాలని కోరుతూ డాక్టర్ అంబేద్కర్ కాలారాం ఆలయం వద్ద ఆందోళనలు చేపట్టారు.

# ప్రాజెక్టుల ఘనత వైఎస్‌దే

## బాబు హయాంలో అభివృద్ధి శూన్యం

## ఎంపి అవినాశ్ రెడ్డి

**కడప,** అక్షిత ప్రతినిధి:

రాష్ట్రంలోని ప్రాజెక్టులన్నీ దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి చలువేనని కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి మరోమారు గుర్తు చేశారు. ఆనాడు జలయజ్ఞంతో అనేక ప్రాజెక్టును చేపట్టిన ఘనత వైఎస్‌దన్నారు. పైడిపాలెం రిజర్వాయర్ పనలను 90శాతం వైఎస్ఆరే పూర్తి చేశారన్నారు. అంతా తామే చేశామని చంద్రబాబు గొప్పలు చెప్పుకుంటున్నారని మండిపడ్డారు. ప్రాజెక్టుల పేరు ఎత్తితేనే రాష్ట్ర ప్రజలందరికీ వైఎస్ఆర్ గుర్తుకు రావడం చంద్రబాబుకు తెలియదా అని ప్రశ్నించారు. పోతిరెడ్డిపాడు నుంచి గండికోట వరకు 80 శాతం పనులు చేసిన ఘనత వైఎస్ఆర్‌దేనన్నారు. గండికోట నుంచి పైడిపాలెం ట్రయల్ రన్ చేసి నీరు ఇచ్చామంటే ఇచ్చినట్లు చెప్పుకోవడానికి టీడీపీ కుటిల రాజకీయాలు చేస్తోందన్నారు. జగన్ సిఎం అయ్యాక చేసిన హామీలను అమలు చేస్తున్నారని అన్నారు. ఎన్నికల హామీల్లో ఏ ఒక్కటీ పూర్తిగా అమలు చేయని ఘనత చంద్రబాబుదని అన్నారు. ఇంటికో ఉద్యోగం, నిరుద్యోగభృతి ఊసే లేదన్నారు. విభజన చట్టంతో పోలవరం ప్రాజెక్టును చేర్చి, కేంద్ర ప్రభుత్వమే ప్రాజెక్టు నిర్మాణ పూర్తి బాధ్యతలు చేపట్టాలని విభజన చట్టంలోనే ఉందన్నారు. నాటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి దాదాపు రూ. 5వేల 500కోట్ల రూపాయల ప్రాజెక్టు పనులు చేపట్టారన్నారు. రూ.16వేల కోట్ల రూపాయలు ప్రాజెక్టు నిర్మాణ అంచనాలను రూ.43 వేల కోట్లకు పెంచుకొని నాటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జలయజ్ఞాన్ని ధనయజ్ఞంగా మార్చి తన అనుయాయులకు ప్రజాధనాన్ని దోచి పెట్టాడని ఆరోపించారు. రాష్ట్రంలోని అన్ని ప్రాజెక్టులు వైఎస్ హయాంలో దాదాపు 80 నుంచి 90 శాతం పూర్తయిన విషయం చంద్రబాబు మరచిపోయారని ఎద్దేవా చేశారు. సామాజిక బాధ్యతతో పరిపాలన సాగిస్తున్న ముఖ్యమంత్రి దేశంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఒక్కరే అని తెలిపారు. రాష్ట్రంలో అధికారం చేపట్టాక కులమత వర్గ విభేదాలు లేకుండా పరిపాలన సాగించారన్నారు.

# నేడు జాతీయ సఫాయి కర్మచారిల కమిషన్ సభ్యులు డాక్టర్ పి.పి. వవా నల్గొండకు రాక

## ఇంఛార్జి జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్

**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**





కేంద్ర సామాజిక న్యాయం, సాధికారికత మంత్రిత్వ శాఖ సంబంధించినజాతీయ సఫాయి కర్మచారిల కమిషన్ సభ్యులు పి.పి.వవా నిర్వహించే సమావేశాలకు అధికారులు సిద్ధంగా ఉండాలని ఇన్చార్జి జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ ఆదేశించారు. శనివారం నాడు కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంబంధిత అధికారులతో సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సామాజిక న్యాయం, సాధికారిత మంత్రిత్వ శాఖ కు సంబంధించి సఫాయి కర్మచారిల జాతీయ కమిషన్, సభ్యులు డాక్టర్ పి.పి. వవా నేడు జిల్లాకు రానున్నారని, ఆయన పర్యటనకు ప్రోటో కాల్ ప్రాకారం ఏర్పాట్లు చేయాలని నల్లగొండ ఆర్డిఓ ను ఆదేశించారు. కమిషన్ సభ్యులు 8వ తేదీన మొదటగా అన్ని మున్సిపాలిటీల సమావేశం నిర్వహిస్తున్న అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. కమిషన్ సభ్యుల పర్యటన దృష్ట సమావేశానికి పూర్తి నివేదికలతో మున్సిపల్ కమిషనర్లు హాజరుకావాలని ఆయన కోరారు. అనంతరం మధ్యాహ్నం కలెక్టరేట్లో నిర్వహించే సమావేశంలో జిల్లా అధికారులు అంతా పూర్తిస్థాయి నివేదికలతో సంసిద్ధంగా ఉండాలని అధికారులకు సూచించారు. కమిషన్ సభ్యుల పర్యటనలో భాగంగా ఏర్పాటు చేసే సమావేశాలకు విధిగా ఎవరెవరు హాజరుకావాల్లో వారికి తగు సమాచారం అందించాలని ఆయన అధికారులను కోరారు. కమిషన్ సభ్యుల పర్యటన విధుల పట్ల ఎవరైనా అలసత్వం వహించినట్లయితే తగు చర్యలు తీసుకుంటామని ఆయన అధికారులను హెచ్చరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ( రెవెన్యూ) జే. శ్రీనివాస్, ఆర్డీవోలు రవి, చెన్నయ్య, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ప్రజల చెంతకు ప్రజాపాలన

## మున్సిపల్ కమిషనర్ కందుకూరి వెంకటేశ్వర్లు



ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా ప్రతిరోజు ఆరు వార్డులలో ప్రజా సభ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా శనివారం జనవరి 6, 2024 రోజున వార్డ్ నెం. 43 వార్డ్ నెం. 44 వార్డ్ నెం.45, వార్డ్ నెం.46, వార్డ్ నెం. 47 వార్డ్ నెం. 48 వార్డులలో వార్డు సభ కార్యక్రమము నిర్వహించడం జరిగింది. మున్సిపల్ కమిషనర్ కందుకూరి వెంకటేశ్వర్లు వార్డ్ నెం.48 నాగార్జున కాలనీ కమ్యూనిటీ హాల్లో నిర్వహించిన ప్రజాసభ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది . ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ తో పాటు సంబంధిత వార్డు కౌన్సిలర్లు, వార్డు ఆఫీసర్లు, వార్డ్ ప్రజలు మరియు మున్సిపల్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా పాలన కార్యక్రమాన్ని బహిష్కరించిన వందుర్ గూడ గ్రామస్థులు

**ఆదిలాబాద్ జిల్లా అక్షిత బ్యూరో:-**



దండేపల్లి మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలంలోని వందూర్ గూడ గ్రామంలో ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా ఈ రోజు మండల పరిషత్ అభివృద్ధి అధికారి మల్లేష్, డిప్యూటీ తహశీల్దార్ విజయ మరియు సిబ్బంది వందుర్ గూడ గ్రామానికి వెళ్ళగా కార్యక్రమాన్ని బహిష్కరిస్తున్నట్లు గ్రామస్తులు వారికి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సంధర్భంగా గ్రామ పెద్దలు రాయి సిడం దాము,తేకం భీం రావ్, కోవ తిరుపతి లు మాట్లాడుతూ గ్రామ పంచాయితీగా ప్రకటించడానికి మా గ్రామానికి ఎలాంటి అర్హతలు లేకున్నప్పటికి మా గ్రామాన్ని గ్రామ పంచాయతిగా ఎర్పాటు చేశారని మరియు అధికారుల తప్పిదమో లేక రాజకీయ నాయకుల కుట్రనో తెలియదు కాని గ్రామ జనాభాను తప్పుగా చూపించారని అదేవిదంగా మా గ్రామం ఏజెన్సీ గ్రామం అయినప్పటికీ ఇప్పటికీ అధికారులు మా గ్రామ సభ అనుమతి లేకుండా మా గ్రామంలో వివిధ పనులు చేపట్టినట్లు రాష్ట్ర ఉన్నత న్యాయ స్థానంలో నివేదికలు సమర్పించడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు వారు తెలిపినారు. గత ప్రభుత్వానికి పాత గ్రామ పంచాయితీ వెంకటా పూర్ ను యదావిధిగా కొనసాగించాలని అనేక విన్నపాలు ఇచ్చినప్పటికీ గత ప్రభుత్వం పట్టించుకోలేదని ఈ ప్రభుత్వమైనా మా గోడును ఆలకించి మా సమస్యకు పరిష్కారం చూపాలని వారు కోరినారు త్వరలో గ్రామీణ మరియు పంచాయత్ రాజ్ శాఖ మంత్రిని కలువ సున్నట్లు వారు తెలిపినారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ధర్మా రావు, భీం రావ్, ఇస్రు, బారిక్ రావ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉజ్వల్ గ్రామీణ వికాస్ ఆధ్వర్యంలో కుట్టుమిషన్ శిక్షణ

**అదిలాబాద్ అక్షిత బ్యూరో:-**

ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండల కేంద్రం లో స్థానిక సుభాష్ నగర్ కాలనీలో... ఉజ్వల్ గ్రామీణ వికాస్ యోజన ఎన్జీవో ఆధ్వర్యంలో... 20 మంది మహిళలకు యువతులకు 45 రోజుల పాటు కుట్టుమిషన్ శిక్షణ కార్యక్రమం చేపట్టి ఈరోజు శిక్షణ పొందిన మహిళలకు, యువతులకు సర్టిఫికెట్లు ఇవ్వడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ సునీత, ఉజ్వల గ్రామీణ వికాస్ యోజన ఎన్జీఓ హెచ్.ఆర్. హేమవతి రావడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ సునీత మాట్లాడుతూ... మహిళలకు ఈ చక్కటి అవకాశం కల్పించిన ఉజ్వల గ్రామీణ వికాస్ యోజన ఎన్జీవో కు ధన్యవాదాలు అని, మహిళలు చదువుతోపాటు ఇలాంటి చేతివృత్తులతో మరింత ఆర్థిక అభివృద్ధి సాధించాలని కోరారు.. ఎన్జీవో హెచ్ ఆర్ హేమవతి మాట్లాడుతూ.. మహిళలకు, యువతులకు స్వయంగా ఆర్థిక స్వాలంబన దిశగా పురోగతి సాధించేందుకు ఈ శిక్షణ కార్యక్రమం ఉపయోగపడుతుందని , త్వరలో అందరికీ కుట్టు మిషన్లు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యురాలు సుమిత్ర, గ్రూప్ లీడర్ స్వప్న, టీం లీడర్లు వెంకటేష్, గోలి శివన్న, శిక్షకురాలు సాజియా, శిక్షణ పొందిన మహిళలు యువతులు పాల్గొన్నారు.



# ఉపాధ్యాయులకు ప్రత్యేక టెట్ నిర్వహించాలి...

అదిలాబాద్ అక్షిత బ్యూరో:-

ప్రమోషన్ పొందేందుకు టెట్ తప్పనిసరిగా పాస్ అవ్వాలని ఎన్ సి టి ఇ నిబంధనలు ఉన్నందున ప్రభుత్వం చొరవ తీసుకుని ఉపాధ్యాయులకు సరళమైన పద్ధతిలో ప్రత్యేక టెట్ నిర్వహించాలని టిఎస్ యూటీఎఫ్ ఆదిలాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి వి అశోక్ అన్నారు. ఇచ్చోడ కేంద్రంలో నిర్వహించిన మండల మహాసభకు హాజరై ఆయన మాట్లాడారు. ఉపాధ్యాయులకు ప్రమోషన్లకు టెట్ అడ్డంకిగా మారింది. టెట్ పాసైన వారు మాత్రమే ప్రమోషన్లకు అర్హులని ఎన్ సి టి ఇ పేర్కొన్నందున సత్వరమే ప్రభుత్వం ప్రత్యేక టెట్ నిర్వహించకు పూనుకోవాలని అన్నారు. గత 8 ఏళ్ళుగా ప్రమోషన్లకు నోచుకోని ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిఎస్ యూటీఎఫ్ ఇచ్చోడ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం శ్యాం సుందర్, సిహెచ్ విఠల్, మండల నాయకులు ఇ భూమన్న, లక్ష్మన్, జ్ఞానోభా, ఆశన్న, బాపూరావ్, శుద్ధోధన్, సాగర్, ఎండి బకర్ అలీ పాల్గొన్నారు...



# శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవ సందర్భంగా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు





**చేర్యాల,జనవరి 6 అక్షిత ప్రతినిధి:**

సిద్ధిపేట జిల్లా కొమురవెల్లి మండల కేంద్రంలోని శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామి కల్యాణం సందర్భంగా పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం అడిషనల్ డిసిపి అడ్మిన్ అందె శ్రీనివాసరావు, అడిషనల్ డీసీపీ శాంతి భద్రతలు ఎస్ మల్లారెడ్డి, ట్రాఫిక్ ఏసిపి ప్రసన్నకుమార్, చేర్యాల సిఐ సత్యనారాయణ రెడ్డి, ఎస్బి ఇన్స్పెక్టర్ రఘుపతి రెడ్డి, కలసి దేవుడు కళ్యాణం జరుగు తోటబావి మరియు పరిసర ప్రాంతాలు వీఐపీ పార్కింగ్, జనరల్ పార్కింగ్ దర్శన ప్రదేశాలను, పరిశీలించి, అధికారులకు సిబ్బందికి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా అడిషనల్ డిసిపి అడ్మిన్ అందె శ్రీనివాసరావు, అడిషనల్ డీసీపీ అడ్మిన్ శాంతిభద్రతలు ఎస్. మల్లారెడ్డి, శ్రీ మల్లికార్జున స్వామి కళ్యాణం బందోబస్తుకు వచ్చిన పోలీస్ అధికారులకు సిబ్బందికి పటిష్టమైన బందోబస్తు, పార్కింగ్, తదితర అంశాల గురించి దిశా నిర్దేశం చేశారు. ప్రతి ఒక్కరూ సరియైన సమయానికి వచ్చి విధులు నిర్వహించాలని దర్శనానికి వచ్చే ప్రజలతో మర్యాదగా ప్రవర్తించాలని సూచించారు. బందోబస్తు విషయంలో కానీ ఏ విషయంలోనైనా ఎలాంటి సమస్యలు ఉన్నా సంబంధిత అధికారులకు తెలియపరచాలని సూచించారు. దేవుని కళ్యాణం లో విధులు నిర్వహించడం అదృష్టంగా భావించాలని సూచించారు.

మూడు నెలల పాటు ప్రతి ఆదివారం బ్రహ్మోత్సవాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.

ఈ సందర్భంగా ఇరువురు అధికారులు మాట్లాడుతూ

శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామి కళ్యాణోత్సవం సందర్భంగా పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. బందోబస్తును 4 సెక్టార్లుగా విభజించడం జరిగింది.

1. తోట బావి వద్ద కళ్యాణ వేదిక2. టెంపుల్ ఆవరణలో3. ట్రాఫిక్

4. పార్కింగ్ ప్రదేశాలు, వేలాదిగా తరలి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని సౌకర్యాలు ఏర్పాట చేయడం జరిగింది. పోలీస్ కంట్రోల్ రూంను ఏర్పాటు చేస్తున్నాం, ప్రతి డిపార్ట్మెంట్ సంబంధించిన వారు కంట్రోల్ రూంలో అందుబాటులో వుండి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు మరియు విఐపి దర్శనం, శీఘ్ర దర్శనం, సాధారణ దర్శనం, మూడు విభా మూడు విభాగాలుగా విభజించడం జరిగింది. కళ్యాణ వేదిక వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగింది, పార్కింగ్ ప్రదేశాలలో మరియు టెంపుల్ ఆవరణలో 80 సీసీ కెమెరాలతో పటిష్టమైన నిఘాఏర్పాటు చేయడం జరుగుతుంది. అడిషనల్ డీసీపీలు/02, ఎసిపిలు/03, సిఐలు/12, ఎస్ఐలు/18, ఏఎస్ఐలు/ హెడ్ కానిస్టేబుళ్లు,/ కానిస్టేబుళ్లు/ మహిళా కానిస్టేబుళ్లు/ మహిళ హెూంగార్డులు/,బీడీ టీమ్స్, యాక్సెస్ కంట్రోల్, రోప్ పార్టీ మొత్తం 300 అధికారులు సిబ్బంది మందితో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది.

### పార్కింగ్ ప్రదేశాలు

తోటబావి సమీపంలో ఎడమవైపు చుట్టు కాంపౌండ్ వాళ్ళు ఉన్న ప్రదేశంలో విఐపి పార్కింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. సిద్దిపేట, చేర్యాల, కిష్టంపేట మరియు కొమురవెల్లి కమాన్ నుండి వచ్చే వాహనదారులు బస్టాండ్ పక్కన ఉన్న గాజుల కిష్టయ్య ఖాళీ ప్రదేశంలో వాహనాల పార్కింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. హైదరాబాద్, కొండపోచమ్మ టెంపుల్ నుండి, ఐనాపూర్ గ్రామం వచ్చే వాహనదారులకు కొమురవెల్లి పెట్రోల్ పంపు వెనుక ఉన్న ఖాళీ ప్రదేశంలో, శ్రీ హెూటల్ వెనుక ఉన్న ఖాళీ ప్రదేశంలో పార్కింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. కొమురవెల్లి శ్రీ కొమరవెల్లి మల్లికార్జున స్వామి కళ్యాణానికి వచ్చే భక్తులు పోలీసు వారి సలహాలు సూచనలు పాటించి వాహనాలు పార్కింగ్ ప్రదేశంలో పార్కు చేసి ప్రశాంతంగా దేవుని దర్శనం చేసుకుని వెళ్లాలని సూచించారు. రోడ్డుకు అడ్డదిడ్డంగా వాహనాలు పెడితే వచ్చిపోయే భక్తులకు ప్రజలకు ఇబ్బందిగా ఉంటుందని అట్టి వాహనాలను సీజ్ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏసీపీలు సతీష్, సురేందర్ రెడ్డి, రమేష్, రవీందర్ రాజు, ప్రసన్న కుమార్, ఏ ఆర్ అడిషనల్ డీసీపీలు రామచంద్ర రావు, సుభాష్ చంద్రబోస్, సీఐలు, సత్యనారాయణ రెడ్డి, రఘుపతి రెడ్డి, సీఐలు, ఎస్ఐలు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ముదిరాజ్ సంఘం నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ



**చేర్యాల,జనవరి 6 అక్షిత ప్రతినిధి:**

చేర్యాల పట్టణ కేంద్రంలో పట్టణ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు చింతల రవి ఆధ్వర్యంలో ముదిరాజ్ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి యాట యాదగిరి, యాట నాగయ్య, మరియు చెక్క మల్లయ్య, చింతల పరశురాములు, పుల్లన్న గారి రాజు, యాట బిక్షపతి, బత్యపు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మీ గణపతి వేబ్రిడ్జి ప్రారంభించిన ఎమ్మెల్యే ఉత్తమ పద్మావతి.



**కోదాడ అక్షిత ప్రతినిధి**

కోదాడ పట్టణంలోని హుజూర్నగర్ రోడ్డులో గల శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం సమీపంలో నూతనంగా ఏర్పాటుచేసిన వే బ్రిడ్జిని ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. కోదాడ పట్టణం రోజు రోజుకి అభివృద్ధి చెందుతుందని దానికి అనుగుణంగా నూతన వ్యాపారాలతో అభివృద్ధి చెందాలన్నారు . వేబ్రిడ్జి నిర్వాహకులైన అంబటి వీరారెడ్డి, ముసుకుల వీరారెడ్డిని అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్రావు, టీపీసీసీ డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి మాజీ సర్పంచ్ పారా సీతయ్య, సామినేని ప్రమీల రమేష్, కాంగ్రెస్ మున్సిపల్ కౌన్సిలర్ ఫ్లోర్ లీడర్ కందుల కోటేశ్వరరావు,చిలుకూరు జడ్పిటిసి బొలిశెట్టి శిరీష నాగేంద్రబాబు, కౌన్సిలర్ కోటిరెడ్డి, నిరంజన్ రెడ్డి, బేతోలు సర్పంచ్ వట్టికూటి నాగయ్య పాల్గొన్నారు.



# జనసేన పార్టీ చందానగర్ డివిజన్ ఆత్మీయ సమావేశం

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

జనసేన పార్టీ శేరిలింగంపల్లి నియోజక వర్గ ఇంఛార్జి డాక్టర్ మాధవ రెడ్డి ఆధ్వర్యంలో చందానగర్ డివిజన్ ఆత్మీయ సమావేశం నిర్వహించడం జరిగింది, ఈ సమావేశంలో చందానగర్ డివిజన్ అద్యక్షులు బి అరుణ్ కుమార్ పాల్గొని రానున్న రోజుల్లో జనసేన పార్టీని డివిజన్ స్థాయిలో అనుసరించ వలసిన వివరాలను తెలియ చేశారు, ఈ ఆత్మీయ సమావేశంలో డివిజన్ జనసేన పార్టీ కార్యకర్తలు పాల్గొని పార్టీ బలోపేతానికి అభిప్రాయలను తెలియచేశారు అందరి ఆలోచనలను పరిగణలోకి తీసుకుని పార్టీ బలోపేతానికి తగిన చర్యలు తీసుకుంటామని అదే విధంగా మును ముందు జనసేన పార్టీ సిద్ధాంతాలను నియోజవర్గస్థాయిలో ప్రతి గడప గడపకు తీసుకెళ్లే కార్యచరణ రూపొందిస్తున్నట్లు మధవరెడ్డి తెలియచేశారు, ఈ కార్య క్రమం లో జనసేన పార్టీ వీర మహిళలు, నాయకులు పాల్గొని విజయవంతం చేయటం జరిగింది.



# నగర సమగ్రాభివృద్ధికి ప్రణాళికలు రచించండి

## రాష్ట్ర దేవాదాయ,అటవీ, పర్యావరణ శాఖ మాత్యులు కొండ సురేఖ

## పలు జిల్లా శాఖల ఉన్నతాధికారులతో నగరాభివృద్ధిపై సమీక్ష....

**వరంగల్, అక్షిత బ్యూరో:**

నగర సమగ్రాభివృద్ధికి ప్రణాళికలు రచించాలని రాష్ట్ర దేవాదాయ, అటవీ పర్యావరణ శాఖ మాత్యులు శ్రీమతి కొండ సురేఖ అభిప్రాయపడ్డారు. శనివారం హన్మకొండ లోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో వరంగల్ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య, బల్దియా కమీషనర్ షేక్ రిజ్వాన్ భాషా లతో పాటు జిల్లాకు చెందిన వివిధ విభాగాల ఉన్నతాధికారులతో మంౖ తి సమావేశమై సమీక్షించి తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా మంత్రి మాట్లాడుతూ నగర అభివృద్ధి కి ఇప్పటి వరకు స్మార్ట్ సిటీ,ముఖ్య మంత్రి హామీ నిధులు, జనరల్ ఫండ్ కింద చేపట్టిన అభివృద్ధి పనులు ఏయే దశల్లో ఉన్నాయని?, పూర్తయిన పనులు, పురోగతి లో ఉన్న పనులు, చేపట్టాల్సిన పనులు తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు.వరంగల్ (తూర్పు) నియోజక వర్గం నకు సంబందించి, బల్దియా,కుడా, ఆర్ %ద%బి, ఎలక్ట్రికల్, డి ఆర్ డి ఏ, అటవీ, ఇరిగేషన్ తదితర విభాగాల పనుల పురోగతిని అడిగి తెలుసుకొని రాబోయే 5 సం.కాలం లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు?ఇప్పటి వరకు ఎన్ని పనులు పూర్తి చేశారు?ఇంకా చేపట్టాల్సిన పనులు వంటి అంశాలపై అధికారులతో ఈ సందర్భంగా సమీక్షించారు. నగరానికి చక్కని ఫేస్ లిఫ్ట్ ఇవ్వడానికి కుడా ద్వారా చేపట్టాల్సిన పనులైన వరంగల్ బస్ స్టేషన్ నిర్మాణం, కాళోజీ కళాక్షేత్రం, భద్రకాళి ఆలయ మాడ వీధులు,ఇన్నర్ రింగ్ రోడ్ ల పనులను యుద్ద ప్రాతిపాదికన చేపట్టాల్సిన అవసరం ఉందని మంత్రి అన్నారు. ఈ సమావేశం లో కుడా సి పి ఓ అజిత్ రెడ్డి,డి ఆర్ డి ఓ సంపత్ రావు, బల్దియా ఎస్ ఈ లు కృష్ణారావు, ప్రవీణ్ చంద్ర, సి ఎం హెచ్ ఓ డా.రాజేష్,ఆర్ డి ఓ వాసు చంద్ర, డి సి పి ప్రకాష్ రెడ్డి,కుడా ఈ ఈ భీమ్ రావు,సెక్రెటరీ మురళి, బల్దియా ఈ ఈ లు శ్రీనివాస్ రాజయ్య సంజయ్ కుమార్, జిల్లా రోడ్ల భవనాల అధికారి జితేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మంలో డాజిల్ షోరూం ప్రారంభించిన ఖమ్మం ఎసిపి హరికృష్ణ

**ఖమ్మం/ అక్షిత బ్యూరో :**

ఖమ్మం నగరంలోని బైపాస్ రోడ్డు నూతన బస్టాండ్ సమీపంలో డాజిల్ షోరూం ని ఖమ్మం ఎసిపి ఎస్ వి హరికృష్ణ 57వ డివిజన్ కార్పొరేటర్ యండి రఫీదా బేగం రిబ్బన్ కట్ చేసి జ్యోతి వెలిగించి ప్రారంభోత్సవం చేసినారు.ఈ సందర్భంగా ఖమ్మం ఎసిపి మాట్లాడుతూ ఖమ్మంలో ఇలాంటి బ్రాండ్లు మరెన్నో రావాలని ప్రజలకు అందుబాటులో ఉండే ధరలు ఉన్నాయని ఈ షాపుని ఖమ్మం పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ సందర్భంగా ఆయన కోరారు. ఖమ్మం లో అనేక బ్రాండ్ షో రూమ్ లు ప్రజలకు అందుబాటు ధరలు ఉన్నాయని అన్నారు.ఈ కార్యక్రమంలో సిఐ రాజిరెడ్డి పాలడుగు వెంకటేశ్వర్లు షోరూమ్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఓనర్ బొబ్బిలి రితికేష్ రెడ్డి కే కుమార్ స్వామి ఏ మధుకర్ రెడ్డి ఎం సత్యంబాబు కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు ముస్తఫా తదితరుల పాల్గొన్నారు.

# డిప్యూటీ సిఎంని మర్యాదపూర్వకంగా కలిసిన పోలీస్ కమిషనర్

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

ఖమ్మం జిల్లా పోలీస్ కమిషనర్ గా భాధ్యతలు స్వీకరించిన సునీల్ దత్ రాష్ట్ర డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ని ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలం బనిగేడ్లపాడు లోమర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

# స్వేచ్ఛ ఆధ్వర్యంలో 40 వేల కథలు ఆవిష్కరణ

## -బృందంకు ప్రత్యేక కృతజ్ఞతలు

## జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

నాటి నీతి కథలు, సాహసగాథలు నేటి పిల్లలకు ఎంతో అవసరం. అందుకే అదే టెక్నాలజీని అంది పుచ్చు కుంటూ స్వేచ్ఛ చందమామ కథలను ఆర్టిఫిషియెల్ ఇంటెలిజెన్స్ టూల్ ద్వారా సరికొత్తగా మన ముందుకు తీసుకోచ్చింది...నేడు మన సెల్ ఫోన్ లో వాడే తెలుగు అక్షరాలు ఈ స్వేచ్ఛ సృష్టించినవే..అదే స్వేచ్ఛ నేడు ఒక అద్భుతమైన అందమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది..40 వేల కథ లను ఇప్పటికే అప్ లోడ్ చేసిన 10వేల మంది స్వేచ్ఛ బృందం..సరి కొత్త కథలు వచ్చేలా టూల్ ను కూడా సిద్ధం చేసింది. ఇందులో భాగంగా శనివారం హైదరాబాద్ లోని గచ్చిబౌలి లోని స్వేచ్ఛ ఆఫీస్ లో ఏర్పాటు చేసిన అమృతగాథలను సృష్టించే ఈ వినూత్న కార్యక్రమానికి తెలుగు సాహితీ వేత్తలు, రచయితలు, కవులతో పాటు ముఖ్య అతిధిగా జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి హాజరైయ్యారు. ఈ సందర్బంగా కృత్రిమ మేధస్సు తో తెలుగులో చందమామ కథలను ఆవిష్కరణ చేశారు.. ఈ సందర్బంగా పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. కోరిన సందేశాన్ని వెంటనే క్షణాల్లో కళ్ళముందు కనబర్చే వేదిక..ఈ స్వేచ్ఛ బృందంకు ఈ సందర్బంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# కోదాడ ఐశ్వర్య బ్రాండ్ రైస్ స్టోర్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి





**కోదాడ అక్షిత ప్రతినిధి**

కోదాడ పట్టణంలోని సూర్యాపేట రోడ్ నందు ఐశ్వర్య బ్రాండ్ రైస్ స్టోర్ ను స్థానిక ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి. మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్ రావు ప్రారంభించారు ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ, ఐశ్వర్య బ్రాండ్ రైస్ అనారోగ్యాలకు బిపి, షుగర్ కంట్రోల్ కు ఐశ్వర్య రైస్ బ్రాండ్ మంచి ఆరోగ్యాన్ని ఇస్తుందని అన్నారు. అలాంటి ఐశ్వర్య హెల్తీ రైస్ ను ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ఐశ్వర్య ఫుడ్ ఇండియా ప్రై లిమిటెడ్ శ్రీ మోహన కృష్ణ, జనరల్ మేనేజర్ శ్రీ ఐశ్వర్య ఫుడ్ ఇండియా ప్రై లిమిటెడ్ శ్రీ లక్ష్మి శ్రీనివాస్, షాపు యజమాన్యం కుటుంబ సభ్యులు బంధుమిత్రులు స్నేహితులు తదితరులు పాల్గొన్నారు.

# సేవాలాల్ జయంతి పిబ్రవరి 15 న సెలవు దినంగా ప్రకటించాలి..!

## సేవాలాల్ విద్యార్థి సేన జిల్లా కార్యదర్శి లావుడియా అనిల్ చౌహాన్

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా దేవరుప్పుల మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ముఖ్య అతిథులుగా సేవాలాల్ విద్యార్థి సేన జిల్లా కార్యదర్శి లావుడియా అనిల్ చౌహాన్ పాల్గొనడం జరిగింది. అనిల్ చౌహాన్ మాట్లాడుతూ...గిరిజనులు ఆరాధ్య దైవంగా భావించే శ్రీశ్రీశ్రీ సద్గురు సేవాలాల్ మహారాజ్ జయంతిని ఫిబ్రవరి 15న సెలవు దినంగా ప్రకటించాలని అలాగే రాష్ట్ర ప్రభుత్వం సేవలాల్ జయంతిని అధికారికంగా నిర్వహిస్తుంది కానీ ఇప్పటివరకు సెలవు దినంగా ప్రకటించలేదు. గత ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ముఖ్యమంత్రి గారికి మెమోరండం ఇవ్వడం జరిగింది. ఇప్పటివరకు సెలవు దినంగా ప్రకటించినట్లు దాఖలు లేవు కావున వెంటనే సెలవు దినంగా ప్రకటించి గిరిజన యువతి, యువకులకు, ఉద్యోగులకు ఆన్ డ్యూటీ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. సెలవు దినంగా ప్రకటించకపోతే ఉద్యమాలు ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు శ్రీనివాస్, గణేష్, అభి, సంధ్య, కళ్యాణి, మానస, పూజ, పాల్గొన్నారు.

